


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

బుధవారం | 3 జూలై 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 214

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, జ్యేష్ఠ మాసం ఏకాదశి ఉ.8.55, భరణి ఉ.6.20, వర్జ్యం సా.5.45 నుంచి 7.16 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.06 వరకు తిరిగి రా.10.49 నుంచి 11.35 వరకు

## సభా పర్వం

# విపక్షాలపై శివాలెత్తిన మోడీ



- హిందుత్వాన్ని కించపరుస్తున్న విపక్ష నేతలు
- వికసిత్ భారత్ లక్ష్యాల గురించి వివరించిన ప్రధాని
- పేపర్ లీకేజీ నిందితులను వదిలిపెట్టం
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడిన మోడీ
- ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే క్లీన్ స్వీప్ చేసిందని తెలుసుకోండి
- పదేళ్లలో భారత్ ఖ్యాతి ఎంతో పెరిగిందన్న మోడీ
- మణిపూర్ అంశంపై మాట్లాడాలని విపక్షాలు డిమాండ్

*లోక్‌సభ ఎన్నికల్లో దేశ ప్రజలంతా పరిపక్వతతో తీర్పునిచ్చారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. వరుసగా మూడోసారి తాము అధికారంలోకి రావడంతో కొందరు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని కాంగ్రెస్‌కు పరోక్షంగా చురకలంటించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మంగళవారం లోక్‌సభలో మాట్లాడారు.*

## దద్దరిల్లిన లోక్‌సభ

*వాస్తవానికి నిజం అనేది ఎప్పటికీ అలాగే ఉంటుందని.. దానిని ఎవరూ వాస్తవిక ప్రపంచంలో తొలగించలేరన్నారు. తాను చెప్పాల్సిందే సభలో చెప్పానని.. అది ఎవరు అవునన్నా.. కాదన్నా వాస్తవమన్నారు. వారు కోరుకుంటే సభ రికార్డుల్లో తన వ్యాఖ్యయను తొలగించవచ్చని.. అయితే సత్యం ఎప్పటికీ అలాగే నిలబడి ఉంటుందన్నారు.*



వివరాలు లోపలి పేజీల్లో

## వైసీపీ పాలనలో నిధుల మళ్లింపులు

- నిధులు, పథకాలు, రావాల్సిన వాటాలపై హై లెవెల్ కమిటీలో చర్చిస్తాం
- ఆర్థిక బలంతోనే పంచాయతీల్లో అభివృద్ధి
- ఆడ బిడ్డల అదృశ్యం మీద ప్రత్యేక సెల్ ఏర్పాటుపై దృష్టి
- గత ప్రభుత్వం ఆడబిడ్డల అదృశ్యంపై అసలు పట్టించుకోలేదు
- జల్ జీవన్ మిషన్ నిధులతో రాష్ట్రమంతటా తాగు నీరు అందిస్తాం
- కాలుష్యరహిత పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం
- కాకినాడ జిల్లా అధికారులతో కలెక్టరేట్ లో సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్



3 లో

# సైబర్ నేరాలు నివారించాలి



- ఇటీవల హత్యలు, ఇతర నేరాల వెనుక గంజాయి ప్రభావం
- సైబర్ క్రైమ్, డ్రగ్స్ నివారణలో సమర్థంగా పని చేసిన వారికి ప్రమోషన్లు
- ఈ సమస్యలపై అవగాహనకు చిత్ర పరిశ్రమ ముందుకు రావాలి
- సామాజిక బాధ్యత చాటుకున్న చిరంజీవి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సైబర్ సెక్యూరిటీ, టీజీ న్యాబ్‌కు వాహనాల కేటాయింపు

*ప్రస్తుతం సమాజాన్ని పట్టి పీడిస్తున్న అతి పెద్ద సమస్యలు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఒకప్పుడు హత్య, అత్యాచారాలు పెద్ద నేరాలుగా ఉండేవని, హత్యతో ఒకరే చనిపోతారని, కానీ మాదక ద్రవ్యాల (డ్రగ్స్) ప్రభావంతో ఒక తరం పనికిరాకుండాపోతుందన్నారు.*

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# జనం ఇబ్బందులు తొలగిస్తాం

## తక్షణ చర్యలు, దీర్ఘకాలిక ప్రణాళికలు : ఏపీ సీఎం చంద్రబాబు

- నూతన ఇసుక విధానం, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు త్వరలో ప్రత్యేక ప్రణాళిక
- రోడ్ల మరమ్మతుల ద్వారా ప్రజల ఇబ్బందులు తొలగించాలి
- పాలనలో మార్పు స్పష్టంగా కనిపించాలి..అధికారులు వేగంగా పని చేయాలి
- ఇసుక, రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై మంత్రులు, అధికారులతో సచివాలయంలో వరుసగా సిఎం చంద్రబాబు సమీక్షలు



2 లో

రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీ, దెబ్బతిన్న రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. సచివాలయంలో ఆయా శాఖల మంత్రులు, అధికారులతో మంగళవారం సిఎం సమీక్షలు నిర్వహించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు అనేక సమస్యల్లో ఉన్నారని....వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

## అంతా ఇంతే!




ఇన్నాళ్లు అధికారులు మనకు జవాబు దారీగా ఉండటం వల్లే ఓడిపోయామేమో

# మళ్లీ వస్తాం

## 15 ఏళ్లపాటు అధికారంలో ఉంటాం : కేసీఆర్

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పిచ్చి పనులు చేయడం వారి అలవాటు
- ప్రజలచే ఛీ కొట్టించుకుంటారు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి అన్ని సమస్యలు సృష్టించింది
- బిఆర్ఎస్ పాలనలో స్వర్ణ యుగం
- మాజీ సీఎం కేసీఆర్

*తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీ ఈ సారి మళ్ళీ అధికారంలోకి వచ్చి మరో 15 ఏళ్ళు అధికారంలో ఉంటుందని బి.ఆర్.ఎస్ అధినేత , తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు . కాంగ్రెస్ పార్టీకి ఒక లక్షణం ఉందని, ఒకసారి అధికారంలోకి వస్తే పిచ్చి పిచ్చి పనులన్నీ చేసి ప్రజల చేత ఛీ అనిపించుకునేలా వాళ్ళు ప్రవర్తిస్తారని పేర్కొన్నారు.*



7 లో

### కాంగ్రెస్ పాలనలో పల్లె

## కన్నీరు పెడుతుంది



7 లో

- కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పాలన పడకేసింది
- గ్రామాల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి
- పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వరా
- సర్పంచులు సమస్యల పరిష్కారానికి గవర్నర్ కలిసే పరిస్థితి
- ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా
- మాజీ మంత్రి హరీష్ రావు

### ఆధ్యాత్మిక కార్యక్రమంలో

# తొక్కిసలాట

## 100 మందికిపైగా మృతి - పలువురికి గాయాలు

- ఉత్తర్రప్రదేశ్ హత్రాస్ రతీభాన్‌పూర్‌లో ఘటన
- చర్యలు తీసుకోవాలని సిఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలు



6 లో

*ఉత్తర్రపదేశ్లో దారుణం చోటు చేసుకుంది. హత్రాస్‌లోని రతీభాన్‌పూర్‌లో మంగళవారం నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో భారీ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏకంగా 100 మందికి పైగా భక్తులు మరణించారు.*

సూర్య
హైదరాబాద్
బుధవారం
3 జూలై 2024





# కాకినాడలో ద్వారంపూడి అనుచరుల వీరంగం

**అక్రమభవన కూల్చివేతను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అనుచరులు**

కాకినాడ : కాకినాడలో వైకాపా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అనుచరులు వీరంగం సృష్టించారు. కాకినాడ గుడారిగుంటలో ద్వారంపూడి ప్రధాన అనుచరుడైన బల్లా సూరిబాబు రెండు అంతస్తుల భవనం నిర్మించారు. అనుమతి లేకుండా ఈ నిర్మాణం చేపట్టినట్లు నగర పాలక టౌన్ ప్లానింగ్ అధికారులు గుర్తించి అక్కడికి వచ్చారు. దీంతో పోలీసులు, అధికారులు.. ద్వారంపూడి అనుచరులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ద్వారంపూడి కూడా ఘటనా స్థలికి చేరుకుని అధికారులను అడ్డుకున్నారు. ఈ క్రమంలో తోపులాట జరగడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. టౌన్ ప్లానింగ్ అధికారి, మాజీ ఎమ్మెల్యే కాసేపు చర్చలు జరిపారు. అనంతరం అక్కడి నుంచి ద్వారంపూడి వెళ్లిపోయారు. ఈ క్రమంలో బల్లారి సూరిబాబు.. తెదేపా నాయకులను తీవ్రమైన పదజాలంతో దూషించారు. వచ్చేది మా ప్రభుత్వమే అంతు చూస్తానంటూ వీరంగం వేశారు. స్పెషల్ పోలీసులు కూడా రంగంలోకి దిగి ద్వారంపూడి అనుచరులను అక్కడి నుంచి చెదరగొట్టారు. అనంతరం టౌన్‌ప్లానింగ్ సిబ్బంది అక్రమ నిర్మాణం కూల్చివేత ప్రక్రియను చేపట్టారు.

## జనం ఇబ్బందులు తొలగించే విషయంలో

# తక్షణ చర్యలు, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉండాలి

**● నూతన ఇసుక విధానం, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు త్వరలో ప్రత్యేక ప్రణాళిక ● రోడ్ల మరమ్మతుల ద్వారా ప్రజల ఇబ్బందులు తొలగించాలి ● పాలనలో మార్పు స్పష్టంగా కనిపించాలి..అధికారులు వేగంగా పని చేయాలి ● ఇసుక, రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై మంత్రులు, అధికారులతో సచివాలయంలో వరుసగా సిఎం చంద్రబాబు సమీక్షలు**



అమరావతి :- రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీ, దెబ్బతిన్న రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. సచివాలయంలో ఆయా శాఖల మంత్రులు, అధికారులతో మంగళవారం సిఎం సమీక్షలు నిర్వహించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు అనేక సమస్యల్లో ఉన్నారని....వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. దీనికి అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యల తీవ్రత దృష్ట్యా తక్షణమే ఎలాంటి చర్యలు తీసుకోవాలి.....దీర్ఘకాలికంగా ఎటువంటి ప్రణాళికలు అమలు చేయాలి అనే విషయంపై నిర్దిష్టమైన విధానాలతో అధికారులు పనిచేయాలని సిఎం అన్నారు.

**ఇసుక లభ్యత..నూతన ఇసుక పాలసీపై సమీక్ష :** మొదటి సమీక్షలో భాగంగా రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీపై సిఎం సమీక్షించారు. 2014 నుంచి 2019 వరకు ఇసుక సరఫరాలో అమలు చేసిన పాలసీలను, ఆ తరువాత వైసీపీ ప్రభుత్వం తెచ్చిన విధానాలను అధికారులు వివరించారు. 2016లో తెచ్చిన ఉచిత ఇసుక పాలసీ వల్ల వచ్చిన ఫలితాలు...తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పాలసీలు మార్చడం వల్ల జరిగిన నష్టాన్ని సిఎం దృష్టికి తెచ్చారు. గత ప్రభుత్వ విధానాలతో ఇసుక కొరత, ధరల భారంతో నిర్మాణ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొందని అధికారులు వివరించారు. ఇసుక క్వారీల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, ప్రైవేటు వ్యక్తులు, ఏజెన్సీలకు ఇసుక క్వారీలను అప్పగించడంతో సరఫరా, అమ్మకాల్లో ఇబ్బందులు వచ్చాయని అధికారులు తెలిపారు. సీసీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్, ఆన్ లైన్ విధానం సరిగా లేకపోవడం వల్ల అక్రమాలు జరిగాయని అధికారులు అన్నారు. ప్రైవేటు ఏజెన్సీలు ఎంత మేర తవ్వకాలు జరిపాయి, ఎంత మేర అమ్మకాలు జరిపాయనే విషయంలో కూడా నాడు ఎటువంటి పరిశీలన, పర్యవేక్షణ జరగలేదని తెలిపారు. అనంతరం సిఎం చంద్రబాబు మాట్లాడుతూ...తక్షణం నిర్మాణ రంగానికి అత్యవసరమైన ఇసుకను అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నిర్మాణాలకు ఇసుక కొరత లేకుండా చూడాలని అన్నారు. ప్రస్తుతం స్టాక్ పాయింట్లలో అందుబాటులో ఉన్న ఇసుకను సరఫరా చేసేందుకు ఉన్న వెసులుబాటును చూడాలని సిఎం ఆదేశించారు. ఇసుక కొరత సమస్యను తీర్చడం, ధరలను నియంత్రించడంపై దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది లేని విధంగా నూతన ఇసుక పాలసీని రూపొందించాలన్నారు. దీని కోసం సమగ్ర సమాచారం, ఆలోచనలతో రావాలని అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వంలో ఇసుక విషయంలో ఎటువంటి అక్రమాలు, అవినీతికి అవకాశం లేని....ప్రజలకు ఇబ్బందులు కలిగించని పాలసీని తీసుకొస్తాం అన్నారు.

**రహదారుల దుస్థితిపై రెండో సమీక్ష :** అనంతరం రాష్ట్రంలో రోడ్ల పరిస్థితిపై సిఎం సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయని సిఎం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో రోడ్లను బాగు చేయడం ఒక విధానం అయితే...తక్షణం ప్రజల కష్టాలు తీర్చేందుకు రహదారులపై గుంతలు పూడ్చడం, వెంటనే మరమ్మతులు చేయాల్సిన రోడ్లపై ఫోకస్ పెట్టాలని సూచించారు. ఎన్ని కిలోమీటర్ల మేర రోడ్లు..ఏ మేర దెబ్బతిన్నాయి అనే విషయంలో సత్వరమే నివేదికలు సిద్ధం చేయాలన్నారు. రోడ్ల మరమ్మతులకు సంబంధించి సాంకేతికంగా అందుబాటులోకి వచ్చిన కొత్త విధానాలపై అధ్యయనం చేయాలని సూచించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నప్పటికీ వెంటనే మరమ్మతులు చేయాల్సిన రోడ్లపై ప్రణాళికను రూపొందించాలని సూచించారు. ఆర్థిక సమస్యలు ఉన్నా...ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యం ఇస్తామని సిఎం అన్నారు.

**నిత్యవసర ధరల భారం తగ్గించాలి :** నిత్యవసర సరుకుల భారం తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిత్యావసర సరుకుల ధరలపై వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, సివిల్ సప్లై శాఖ అధికారులు, మంత్రులతో సమీక్ష చేశారు. బియ్యం, కందిపప్పు, టమోటా, ఉల్లి ధరల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష చేశారు. డిమాండ్ కు సరిపడా సరఫరా లేక కంది పప్పు ధర అంతకంతకూ పెరుగుతోందని అధికారులు తెలిపారు. అలాగే టమోటా, ఉల్లిపాయల ధరలు ఒక్కోసారి అనూహ్యంగా పెరగడం వల్ల ప్రజలపై భారం పడుతోందని అధికారులు వెల్లడించారు. ధరల నియంత్రణకు ఏ చర్యలు తీసుకోవాలనేదానిపై ప్రణాళికతో రావాలని సిఎం సూచించారు. నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణకు ఆయా సరుకుల దిగుమతుల కోసం అవసరమైన చోట కేంద్రంతో కూడా సంప్రదింపులు జరుపుదామని సీఎం అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 122 రైతు బజార్ లు ఉన్నాయని అధికారులు చెప్పగా....వాటి నిర్వహణ సరిగా లేక వాటి ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం నెరవేరడం లేదని సిఎం చంద్రబాబు అన్నారు. ఈ మూడు సమీక్షలలో మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన్ రెడ్డి, కె.అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నేడు హస్తినకు సీఎం చంద్రబాబు

**● ప్రధాని మోడీతో పాటు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ ● విభజన హామీలతో పాటు మరిన్ని ఆర్థిక అంశాలపై చర్చించే అవకాశం ● కేంద్ర బడ్జెట్ దృష్ట్యా రాష్ట్రానికి సంబంధించిన ప్రతిపాదనలపైనా చర్చ ● బడ్జెట్‌లో ఏపీకి నిధులు గతంకంటే అధికంగా కేటాయించాలని విజపి**



అమరావతి, ఈ రోజు ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ కి వెళ్లనున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి హస్తినకు వెళ్తుండడంతో చంద్రబాబు పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. సాయంత్రం 5 గంటలకు ఉండవల్లిలోని ఆయన నివాసం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో గన్నవరం వెళ్లారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో చంద్రబాబు ఢిల్లీకి వెళ్లనున్నారు.

రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు, తదితర అంశాలపై కేంద్రంలోని ఎన్డీయే నాయకులతో సీఎం చంద్రబాబు చర్చించనున్నట్టుగా తెలుస్తోంది. గత ఐదేళ్లలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను అధికారులు ఇప్పటికే సేకరించారు. రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వ పెద్దల వద్ద చంద్రబాబు ప్రస్తావించనున్నారు. కాగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రాష్ట్రంలో పాలనను గాడిలో పెట్టడంపై సీఎం చంద్రబాబు పూర్తిస్థాయిలో దృష్టిసారించారు. గత ప్రభుత్వ పాలన వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్న నేపథ్యంలో రాష్ట్ర పురోగతి కోసం చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా అందుబాటులో ఉన్న అన్ని అంశాలపై ఫోకస్ చేస్తున్నారు.

ఈ క్రమంలోనే ప్రధాని మోదీతో పాటు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీ కానున్నారు. విభజన హామీలతో పాటు మరిన్ని ఆర్థిక అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. కేంద్ర బడ్జెట్ దృష్ట్యా రాష్ట్రానికి సంబంధించిన ప్రతిపాదనలపై కూడా సుదీర్ఘంగా చర్చించేందుకు వెళ్లనున్నట్లు సమాచారం. కేంద్రం ఆమోదించే బడ్జెట్లో ఏపీకి నిధులు గతంకంటే అధికంగా కేటాయించాలని విజ్ఞప్తి చేసేందుకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. విభజన హామీలను సత్వరం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీని, కేంద్ర మంత్రులను కోరనున్నారు. దీంతో పాటు పెండింగ్ బకాయిలు, రావల్సిన నిధుల విషయంలో కూడా కేంద్ర పెద్దలను ఒప్పించేందుకు భేటీ కానున్నారు. ఈ భేటీ తరువాత కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలపై ఒక స్పష్టత వస్తే రాష్ట్ర బడ్జెట్‌పై ముందుకు వెళ్లాలనే ఆలోచనలో సీఎం చంద్రబాబు ఉన్నట్లు తెలుస్తోంది.

మోదీ ప్రమాణస్వీకారం తరువాత రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు సీఎం చంద్రబాబు తొలిసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. దీంతో ఆయన టూర్‌పై అటు రాజకీయ వర్గాల్లో, ఇటు ఏపీ ప్రజల్లో కూడా తీవ్ర ఆసక్తి నెలకొంది. ఏపీకి ప్రయోజనాల దృష్ట్యా ఎలాంటి ప్రకటన వెలువడనుంది, ఎన్ని నిధులు వస్తాయన్న చర్చ ఇప్పటి నుంచే మొదలైంది. ఇదిలా ఉంటే జూన్ 29న ఎన్డీయే కూటమిలో భాగస్వామ్యమైన బిహార్ సీఎం నితీష్ కుమార్ తమ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ప్రత్యేక హోదా అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అదే విధంగా ఏపీ సీఎం ఢిల్లీ పర్యటన చేపట్టనున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ కు కూడా ప్రత్యేక హోదా ఇచ్చే అంశంపై చర్చిస్తారా అన్న కోణంలో కూడా ఒక వర్గం నుంచి చర్చ జరుగుతోంది. . పోలవరం నిర్మాణంపై ఇప్పటికే శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు.. దీనిపై కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖతోనూ చర్చించే అవకాశాలు ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టును అంతర్జాతీయ నిపుణుల బృందం సందర్శించింది. వీరు చేసిన సలహాలు, సూచనలను చంద్రబాబు.. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ వద్ద ప్రస్తావించనున్నారు. మొత్తంగా ఏపీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా చంద్రబాబు ఢిల్లీ వెళ్తుండటం.. అందులోనూ బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు వెళ్తున్న నేపథ్యంలో ఈ విషయం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలో చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కీలకంగా మారిన పరిస్థితుల్లో. .ఏది ఏమైనా చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలి ఢిల్లీ పర్యటనతో . ఏ మేరకు నిధులు సాధిస్తారనేదీ తీవ్ర ఆసక్తి నెలకొంది.

# పారదర్శకతే టీటీడీ ప్రధాన లక్ష్యం

**● టీటీడీ పాలన మరింత పారదర్శకంగా ఉండాలని ప్రభుత్వ నిర్ణయం ● అదే రీతిలో ప్రక్షాళన వైపు అడుగు లేస్తు సుమూల మార్పులు ● టీటీడీ ప్రతి నిర్ణయం భక్తులకు తెలియాలని ఆదేశం ● ఇకపై టీటీడీ అఫీషియల్ వెబ్‌సైట్‌లో తీర్మానాలు అందుబాటులో**

తిరుమల.. టీటీడీ పాలన మరింత పారదర్శకంగా ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది. అదే రీతిలో ప్రక్షాళన వైపు అడుగు లేస్తున్న టీటీడీ సమూల మార్పులు చేస్తోంది. టీటీడీ తీసుకునే ప్రతి నిర్ణయం భక్తులకు తెలియాలని నిర్ణయించింది. టీటీడీ అఫీషియల్ వెబ్ సైట్‌లో తీర్మానాలను అందుబాటులో ఉంచింది. గత ప్రభుత్వంలో ధర్మకర్తల మండలి తీసుకున్న నిర్ణయాలను అన్నింటినీ భక్తుల ముంగిట ఉంచి జవాబుదారీతనాన్ని ప్రదర్శిస్తోంది.ఏపీ సీఎంగా చంద్రబాబు అధికారం చేపట్టిన రోజునుంచే తిరుమలలో ప్రక్షాళన ఆరంభమైంది. కొత్త ప్రభుత్వం టీటీడీలో తన మార్కు పాలన ఉండేలా కొరడా ఝుళిపిస్తోంది. ఈ మేరకు టీటీడీ ఈవోగా శ్యామల రావుకు బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం గత ఐదేళ్లలో భక్తులకు ఇబ్బందికరంగా ఉండేలా తీసుకున్న నిర్ణయాలపై దృష్టి పెట్టింది. తిరుమలకు వచ్చే భక్తులకు సంతృప్తికర దర్శనంతో పాటు.. తిరుమలలో సమూల మార్పులు తీసుకురావాలని భావించింది. ఈ మేరకు చర్యలు చేపట్టిన టీటీడీ ఈవో సర్వదర్శనం కోసం వేచి ఉండే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడం, తిరుమల కొండపై పచ్చదనం పారిశుద్ధ్యంపై దృష్టి సారించారు. ఆకస్మిక తనిఖీలు, సమీక్షలు, చర్యలతో దూకుడు పెంచిన ఈవో దివ్య దర్శనం టోకెన్లను పునరుద్ధరించారు. మరోవైపు టీటీడీ తీసుకునే నిర్ణయాలన్నీ భక్తులకు తెలియాలని భావించారు. గతేడాది ఆగస్టు నుంచి టీటీడీ ధర్మకర్తల మండలి తీసుకున్న నిర్ణయాలు వెబ్ సైట్‌లో లేకపోవడాన్ని గుర్తించిన ఈవో టీటీడీ అఫీషియల్ వెబ్ సైట్‌లోకి పాలకమండలి నిర్ణయాలను తీసుకొచ్చారు. 1993 మే నుంచి 2023 జూన్ వరకు పాలకమండలి నిర్ణయాలను టీటీడీ అఫీషియల్ వెబ్ సైట్‌లో పొందు పరుచుతోంది. 2023 నుంచి టిటిడి బోర్డు తీసుకున్న తీర్మానాలు వెబ్ సైట్ పెట్టక పోవడం, ఈ అంశం వివాదాస్పదంగా కూడా మారింది. 2023 ఆగష్టు నుంచి 2024 మార్చి దాకా టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాలు వెబ్ సైట్ లో లేకపోవడంతో ఆ తీర్మానాలన్నీ అప్లోడ్ చేయాలని ఆదేశించారు. దాదావు 450కి పైగా టీటీడీ బోర్డు తీర్మానాలను అఫీషియల్ వెబ్ సైట్‌లో టీటీడీ రెండు రోజులు క్రితం అప్లోడ్ చేసింది.

# అమరావతి విధ్వంసంపై నేడు శ్వేతపత్రం?

**● గత ప్రభుత్వ ఆరాచకాలను ప్రజలకు వివరించే యత్నం ● ఇప్పటికే అధికారులతో రివ్యూ చేసిన సిఎం చంద్రబాబు ● గతంలో జరిగిన నిర్మాణాలు, పెండింగ్‌లో ఉన్న పనులుపై ప్రత్యేక నివేదికలు ● డ్యామేజ్ అయిన పనులు, రోడ్లను తవ్వుకు పోయిన అంశాలపైనా వైట్ పేపర్ ● ఉద్యోగుల నివాసానికి ఏర్పాటు పూర్తి చేస్తే, చాలా వరకూ వసతి సమస్య పరిష్కారం**

అమరావతి ... ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతిలో జగన్ ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని ప్రజల ముందు ఉంచాలని నిర్ణయించుకున్నారు. బుధవారం మొత్తం అమరావతి అంశంపై శ్వేతపత్రం విడుదల చేయనున్నారు.అమరావతిపై తమ ప్రభుత్వ భవిష్యత్ కార్యాచరణను కూడా వెల్లడించనున్నారు.దీనికి సంబంధించి అధికారులతో ఇప్పటికే చంద్రబాబు రివ్యూ చేశారు. ఇప్పటివరకు జరిగిన పనులకు సంబంధించి వ్యవహారాలను శ్వేతపత్రంలో ప్రకటించే అవకాశం ఉంది. గతంలో జరిగిన నిర్మాణాలు, పెండింగ్ లో ఉన్న పనులు, ఏయే పనులు ప్రధానంగా డ్యామేజ్ అయ్యాయి.. ఇలాంటి అంశాలను వైట్ పేపర్ లో ఉంటాయి. అమరావతిని నిర్వీర్యం చేసేందుకు జగన్ ప్రభుత్వం చేసిన కుట్రలు, తప్పుడు కేసులు వంటి వివరాలను కూడా వెల్లడించే అవకాశం ఉంది. అమరావతే ఏకైక రాజధాని అని టీడీపీ నినాదం. ఆ నినాదంతోనే ఎన్నికలకు వెళ్లి భారీ విజయం సాధించారు. గెలిచిన వెంటనే జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. ఇప్పటికే చంద్రబాబు అమరావతి ప్రాంతంలో ఓ సారి పర్యటించి రైతులతో మాట్లాడారు. సీడ్ యాక్సెస్ రోడ్ నిర్మాణానికి అవసరమైన భూమి ఇంకా కొంత మంది రైతులు ఇవ్వలేదు. వారితో అధికారులు మాట్లాడుతున్నారు. గతంలో నిర్మాణాలకు కాంట్రాక్టులు పొందిన కంపెనీలతో ఒప్పందాలు తీరిపోయాయి. మళ్లీ ఒప్పందాలు చేసుకోవాలా లేకపోతే మళ్లీ టెండర్లు పిలవాలా అన్నదానిపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేశారు. నిర్మాణ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. అమరావతిలో మళ్లీ నిర్మాణాలను మరో నెలలో ప్రారంభించాలని గట్టి పట్టుదలగా ఉన్నారు. ఇప్పటికే 70 నుంచి 90 శాతం వరకూ పూర్తయిన భవనాలను అందుబాటులోకి తీసుకు వస్తే చాలా వరకూ వసతి సమస్య పరిష్కారం అవుతుందని ఉద్యోగులంతా ఒకే చోట నిర్వాసం ఉండే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. అదే సమయంలో గతంలో భూములు కేటాయించిన సంస్థలు వెంటనే పనులు ప్రారంభించేలా సంప్రదింపులు జరుపుతున్నారు. చాలా వరకూ భూ కేటాయింపులను జగన్ ప్రభుత్వం రద్దు చేసినప్పటికీ ఆసక్తి చూపించే సంస్థలకు మళ్లీ కేటాయించే అవకాశం ఉంది. దాదావుగా అన్ని కంపెనీలు మళ్లీ అమరావతిలో నిర్మాణాలు, కార్యాలయాలు, విద్యాసంస్థలు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ భవనాల కాంప్లెక్స్ ల కోసం భూమిని నోటిపై చేశారు. రెండున్నర లేదా మూడేళ్లలో అమరావతి ప్రభుత్వ భవనాల కాంప్లెక్స్‌లను పూర్తి చేయాలనుకుంటున్నారు. అభివృద్ధి పనులు కొనసాగుతూండగా.. భూములు వేలం వేసి. నిధులు సమీకరించుకోవాలని అనుకుంటున్నారు. ఇలాంటి ప్రణాళికలు మొత్తాన్ని చంద్రబాబు వివరించే అవకాశం ఉంది.

# సంపద సృష్టించే దిశగా చంద్రబాబు అడుగులు



అమరావతి... ఆంధ్రప్రదేశ్‌లో సంపద సృష్టించే దిశగా కూడా కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే దేశ నలుమూలల నుంచి పెట్టబడిదారులను అమరావతికి ఆహ్వానించిన చంద్రబాబు తన పిలువు అంర్జాతీయ స్థాయికి చేర్చారు. ఈ నేపథ్యంలో బెల్జియం రాయబారి నేతృత్వంలో పెట్టుబడిదారుల బృందం ఒకటి ఈరోజు ఆంధ్రప్రదేశ్‌కు విచ్చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రిని చంద్రబాబును మర్యాదక పూర్వకంగా కూడా కలిసిందా బృందం. ఈ సందర్భంగా బెల్జియం రాయబారి దిదీర్ వాండెర్ హాసెల్ట్‌ను శాలువా కప్పి సత్కరించారు చంద్రబాబు. ఏపీలో వ్యాపార వర్గాలకు అనుకూల వాతావరణం సృష్టిస్తామని నారా చంద్రబాబు నాయుడు మరోసారి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన బృందంలో బెల్జియంకు చెందిన వాణిజ్య, పరిశ్రమల ప్రతినిధులు ఉన్నారు. ఈ విషయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు.. సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. బెల్జియం రాయబారి వాండెర్ హాసెల్ట్ నాయకత్వంలో వచ్చిన వాణిజ్య, పరిశ్రమల ప్రతినిధుల బృందంతో సమావేశమయ్యాను. ఏపీలో వ్యాపార వర్గాలకు అనుకూలంగా ఉండే వాతావరణాన్ని సృష్టించేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలను ఆహ్వానిస్తున్నాం అని సీఎం చంద్రబాబు తన ఎక్స్(ట్విట్టర్) వేదికగా వెల్లడించారు.

## విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ

# స్థానానికి త్వరలో నోటిఫికేషన్

విశాఖ ... రాష్ట్రంలో సాధారణ ఎన్నికల హడావుడి ముగిసింది. మరోసారి మరో ఎన్నిక అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. విశాఖ స్థానిక సంస్థల నుంచి 2021లో వైఎస్ఆర్సీపీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సిహెచ్ వంశీకృష్ణ యాదవ్ అనంతం మారిన పరిణామాల్లో పార్టీ వీడారు. 2023 డిసెంబర్‌లో అప్పటి అధికార పార్టీకి రాజీనామా చేయడంతో పాటు జనసేనలో చేరిపోయారు. అధికార పార్టీ అధినేత తోపాటు ఇతర నేతలను విమర్శించడంతో పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత ఆయనకు కౌన్సిల్ చైర్మన్ నోటీసులు ఇవ్వడం, అనర్హత ప్రకటించడమే కాకుండా విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాన్ని ఖాళీగా చూపించడం వరకు చకచకా జరిగిపోయాయి.

**రెండు నెలలలోపే ఎన్నికలు**

ఇది జరిగి ఇప్పటికీ దాదావు నాలుగు నెలలుగా వస్తుంది. ఆరు నెలలలోవు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉండడంతో కేంద్ర ఎన్నికల కమిషన్ త్వరలో వీటిపై ఒక నిర్ణయాన్ని వచ్చే అవకాశం ఉంది. అంటే వీలైనంత త్వరలో రెండు నెలల్లోనే ఎన్నిక పూర్తి చేయాల్సి ఉండడంతో ఈ ప్రక్రియ వీలైనంత తొందరలో ప్రారంభమయ్యేలా కనిపిస్తోంది. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఎన్నికలపై మరోసారి అందరి దృష్టి పడింది. 2020లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో దాదావు 90 శాతానికి పైగా స్థానిక సంస్థలని అప్పటి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. దీనిపై అప్పట్లోనే అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య పెద్ద యుద్ధమే నడిచింది. స్థానిక సంస్థల్లో దాదావు అన్ని స్థానాలను కైవసం చేసుకోవడంతో వాటి ఆధారంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులే విజయం సాధిస్తూ వచ్చారు. ఆ క్రమంలోనే విశాఖ స్థానిక సంస్థల నుంచి టీడీపీ ఎవరిని పోటీ కూడా దింపలేకపోయింది. దాంతో వంశీ యాదవ్ ఎన్నిక అప్పట్లో 2021లో ఏకగ్రీవమైంది. అయితే మొదటి నుంచి ఎమ్మెల్యే కావాలన్న లక్ష్యంతో ఉన్న వంశీ అసంతృప్తి గానే ఎమ్మెల్సీ తీసుకున్నారు. తదనంతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో రెండేళ్ల ఎమ్మెల్సీ పదవి తర్వాత 2023 డిసెంబర్‌లో వైసీపీకి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన మూడు రోజుల తర్వాత తొమ్మిది పేజీల ఘాటైన లేఖను వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు జగన్‌కు రాస్తూ, పార్టీ విధానాల్ని తీవ్రంగా దుయ్యపట్టారు. అయితే ఎమ్మెల్సీ పదవికి మాత్రం తాను రాజీనామా చేయబోనని, తాను పడ్డ కష్టానికి ఇచ్చిన గుర్తింపు తప్పా.. వైఎస్ఆర్సీపీ నాకేమీ గంపగుత్తగా, ఉచితంగా ఈ పదవి ఇవ్వలేదంటూ వంశీ అప్పట్లో పెద్ద రాద్ధాంతమే చేశారు. కానీ జనసేనలో చేరి పార్టీ అధిష్టానం మీద పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుండడంతో పార్టీ ఫిరాయింపుల కింద ఎమ్మెల్సీ పదవిని రద్దు చేస్తూ శాసనమండలి చైర్మన్ నిర్ణయం తీసుకున్నారు. 2024 ఫిబ్రవరిలో దానికి సంబంధించి ఆ స్థానాన్ని ఖాళీ చూపిస్తూ గెజిట్ కూడా విడుదల చేశారు. ప్రస్తుతం జూలై నెల ప్రారంభంతో దాదావుగా నాలుగు నెలలు ముగిశాయి మరో రెండు నెలల్లో ఈ స్థానానికి ఎన్నిక జరపాల్సి ఉంది. అందుకోసం అధికార ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలని తిరిగి ప్రారంభించాయి.

**టీడీపీ నుంచి గండి బాబ్జీ కి ఛాన్స్ :** మారిన రాజకీయ పరిణామాలు నేపథ్యంలో టీడీపీ విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీని ఎలాగైనా దక్కించుకోవాలన్న లక్ష్యంతో ఉంది. వాస్తవానికి మొత్తం ఓటర్లు 725 మంది వరకు ఉన్నారు. అందులో ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఓటర్లుగా ఉన్న స్థానిక సంస్థల్లో టీడీపీకి 180 ఓట్లు మాత్రమే ఉండగా, మిగతా 545 వైసీపీకి ఉన్నాయి. అయితే వైసీపీకి స్పష్టమైన ఆధిక్యత దక్కే అవకాశం ఉంది కానీ, రాష్ట్రంలో 164 స్థానాలు దక్కించుకున్న ఎన్డీయే కూటమి ఒక్క ఎమ్మెల్సీ స్థానాన్ని కూడా ఇకపై వైఎస్ఆర్ సీపీకి దక్కకుండా చేసే ఆలోచనలో వ్యూహం పన్నుతోందట. ఇప్పటికే వైసీపీతో ఉన్న 545 మంది స్థానిక సంస్థల ఓటర్లలో పలువురు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నామన్న సంకేతాలు ఇవ్వగా, మరికొందరు పార్టీ మారకపోయినా అభ్యర్థిని బట్టి తెలుగుదేశంకి ఓటు వేసే అవకాశం కూడా ఉందన్న సంకేతాలు ఉన్నాయి. దీంతో సరైన అభ్యర్థి కోసం తెలుగుదేశం అన్వేషిస్తుంది. అందులో ప్రధానంగా మొన్నటి ఎన్నికల్లో పొత్తుల లో భాగంగా తమ స్థానాలు కోల్పోయిన సమర్థులైన నేతలని ఎంపిక చేయాలని నిర్ణయించుకుంది. ఆ రకంగా పలువురు పేర్లు పరిశీలించినప్పటికీ, విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి పార్టీ ఇంచార్జిగా ఉంటూ, పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను ప్రతిపక్షంలో ఉంటూ పార్టీ అధినేత మన్ననలు పొందిన గండి బాబ్జీపై టీడీపీ అధిష్టానం దృష్టి పడింది. ప్రస్తుతం ఎమ్మెల్సీ పదవిని వదిలేసి అదే దక్షిణ నియోజకవర్గం కు ఎమ్మెల్యేగా ఎన్నికైన వంశీకే గండి బాబ్జి ఆ స్థానాన్ని త్యాగం చేసి ఉండడంతో.. వంశీ రాజీనామా చేసిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి గండి బాబ్జినే సరైన అభ్యర్థి అని తెలుగుదేశం భావిస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతానికి ఆయనకి విశాఖ అర్బన్ టీడీపీ అధ్యక్షుడిగా ఇచ్చినప్పటికీ, గతంలో పెందుర్తి ఎమ్మెల్యేగా, ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా గట్టి ఉన్న నాయకుడిగా గుర్తింపు ఉంది. గండి బాబ్జి అభ్యర్థిత్వానికి ఎక్కువ మంది మొగ్గు చూపే అవకాశం ఉండడంతో, ఆయననే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిగా నిలబెట్టాలని టీడీపీ భావిస్తున్నట్టు సమాచారం. దానికి తోడు అవసరమైతే ఆర్థిక వనరులను కూడా కూడగట్టుకుని, మెజార్టీ పొందేందుకు గండి బాబ్జి సమర్థుడు అన్న ఆలోచన కూడా తెలుగుదేశం పార్టీ చేస్తున్నట్టు సమాచారం. అధికారికంగా ప్రకటించక పోయినప్పటికీ గండి బాబ్జి నే సరైన అభ్యర్థి అన్న సంకేతాలను టీడీపీ ఇస్తోంది.

**వైఎస్ఆర్సీపీకి మెజార్టీ ఉన్నా.. గెలువు అనుమానమే..!**

అదే సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి భిన్నంగా ఉంది. ప్రస్తుతం మెజారిటీ ఉన్నప్పటికీ పోటీ చేసేందుకు ఎవరు ముందుకు రాని పరిస్థితి. ఎందుకంటే 545 మంది ఓటర్లు ఉన్నప్పటికీ వారంతా ప్రస్తుతం వైఎస్ఆర్సీపీకి ఓటేసే అవకాశం లేదు. వాళ్ళలో ఎక్కువ మంది పార్టీ మారేందుకు ఆసక్తి చూవుతున్నారట. మిగతా వాళ్ళు తమకు ఎన్నికల్లో చాలా ఖర్చులయ్యాయని, ఆ రకంగా ఆర్థిక సహకారం అందించిన వాళ్లకే ఓటేస్తామని చెప్పే ఆలోచనలో స్థానిక సంస్థల ఓటర్లు ఉన్నట్టు సమాచారం. అలాంటి సంకేతాలు కూడా ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంతో ఆర్థికంగా కూడా కొంత భారాన్ని మోయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి కేవలం మాజీ మంత్రి అమర్‌నాథ్ ఒక్కడే ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నారట. అమర్ కి అవకాశం ఇస్తే కొంతమేర టీడీపీ వ్యూహాలను నిలువరించే అవకాశం ఉంటుందన్న ఆలోచనలో ప్రతిపక్ష పార్టీ ఉన్నట్టు సమాచారం.

ఈ నేపథ్యంలో అమర్ గండి బాబ్జీ ల మధ్య పోటీ సాగితే, స్పష్టమైన ఆధిక్యం ఉన్న వైఎస్ఆర్సీపీ గెలుస్తుందా..? లేదంటే 164 స్థానాలను గెలుచుకుని శత్రుదుర్భేద్యంగా ఉన్న టీడీపీనే ఈ స్థానాన్ని కైవసం చేసుకుంటుందా? అదే సమయంలో ఎలాగైనా అసెంబ్లీకి వెళ్లాలన్న లక్ష్యంతో పనిచేసిన గండి బాబ్జి అసెంబ్లీకి వెళ్లలేకపోయినా చట్టసభల సభ్యుడిగా, కౌన్సిల్ కి వెళ్లే అవకాశం ఉందా అన్నది కాలమే నిర్ణయించాల్సి ఉంది..!

# పెన్షన్లు పంపిణీ చేసిన బిజెపి నేతలు



ఆత్మకూరు:-నంద్యాల జిల్లా, శ్రీశైలం నియోజవర్గంలోని, ఆత్మకూరు పట్టణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు ఆదేశాల మేరకు పెంచిన సామాజిక పెన్షన్లు 7000 రూపాయలు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు, భారతీయ జనతా పార్టీ శ్రీశైలం నియోజకవర్గం ఇన్చార్జి మోమిన్ షబానా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు, బిజెపి పార్టీ శ్రీశైలం నియోజకవర్గం ఇంచార్జ్ మోమిన్ షబానా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ద్వారా భారీ విజయం సాధించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు (పాత పెన్షన్ 3000, పెంచిన కొత్త పెన్షన్ 4000) మొత్తం 7000 రూపాయలు ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. ఈ పెంచిన సామాజిక పెన్షన్ల వలన వృద్ధులకు, దివ్యాంగులలకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, కల్లుగీత కార్మికులకు, చేనేత కార్మికులకు తదితరులకు వారి జీవనోపాధికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మేము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణంలోని ఎన్డీఏ కూటమి (బిజెపి, టిడిపి, జనసేన) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



● ప్రధాని ఇవాళ మా ఎంపీలకు చేసిన సూచనలు అమూల్యం అంటూ ట్వీట్ ● ఢిల్లీలో ప్రధానిని కలిసిన జనసేన ఎంపీలు బాలశౌరి, ఉదయ్ శ్రీనివాస్ ● పవన్ తో తాను అనేక సంవత్సరాలుగా కలిసి పనిచేస్తున్నానన్న ప్రధాని మోడీ

# ప్రధాని నరేంద్ర మోడీకి పవన్ కృతజ్ఞతలు

అమరావతి ... ఢిల్లీలో జనసేన ఎంపీలు వల్లభనేని బాలశౌరి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దీనిపై ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఇవాళ జనసేన ఎంపీలను కలిశాను. పవన్ కల్యాణ్ గారితో నేను అనేక సంవత్సరాలుగా కలిసి పనిచేస్తున్నాను. ప్రజాసేవ పట్ల ఆయన అనురక్తి, దృఢవైఖరి ఆశ్చర్యం కలిగిస్తుంటాయి. సమాజానికి తన వంతు సేవలు అందించడానికి, దేశ ప్రగతికి తోడ్పాటు అందించడానికి జనసేన పార్టీ కచ్చితంగా ముందుంటుందని నాకు గట్టి నమ్మకం అని మోదీ తన ట్వీట్ లో పేర్కొన్నారు. కాగా, మోదీ ట్వీట్ పై జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వినమ్రంగా స్పందించారు. జనసేన ఎంపీలు వల్లభనేని బాలశౌరి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ లను కలిసేందుకు మీ విలువైన సమయం కేటాయించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను ప్రధాని మోదీ గారూ. ప్రజా సేవ దిశగా మా ఎంపీలకు మీరు ఇచ్చిన అమూల్యమైన సూచనల నుంచి మా జనసేన నేతలు, శ్రేణులు, నేను ఎంతో నేర్చుకుంటాం. మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం సర్ అంటూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# వైసీపీ పాలనలో నిధుల మళ్లింపులు

● నిధులు, పథకాలు, రావాల్సిన వాటాలపై హై లెవెల్ కమిటీలో చర్చిస్తాం ● ఆర్థిక బలంతోనే పంచాయతీల్లో అభివృద్ధి ● ఆడ బిడ్డల అదృశ్యం మీద ప్రత్యేక సెల్ ఏర్పాటుపై దృష్టి ● గత ప్రభుత్వం ఆడబిడ్డల అదృశ్యంపై అసలు పట్టించుకోలేదు ● జల్ జీవన్ మిషన్ నిధులతో రాష్ట్రమంతటా తాగు నీరు అందిస్తాం ● కాలుష్యరహిత పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం ● కాకినాడ జిల్లా అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



గత ప్రభుత్వ పాలనలో పంచాయతీలన్నీ నిధుల లేమితో అల్లాడాయి. పంచాయతీలకు రావాల్సిన నిధులు వాటికి సక్రమంగా రాకపోవడం ఒక ఎత్తయితే, ధర్మంగా పంచాయతీలకు చెందాల్సిన వాటాలను సైతం ఇవ్వలేదు. గ్రామాల నుంచి నిధులు మళ్ళించారు తప్ప పైసా ఇచ్చింది లేదు. మరోపక్క పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధుల్ని కూడా దారి మళ్లించారు. ఫలితంగా పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చింద'ని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు వివిధ శాఖల నుంచి రావాల్సిన వాటాలను కూడా గత అయిదేళ్లుగా ఇవ్వలేదని చెప్పారు. ఇసుక సీనరేజీ, గనుల సీనరేజీ, రిజిస్ట్రేషన్ వాటాలు, లేబర్ పన్నుల వాటా అలాగే ఇతర శాఖల నుంచి కూడా పంచాయతీలకు చట్టపరంగా రావాల్సిన ఏ నిధులు గత పాలనలో అందలేదన్నారు. పంచాయతీ రాజ్ సమీక్షలు చేస్తున్నప్పుడు అధికారులు చెబుతున్న మాటలు వింటే పాలనపై గత ప్రభుత్వ నిర్లక్ష్యం చూసి వేదన కలుగుతుందన్నారు. దీనిపై క్యాబినెట్ హై లెవెల్ కమిటీ ఏర్పాటు చేసి, పంచాయతీలకు రావల్సిన నిధులపై దృష్టి పెడతామన్నారు. కాకినాడ కలెక్టరేట్ లో మంగళవారం జిల్లా అధికారులతో వివిధ శాఖలపై సమీక్షలను ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీ షన్మోహన్ సగిలి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు సమీక్షలకు హాజరయ్యారు. సుమారు నాలుగు గంటలపాటు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తన పరిధిలోని శాఖలపై విడివిడిగా సమీక్షించారు. సమీక్ష అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "పంచాయతీలకు నిధులు అందకపోతే పనులు చేసేందుకు అవకాశం ఉండదు. కొన్ని పంచాయతీలు కార్యాలయ నిర్వహణ కూడా భారంగా మారిన పరిస్థితులు ఉన్నాయి. నిబంధనల ప్రకారం పంచాయతీలకు ఆయా పంచాయతీల్లోని జనాభాను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందించాలి. అలాగే వివిధ శాఖలువారిగా వాటాలను స్థానిక పంచాయతీలకు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నిధులతోపాటు కేంద్రం నిధులు, సాధారణ నిధులు పంచాయతీలను అభివృద్ధి పథంలో నడుపుతాయి. గత వైసీపీ పాలనలో పంచాయతీలకు ఏ వైపు నుంచి నిధులు రాలేదు. ఫలితంగా గ్రామాభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయింది. కనీసం ప్రజల నుంచి ఎన్నికయిన వారికి అధికారాలను దూరం చేశారు.

లి ఒక్క తూర్పు గోదావరి నుంచే ఇసుకపై ఏటా రూ. వెయ్యి కోట్ల ఆదాయం

గోదావరి తీర ప్రాంతం ఎక్కువగా ఉంటే తూర్పు గోదావరి జిల్లాలో ఒక్క ఇసుక అమ్మకం ద్వారానే ఏటా రూ.వెయ్యి కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు వస్తోంది. దీనిలో పంచాయతీలకు ఇసుక సీనరేజ్ వాటా ఇవ్వాలి. అది ఎక్కడా దక్కలేదు. రాష్ట్రంలో ఏ పంచాయతీకి కూడా రావాల్సిన వాటాలు అందలేదు. దీంతో మొత్తం వ్యవస్థ నాశనం అయ్యే పరిస్థితి వచ్చింది. అధికారులను దీనిపై పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేయమని ఇప్పటికే ఆదేశించాను. పంచాయతీలకు ఏ శాఖ నుంచి ఏ తరహా వాటాలు అందాల్సి ఉంటుంది. వాటి వసూలు పక్కాగా జరగడానికి ఏం చేయాలి అన్న విషయాలపై నివేదిక ఇవ్వాలని కోరారు. మొదట పంచాయతీ వ్యవస్థ బలోపేతం చేయాలి. ఆర్థికంగానూ ముందుకు తీసుకెళ్లాలి. పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి అవసరం. అప్పుడే గ్రామాల్లో అనుకున్న పనులు జరుగుతాయి. దీని కోసం కూటమి ప్రభుత్వం దృష్టి పెడుతుంది. పంచాయతీలకు న్యాయబద్ధంగా అందాల్సిన నిధులు, వాటాలు తీసుకువచ్చేలా చూస్తాం. వైసీపీ హయాంలో గ్రామాల నుంచి సహజ సంపదలు దోచుకున్నారు తప్పితే పంచాయతీలకు రూపాయి విదల్చలేదు. జల్ జీవన్ మిషన్ నిధులతో అన్ని గ్రామాలకూ రక్షిత మంచి నీరు

గత ప్రభుత్వంలో కేంద్రం నుంచి వచ్చే జల్ జీవన్ మిషన్ నిధులకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వలేదు. ఫలితంగా నిధులు ఆగిపోయాయి. జల్ జీవన్ మిషన్ నిధులతో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ సురక్షిత మంచి నీరు అందించేందుకు అవసరం అయిన నిధులు ఉన్నాయి. నిధుల లభ్యత, మ్యాచింగ్ గ్రాంట్లకు ఎంత ఇవ్వాలి అనే విషయాలపై చర్చిస్తాం. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ రక్షిత తాగు నీరు అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. దీనిపై ఓ ప్రణాళికతో ముందడుగు వేస్తాం. సమీక్షలు చేస్తున్నపుడు జల్ జీవన్ మిషన్ ను ఉపయోగించుకొని రాష్ట్రంలోని ప్రతి ఇంటికి రక్షిత మంచి నీరు అందించే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై మరింత దృష్టి పెడతాం.

హోప్ ఐల్యాండ్... ఏకో టూరిజం పార్కుగా అభివృద్ధి

కాకినాడకు తలమానికంగా ఉన్న హోప్ ఐల్యాండ్ ను ఏకో టూరిజం పార్కుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ఇక్కడ అరుదైన జంతుజాలం ఉంది. వాటికి హాని కలగకుండా హోప్ ఐల్యాండ్ ను అభివృద్ధి చేస్తాం. పర్యాటక శాఖ సహాయంతో హోప్ ఐ ల్యాండ్ అద్భుతమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతాం. అలాగే కోరింగ ఏకో పార్కును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తయారు చేస్తాం. కాకినాడ స్మార్ట్ సిటీకి సంబంధించిన నిధులు, అభివృద్ధి పనుల బాధ్యతను ఎంపీ శ్రీ ఉదయ్ శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడతారు. కాకినాడను అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తాం. స్మార్ట్ సిటీ నిధులపై ఎప్పటికప్పుడు సమీక్ష చేసి పనులు పూర్తయ్యేలా చూస్తాం.

ప్రపంచీకరణ కారణంగా వాతావరణంలో ఎప్పటికప్పుడు మార్పులు వస్తున్నాయి. వాతావరణంలో వచ్చే విపరీతమైన మార్పుల వల్ల ఏటా సముద్ర తీరం ముందుకు వస్తోంది. ఉప్పాడలో ఏటా 20 అడుగుల మేర సముద్రం ముందుకు రావడం వాతావరణంలో కలుగుతున్న మార్పులకు సంకేతం. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పరిశ్రమల కాలుష్యంపై పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించాం. వాతావరణంలో కర్బన ఉద్గారాలను తగ్గించే విధంగా చూడాలి. పరిశ్రమలు, కాలుష్యాన్ని తగ్గించడానికి ఉన్న అవకాశాలను పరిశీలించి తగు విధమైన సూచనలు చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు జిల్లాలలో కాలుష్యం అధికంగా ఉందని ప్రాథమిక నివేదిక వచ్చింది. పర్యావరణ శాఖపై పూర్తి స్థాయి దృష్టి సారిస్తాం. కాలుష్యం తగ్గించే పరిశ్రమలను ప్రోత్సహిస్తాం.

మడ అడవులను నాశనం చేసి ఇళ్ల పట్టాలు ఇచ్చారు

సముద్ర తీరాన్ని రక్షించే మడ అడవులు రక్షించుకోవడం అందరి బాధ్యత. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మడ అడవుల్ని నరికేసి అక్కడ ఇళ్ల పట్టాలు ఇచ్చారు. అలాగే హానికారకమైన మలేషియన్ బ్రీడ్ రకం కోనో కార్పస్ రకం మొక్కలను పచ్చదనం కోసం పెంచారు. వాటి తొలగింపుపై దృష్టి పెట్టి విడతలవారీగా తొలగిస్తాం. కాలుష్య నిబంధనలు లోబడి పరిశ్రమలు ఎలా పని చేయాలి? దానిలో ఎలా భాగస్వాముల్ని చేయాలనే దానిపై దృష్టి పెడతాం. సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలో, అటవీ శాఖలో చాలా ఖాళీలు ఉన్నాయి. దీనిపై దృష్టిపెడతాం. ఎవరికీ అధిక పనిభారం ఉండకూడదన్నది నా అభిమతం. అయితే నిధులు, ఉద్యోగాల భర్తీని అనుసరించి వాటిని భర్తీ చేయడానికి ప్రయత్నిస్తాం. ముఖ్యంగా సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలో పిల్లలకు భవిష్యత్తు ఇన్నోవేషన్స్ గురించి ప్రత్యేకంగా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని చెప్పాం. భావి శాస్త్ర వేత్తలను తయారు చేయాల్సిన అవసరం ఉంది. రాజమండ్రిలో ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నాం.అలాగే కోతకు గురయిన ఉప్పాడ తీర ప్రాంతం పరిశీలనకు రేపు వెళ్తాను. దీని కోసం ప్రత్యేకంగా నిపుణుల బృందం కూడా రానుంది. చెన్నై నుంచి ప్రత్యేక నిపుణులు రానున్నారు.

ప్రభుత్వం తలచుకుంటే ఆడపిల్లల అదృశ్యాన్ని అరికట్టవచ్చు

గత ప్రభుత్వంలో 30 వేల మంది ఆడపడుచులు అదృశ్యం అయ్యారని నేను చెప్పినా అప్పటి ప్రభుత్వం కనీసం సమీక్ష కూడా చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బీమవరానికి చెందిన ఓ తల్లిదండ్రులు తమ బిడ్డ మైనర్ అని.. ప్రేమ పేరిట తీసుకువెళ్లిపోయారని పోలీసులకు చెప్పినా పట్టించుకోలేదని నా దృష్టికి తీసుకొచ్చారు. ఆ విషయం మా దృష్టికి వచ్చిన వెంటనే విజయవాడ కమిషనర్, మాచవరం సీఐ గార్లతో మాట్లాడితే 72 గంటల్లోపే బాలిక ఎక్కడ ఉందో కనిపెట్టి తీసుకువస్తున్నారు. దీనికి పోలీసు శాఖకు అభినందనలు. ఓ తల్లి వేదనను.. గుండెతో వింటే తప్పనిసరిగా పరిష్కారం దొరుకుతుంది. ఇది గత ప్రభుత్వానికి లేదు. కనీసం ఆడబిడ్డలు అదృశ్యమయ్యారని చెబితే ఓ ప్రెస్ మీట్ కూడా పెట్టలేదు. రాష్ట్రంలో అదృశ్యం అవుతున్న ఆడబిడ్డల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. దీనిని కేబినెట్ లో పెడతాం. ఒక ఆడబిడ్డ అదృశ్యం అయితే వెంటనే తల్లిదండ్రులు స్పందించాలి. 24 గంటలు దాటితే పట్టుకోవడం కష్టం. 48 గంటలు దాటితో ఆశలు వదులుకోవాలని పోలీసులే చెబుతున్నారు. కాబట్టి అదృశ్యం అయిన వెంటనే స్పందించేలా ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసేలా ఆలోచన చేస్తాం. రాష్ట్రంలో శాంతి భద్రతలు బలంగా ఉంటే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి. పెట్టుబడులు వస్తే రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుంది. కేంద్రం వద్ద పలు శాఖలకు సంబంధించి అద్భుతమైన పథకాలు ఉన్నాయి. ప్రసాద్ స్కీం సహాయంతో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయొచ్చు. రాష్ట్రంలో అగ్రికల్చర్ టూరిజం అభివృద్ధి చేసేందుకు కూడా అవకాశాలు ఉన్నాయి. దీనిని కూడా మేము పరిశీలిస్తాం" అని అన్నారు.

ఈ సమావేశంలో కాకినాడ ఎంపీ శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు, శ్రీ పంతం నానాజీ, శ్రీమతి వరుపుల సత్యప్రభ, శ్రీ జ్యోతుల నెహ్రూ, ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ల బదిలీలు



ఏపీ బ్యూరో ప్రధాన ప్రతినిధి, సూర్య : ఏపీలో పలువురు కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరిలో శ్రీకాకుళం కలెక్టర్‌గా స్వప్నిల్ దినకర్, పార్వతీపురం కలెక్టర్‌గా శ్యామ్‌ప్రసాద్, విశాఖ కలెక్టర్‌గా హరీంద్రప్రసాద్, అనకాపల్లి కలెక్టర్‌గా కె.విజయ, అంబేద్కర్ కోనసీమ కలెక్టర్‌గా రావిరాల మహేష్‌కుమార్, పల్నాడు కలెక్టర్‌గా అరుణ్‌బాబు, నెల్లూరు కలెక్టర్‌గా ఆనంద్ తిరుపతి కలెక్టర్‌గా ఎస్. వెంకటేశ్వర్, అన్నమయ్య కలెక్టర్‌గా చామకూరి శ్రీధర్, కడప కలెక్టర్ శివశంకర్ లతోటి సత్యసాయి కలెక్టర్‌గా చేతన్‌లు ఉన్నారు.

## ప్రకృతిని రక్షించేది...పచ్చదనమే



ఏపీ బ్యూరో ప్రధాన ప్రతినిధి, సూర్య. : . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు లో భాగంగా ..అమ్మ పేరు తో ఒక మొక్క అనే కార్యక్రమం చేపట్టిన బిజెపి రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద మొక్క నాటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర ప్రధాన సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లో వృక్షాలు కీలక పాత్ర పోషిస్తాయి. మొక్కలు నాటే కార్యక్రమానికి ఇంఛార్జి గా ఉన్న బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ మాట్లాడుతూ ప్రధానమంత్రి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. బిజెపి శ్రేణులు తో పాటు విద్యార్థులు,స్వచ్ఛంద సంస్థలు సహకారం తో వేలాది మొక్కలు నాటుతూన్నామన్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఆందోళన కలిగిస్తున్నాయని అందువల్ల ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపు ఇచ్చారు.. ఈకార్యక్రమంలో గవర్నర్పర్ పేట మండల అధ్యక్షులు శ్రీనివాస్ ,రాష్ట్ర లీగల్ సెల్ ప్రముఖ మల్లికార్జున మూర్తి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ నుంచి మినహాయించాలి!

ఏపీ బ్యూరో ప్రధాన ప్రతినిధి, సూర్య : రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఔట్ సోర్సింగ్ కింద పనిచేయుచున్న సుమారు 1143 మంది ఉపాధ్యాయులను వెంటనే పర్మినెంట్చేయాలని వైయస్సార్ టి యు సి, ప్రధాన కార్యదర్శి కె. వి రమణ (అనంతపురం జిల్లా) డిమాండ్ చేశారు. ఈ పోస్టులను ప్రస్తుతం నిర్వహిస్తున్న డీఎస్సీ నుంచి మినహాయించాలన్నారు. .15సంవత్సరముల క్రితం అప్పటి టిడిపి ప్రభుత్వం వీరిని ఔట్సోర్సింగ్ కింద ఎంపిక చేసింది. ఆనాటి నుండి కనీస వేతనాలకు నోచుకోకుండా పనిచేస్తున్నారు. తిరిగి 2016లో టిడిపి ప్రభుత్వమే నిర్వహించిన హాస్టల్ కన్వర్ట్ రెసిడెన్షియల్ స్కూల్ ఎగ్జామ్ లో మెరిట్ సాధించి, జాయింట్ కలెక్టర్ల వద్ద ఇచ్చిన డెమోలు, సర్టిఫికెట్ వెరిఫికేషన్ద్వారాచట్టబద్ధంగా నియమితులయ్యారు.వీరికి ఉపాధ్యాయులకు ఉండాల్సిన విద్యార్హతలు అన్ని ఉన్నాయి. అయినా నేడు అదే టిడిపి ప్రభుత్వం నిర్వహిస్తున్న డీఎస్సీలో అంతర్భాగంగా ఈ పోస్టులన్నీ కూడా కలిపి నిర్వహించడం అన్యాయమని చెప్పారు. ప్రభుత్వం ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## జన సేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పొలిటకల్ కార్యదర్శి. హరి ప్రసాద్‌కీ ఎమ్మెల్సీ



ఏలూరుకు చెందిన హరి ప్రసాద్ గారు డిగ్రీ వరకు అక్కడే చదివారు.. విజయ వాడ సిద్ధార్థ న్యాయ కళాశాలలో బి. ఎల్. పూర్తి చేశారు. లా చదివినప్పటికీ జర్న లిజం లో కొనసాగారు. ఆయనకు ప్రింట్%ఎ% ఎల క్ట్రానిక్ రంగంలో విశేషా నుభవం ఉంది. సుమారు పాతికేళ్లపాటు మీడియా రంగంలో ఉన్నత స్థానాల్లో పనిచేశారు.

తెలంగాణ ప్రభుత్వం
పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, పిఆర్ డివిజన్, నారాయణ్‌పేట్
టెండరు ప్రకటన
టెండరు నోటీసు నెం. TO.01/NRPT/2024-25
తేది: 29-06-2024
పనుల సంఖ్య (03). పనుల పేరు: నారాయణపేట జిల్లా నారాయణపేట (మండలం) (02) మరియు మద్దూరు (మండలం) పనులు (01). మొత్తం అంచనా వ్యయం రూ. 26.50 లక్షలు చిట్ టెండర్ నోటీసు ప్రారంభ తేదీ 09.07.2024 ముగింపు తేదీ 11.07.2024.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పిఆర్ డివిజన్, నారాయణ్‌పేట్
DIPR.RO.No.209-DP/CL/Advt/1/2024-25, Dt : 02-07-2024

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
కుత్బుల్లాపూర్ సర్కిల్-25
నిట్ నెం.05/DB/EE/Quthbullapur Circle/GHMC/2024-25, తేది: 01-07-2024
పని పేరు: దేవాలయాల వద్ద పిండిచేసిన రాతి ధూళి మరియు కంకర అందించడం. అంచనా వ్యయం రూ. లక్షలలో : 3.15 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 03-07-2024 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 06-07-2024 మ॥ 3.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్: 9701365503, హెడ్ డ్రాఫ్ట్‌మెన్: సెల్ నెం. 7331186855. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్ మెంట్ అనగా www.tender. telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కుత్బుల్లాపూర్ సర్కిల్-25, GHMC
DIPR.RO.No.1384-PP/CL/Advt/1/2024-25 , Dt: 02-07-2024

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
నిట్ నెం.07/GHMC/MPT/EE/2024-25 తేది: 01-07-2024
పని పేరు: బోనాల పనులు. అంచనా వ్యయం : 6.30 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 03-07-2024 ఉ॥ 10.30 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం: 06-07-2024ఉ॥ 10.30 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ పి. సత్య నారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, మూసాపేట్ సర్కిల్- 23, సెల్ నెం. 9989930362. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మూసాపేట్ డివిజన్ - 23, GHMC
DIPR.RO.No.1395-PP/CL/Advt/1/2024-25 , Dt: 02-07-2024

AN INVESTOR EDUCATION AND AWARENESS INITIATIVE
Do join us to learn more about Mutual Funds.
Date and Venue:
Friday, 5th July 2024; 6:00 p.m. onwards.
at The Plaza Hotel, Begumpet, Hyderabad - 500 016, Telangana.
For registration, please contact: Shubhadeep Kanjilal, Mobile: 92305 30003.
Registration is compulsory.
The registration time will be from 9:30 am to 5:00 pm.
No walk-ins will be allowed.
Azadi Ka Amrit Mahotsav
HDFC MUTUAL FUND BHAROSA APNO KA
An Investor Education and Awareness Initiative
Visit https://www.hdfcfund.com/information/key-know-how to know more about the process to complete a one-time Know Your Customer (KYC) requirement to invest in Mutual Funds. Investors should only deal with registered Mutual Funds, details of which can be verified on the SEBI website (www.sebi.gov.in/intermediaries.html). For any queries, complaints & grievance redressal, investors may reach out to the AMCs and / or Investor Relations Officers. Additionally, investors may also lodge complaints directly with the AMCs, if they are unsatisfied with the resolutions given by AMCs they may raise complaint through the SCORES portal on https://scores.gov.in. SCORES portal facilitates investors to lodge complaint online with SEBI and subsequently view its status. In case the investor is not satisfied with the resolution of the complaints raised directly with the AMCs or through the SCORES portal, they may file any complaint on the Smart ODR on https://smartodr.in/login.
Mutual Fund investments are subject to market risks, read all scheme related documents carefully.

## విద్యార్థిని మృతిపై నిజాలు నిగ్గుతేల్చాలి

అమరావతి: విజయవాడ అజిత్ సింగ్ నగర్ లూనా సెంటర్ లోని మదర్సా విద్యార్థిని కరిష్మా (17) అనుమానాస్పద స్థితి మృతిపై రాష్ట్ర మహిళా కమిషన్ ఆరా తీసింది. ఆమె పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా కరిష్మా మృతిపై వినిపిస్తున్న అనుమా నాలు, తల్లిదండ్రుల ఆవేదనపై కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి గజ్జల వెంకట లక్ష్మి తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనను మహిళా కమిషన్ సూమోటోగా స్వీకరించినట్లు చైర్ పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి సోమవారం ఓ ప్రకటనలో తెలియచేశారు. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం అంగలూరుకు చెందిన కరిష్మా ఏడో తరగతి పూర్తి చేసింది. మూడేళ్ల అరబిక్ కోర్సు చదివేందుకు ఏడాది కిందట మదర్సాలో చేరింది. బాలికకు అనారోగ్యంగా ఉందంటూ మదర్సా నిర్వాహకులు తల్లిదండ్రులకు ఫోన్ చేసి వారు వచ్చేలోగానే విజయవాడ ప్రభుత్వా సుపత్రికి తరలించారు. ఈ మేరకు కుటుంబసభ్యులకు, పోలీసులకు తెలియజేశారు. కరిష్మా మృతిపై అనుమానాలున్నాయని, తమకు న్యాయం చేసే వరకూ మృతదేహాన్ని తీసుకెళ్లేది లేదని మదర్సా వద్దకు వచ్చి తల్లిదండ్రులు, బంధువులు ఆందోళన చేపట్టారు. మదర్సా నిర్వాహకుల వల్లే మృతి చెందిందంటూ కన్నీరుమున్నీరవడం.. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే బాలిక శరీరం పైన గాయాలు కనిపిస్తున్నాయని..మృతి చెందాకే తమ కూతురిని మదర్సా నిర్వాహకులు ఆస్పత్రికి తేవడం వెనుక కారణాలేంటని ప్రశించడంపై మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణించింది. ఈ కేసును సున్నితమైన అంశంగా భావించి లోతైన విచారణ చేయించాలని రాష్ట్ర డీజీపీకి లేఖను రాసింది. ఘటనపై ఇప్పటి వరకు జరిగిన ప్రాథమిక నివేదికను పంపాల్సిందిగా విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ ను కోరుతూ గజ్జల వెంకట లక్ష్మి లేఖను పంపారు. పోలీసు శాఖ సమర్థవంతంగా దర్యాప్తు జరిపి బాధితురాలి తల్లిదండ్రుల అనుమానాలను నివృత్తి చేయాలని గజ్జల వెంకట లక్ష్మి లేఖలో ఆదేశించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని రాష్ట్ర మహిళా కమిషన్ ప్రభుత్వాన్ని కోరింది. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం కోటవూరుట్ల చెందిన ఇద్దరు మహిళలను స్థానిక ఓ రాజకీయ పార్టీ నేతలు దాడి చేసి వివస్త్రలను చేసిన ఘటనపై మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి గజ్జల వెంకట లక్ష్మి సీరియస్ అయ్యారు.

# గిరిజన కాఫీ సొసైటీ ఏర్పాటు చేయాలి

● జీవో నంబర్ 3ను పునరుద్ధరించాలి
● రాష్ట్రపతి ముర్మును కోరిన అరకు ఎంపీ తనుజారాణి



పార్వతీపురం జులై 2 మేజర్ న్యూస్.. అరుకు కాఫీకి అంతర్జాతీయ మార్కెట్లో మంచి గుర్తింపుతో పాటు డిమాండ్ ఉన్నదని అయితే పండించిన రైతులకు మాత్రం గిట్టుబాటు ధర లభించక ఆర్థికంగా నష్టపోతున్నారని గిరిజన కాఫీ సొసైటీ ఏర్పాటు చేయించి అందులో గిరిజన రైతులే భాగస్వామ్యం అయ్యేటట్లు ప్రభుత్వం చర్యలు చేపడితే మంచి ఫలితాలు రావడంతో పాటు పండించిన గిరిజన రైతాంగానికి గిట్టుబాటు ధర లభించి ఆర్థికంగా లబ్ధి పొందుతారని అరకు ఎంపీ గుమ్మ తనుజారణి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను వినతించారు. మంగళవారం ఎంపీ తనుజారాణి దంపతులు మర్యాదపూర్వకంగా రాష్ట్రపతిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంటు పరిధిలోని పలు అంశాలపై రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గానికి ప్రయత్నం చేశారు. అందులో భాగంగా గిరిజనుల సంక్షేమానికి అభ్యున్నతికి ఎంతగానో ఉపయోగపడే జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలని ఒకవేళ అవకాశం లేకపోతే ప్రత్యామ్నాయ మార్గాలను కేంద్ర ప్రభుత్వం అన్వేషించే విధంగా సూచించాలని రాష్ట్రపతిని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన రాష్ట్రపతి సంబంధిత శాఖలకు చెందిన మంత్రి వర్గానికి వ్యక్తిగతంగా కలిసి వినతించాలని తన నుండి కూడా ఆ దిశగా ఆదేశాలు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. చిన్న వయసులోనే మంచి అవకాశాన్ని జేజికించుకున్న ఎంపి ప్రజాసేవ పట్ల గిరిజనుల సమస్యల పట్ల స్పందిస్తున్న తీరుకు ప్రశంసించుతూ ప్రజాసేవకు నిబద్ధత నిక్కచ్చితత్వం తో ముందుకు పోవాలని సూచించారు. ఆమెతోపాటు ఆమె భర్త శెట్టి వినయ్ లు ఉన్నారు.

# విలువలతో కూడిన విద్యతోనే విద్యార్థుల సమగ్రాభివృద్ధి

● వసతి గృహాల విద్యార్థులను ఉజ్వల కెరీర్ దిశగా నడిపించాలి
● ప్రత్యేక సహ పాఠ్య కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం అమలుచేయాలి
● అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందేలా చూడటంతో పాటు భవిష్యత్తులో ఉన్నత కెరీర్‌ను సొంతం చేసుకునే దిశగా వారిని నడిపించాలని.. ఇందుకు షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక సహపాఠ్య కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సృజన.. కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో బీసీ, ఎస్సీ, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాస్థాయిలో ఈ శాఖల కార్యకలాపాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల్లో పూర్తిస్థాయిలో ప్రవేశాలు జరిగేలా చూసి... నాణ్యమైన విద్యతో పాటు భవిష్యత్తు జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు దోహదం చేసే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని.. ఇందుకు ఆయా విభాగాల్లో నిపుణులను ఆహ్వానించాలని సూచించారు. ప్రతి విద్యార్థిపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, విలువలతో బయటకు వచ్చినప్పుడే వసతి గృహాల లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. సైకలాజికల్ కౌన్సెలింగ్, మోటివేషనల్ క్లాసులు వంటివి నిర్వహించాలన్నారు. సబ్జెక్టు నిపుణులు, ట్యూటర్లతో ప్రత్యేక శిక్షణ ఇప్పించడం, విద్యార్థులు ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారో ఆయా అంశాలపై పట్టు సాధించేలా చూడాలన్నారు. అకడమిక్, నాన్ అకడమిక్ పరంగా అవసరమైన అంశాలకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇ.కిరణ్మయి, సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ అధికారి జె.సునీత, మైనారిటీ సంక్షేమ అధికారి షంషున్నీసా బేగం, బీసీ కార్పొరేషన్ ఈడీ కె.శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష**

జిల్లా కలెక్టర్ సృజన... జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ కార్యకలాపాలపైనా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాల అమలు పురోగతిపై చర్చించారు. ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వనరులను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ ప్రజలకు ఆరోగ్య సేవలందించాలన్నారు. గర్భిణీలకు సంబంధించి మొదటి త్రైమాసికంలో 100 శాతం నమోదు తప్పనిసరని.. ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల్లో గర్భిణీలకు అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు కాన్పులు జరిగేలా ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఆరోగ్య కేంద్రం పనిచేయాలని.. జిల్లాలో మాతా, శిశు మరణాల నివారణకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషిచేయాలని కలెక్టర్ సృజన ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరరావు, డీసీహెచ్‌ఎస్ డా. బీసీకే నాయక్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. జె.సుమన్, డీఎల్ఏటీవో డా. జె.ఉషారాణి, డీఐవో డా. అమృత తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

editpage@suryaa.com

*దాదాపు 17 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత సౌతాఫ్రికా తో జరిగిన టీ - 20 వరల్డ్ కప్ మ్యాచ్ లో టీం ఇండియా అత్య ద్భుత అసాధారణ విజయం సాధించడానికి ప్రధాన కారణ భూతుడు ఒకే ఒక్కడు సూర్య కుమార్ యాదవ్.ఒకానొక దశలో సౌతాఫ్రికా జట్టు తన చేతిలో ఆరు వికెట్లు పెట్టుకొని కేవలం 30 బంతుల్లో 30 పరుగులు చేయాల్సిన దశలో, అందరూ కూడా సౌతాఫ్రికా జట్టుకే విజయం వరిస్తుంది అని భావించిన తరుణం.అయితే అసలు కథ ఇక్కడే ప్రారంభం అయ్యింది, ఓ గొప్ప మాయజాలం ఇక్కడే సంభవించింది అదెలాగంటే హార్దిక్ పాండ్యా బౌలింగ్ లో సౌతాఫ్రికా ప్రధాన బ్యాట్స్ మ్యాన్ డేవిడ్ మిల్లర్ బలంగా కొట్టిన,బాదిన ఆ బంతిని*

## గుర్తించబడని ఎగిరే వస్తువులపై ఆసక్తి

*బౌండరీ లైన్ దగ్గర నమ్మశక్యం కానీ రీతిలో అందరూ సెభాష్ అనుకునేలా డాషింగ్ బ్యాట్స్ మ్యాన్, స్కై గా ముద్దుగా అభిమానులచే పిలువబడే ఈ సూర్య కుమార్ యాదవ్ పట్టిన ఆ క్యాచ్ ఓ నభుతో న భవిష్యత్ అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు.ఎందుకంటే ఆ అనితర సాధ్యమైన క్యాచే టీం ఇండియా ను గెలుపు తీరాలకు చేర్చింది. అయితే అల్ రౌండర్ పాండ్యా అత్యంత వివేకంతో, తన అనుభవాన్ని అంతా రంగరించి, తన బౌలింగ్ లో వైవిద్యా న్ని చూపించి మరీ సంధించిన ఆ బంతి కూడా టీం ఇండియా విజయాన్ని నల్లేరు మీద నడకే చేసింది అనడంలో ఎలాంటి అవాస్తవానికి తావు లేదు. ఇంకా చెప్పుకుంటూ పోతే హర్యానా హరికేన్ గా అభిమానులు అంతా ముద్దుగా పిలుచుకునే మాజీ భారత జట్టు కెప్టెన్ కపిల్ దేవ్ ఎలాగైతే 1983 వరల్డ్ కప్ ఫైనల్లో మీడియం ఫేసర్ మదన్ లాల్ బౌలింగ్ లో దిగ్గజ, లెజెండ్ ఆటగాడు వివియన్ రిచర్డ్స్ బలంగా బాదిన ఆ బంతిని మన అల్ రౌండర్ కపిల్ దేవ్ అత్యద్భుతమైన రీతిలో 20 అడుగులు వెనుకకు పరిగెడుతూ, ఔరా ఏమి మాయ అని అందరూ అనుకునేలా ఆ క్యాచ్ అందుకోవడంతో అదే ఫైనల్ మ్యాచ్ విజయానికి బంగారు బాట వేయడమే కాదు, తన సార థ్యంలోని కపిల్ డేర్ డెవిల్స్ జట్టుకు విశ్వ కప్ అందించడంలో కూడా ఆ క్యాచే ఒక గొప్ప కీలక పాత్ర పోషించింది.సరిగ్గా ఆ రీతిలోనే ఈ సారి 90 డిగ్రీస్ షాట్స్ కొట్టడంలో నిష్ణాతుడు అయిన సూర్య కుమార్ యాదవ్ తన సూర్య, వీర ప్రతాపం చూపుతూ పట్టిన ఆ అనితర సాధ్యమైనా, అమోఘమైన క్యాచే రోహిత్ శర్మ సారథ్యంలోని టీం ఇండియా జగజ్జేత గా ఆవిర్భ వించడానికి, ఓ మరపురాని, చిరస్మరణీయ, చరిత్రలో నే గుర్తిం చుకొదగ్గ అపూర్వ విజయం టీం ఇండియా ఖాతాలో పడిపోవ డానికి కారణభూతమైంది అనే మాట సత్య దూరం కాదు.*

*ఏదిఏమైన టీం ఇండియా డాషింగ్ బ్యాట్స్ మ్యాన్ సూర్య కుమా ర్ యాదవ్ పట్టిన ఆ క్యాచే టీం ఇండియా తల వ్రాతను ఒక్కసారిగా మార్చివేసి ఈ రోజు ఈ 2024 టీ - 20 విశ్వ కప్ ను కైవసం చేసుకొని అటు కోట్లాది మంది అశేష భారత క్రికెట్ అభిమానుల ముందు చాలా సగర్వంగా రోహిత్ సేన తల ఎత్తుకునేలా చేయడమే కాదు, యావత్ భారత జాతే హర్షాతిరేకాలతో ఉప్పొంగిపోయేలా చేసింది అనే మాట అక్షర సత్యం.ఏమైనా అప్పట్లో మాజీ భారత జట్టు కెప్టెన్ కపిల్ దేవ్ అల్ రౌండర్ గా అటు బౌలింగ్ లో, ఇటు బ్యాటింగ్ లో ఎలాంటి అసాధారణ ప్రతిభ కనబరిచి టీం ఇండియా కు చెప్పుకోదగ్గ విజయాలు అందించాడో సరిగ్గా అలాంటి ప్రతిభే ప్రస్తుత టీం ఇండియా అల్ రౌండర్ హార్దిక్ పాండ్యా కు ఉంది అనడంలో ఎలాంటి సందేహనికి తావు లేదు. హ్యాట్సాఫ్ టూ సూర్యకుమార్ హార్దిక్ పాండ్యా!జయ జయహెూ టీం ఇండియా, మేరా భారత్ మహాన్!! జై భారత్!*

# అన్నింటిపైనా సమీక్ష అవసరం

● నేటికి ప్రజల ముందుకు పాలన తీసుకెళ్తున్న ఎన్టీ ఆర్ మండల వ్యవస్థ ● ఐటీ రంగం విస్తరించే సమయంలలో అందిపుచ్చుకున్న చంద్రబాబు ● ఆరోగ్యశ్రీతో సహా పలు సంక్షేమాలకు వైఎస్ ఆద్యుడు ● సచివాలయ వ్యవస్థతో కొత్త పాలనకు జగన్ శ్రీకారం ● కాలానుగుణంగా మార్పులు అవసరం- వాటిపై పునశ్చరణా అవసరం

-హేమచందర్ కొలిపాక
94400 21108

ప్రతి రాజకీయ నాయకుడు పాలనలో తనదైన ముద్ర వేయాలనుకుంటాడు. భవిష్యత్తులో కూడా తనను ప్రజలు గుర్తుంచుకోవాలని కోరుకుంటాడు. రెండు రూపాయల కిలో బియ్యం పథకంతో ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీ రామారావు పాలనా వ్యవస్థలో చేసిన మార్పు మండల వ్యవస్థ. చంద్రబాబు హయాం లో పాలనలో చేసిన మార్పులు ప్రజలకు చేరువ చేసాయి. కాలనుగుణంగా వచ్చే మార్పులను స్వాగతిస్తూ తనదైన ముద్ర వేయడంలో చంద్రబాబు సిద్ధహస్తుడు. దేశ వ్యాప్తంగా ఐటీ రంగం విస్తరించే సమయాన్ని అందిపుచ్చుకున్నారనడానికి సైబరా బాద్ ఉదాహరణ. ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం ప్రజలకు అందించడంలో వైఎస్ రాజశేఖరరెడ్డి వేసినఅడుగులనుతర్వాత పాలకులుఎవరైనా కొనసాగిం చాల్సిం దే. నాడు డాక్టర్ వైఎస్ శ్రీకారం చుట్టిన ఆరోగ్యశ్రీ పథకం పేరు మారుతోంది తప్ప నిర పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చింది. ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా పేద, మధ్యతరగతి పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం వైఎస్ కల్పించారు. వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ ప్రారంభించిన గ్రామ/వార్డు సచివాలయాలు ప్రజలకు పాలనను చేరువ చేసాయి. ఎవరు ఏ పథకాన్ని ప్రారంభించినా, తర్వాత పాలకులు అవసరానుగుణమైన మార్పు లు చేయాలి. అప్పుడే ఆ పథకాలు, కార్యక్రమాలు మరింత మెరుగుగా ప్రజలకు ఉపయోగపడతాయి. ప్రస్తుతం జగన్ ప్రభుత్వం అమలు చేసిన సచివాలయాలు, వలంటీరు వ్యవస్థలను చంద్రబాబు రద్దుచేస్తారన్న ఊహాగానాలు సాగుతున్న నేపథ్యంలో వాటి అవసరంపై ఓ పరిశీలన.

**గ్రామ సచివాలయాలు**

మండల వ్యవస్థ తర్వాత పాలనలో అతి పెద్దమార్పు గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ. జగన్ ప్రభుత్వంలో రూపొందిన ఈ వ్యవస్థలో ప్రతి సచివాలయంలో పది నుంచి పన్నెండు మంది వరకు ఉద్యోగులు ఉన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏపీపీఎస్సీ ద్వారా సుమారు రెండున్నర లక్షల ఉద్యోగాలను సచివాలయ వ్యవస్థ ద్వారా భర్తీ చేసారు. ఇంత భారీ స్థాయిలో, ఏ విధమైన సిఫార్సులు లేకుండా ఒకేసారి నియామకాలు జరపడం దేశచరిత్రలోనే రికార్డుగా చెప్పుకోవాలి. గ్రామ సచివాలయాల్లో పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వీఆర్వో, వెల్ఫేర్ అసిస్టెంట్, అగ్రికల్చర్/హార్టీకల్చర్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్ (జూనియర్ లైన్మన్), ఇంజినీరింగ్ అసిస్టెంట్, వెటర్నరీ అసిస్టెంట్, ఏఎన్ఎం (హెల్త్ సెక్రటరీ), ఉమన్ పొటెక్షన్ (మహిళా పోలీసు), సర్వేయరు ఉంటారు. అదే అర్బన్ ప్రాంతాల్లో అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ/వార్డు సెక్రటరీ, వీఆర్వో, ఎడ్యుకేషన్ అసిస్టెంట్, వెల్ఫేర్ సెక్రటరీ, ఎమినిటీస్ సెక్రటరీ (రోడ్లు, కాలువలు), ప్లానింగ్ సెక్రటరీ. ఉమన్ పొటెక్షన్, శానిటేషన్ సెక్రటరీ, ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారు.

**సచివాలయాలు ఏం చేయాలి.**

గతంలో క్యాస్ట్, ఇన్కం తదితర సర్టిఫికెట్లతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని ఉన్నా మండల కేంద్రం వెళ్లాలి. ప్రస్తుతం ఎమ్మార్వో వంటి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేయాల్సిన అవసరం లేకుండా గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేస్తేసరిపోతుంది. ప్రతి 2 వేల మందికి ఒక సచివాలయం చొప్పున ఏర్పాటు చేసారు. గ్రామసచివాలయం ప్రజలకు చేరువగా ఉన్నా, జనాభా ప్రాతిపదికన కొన్ని గ్రామాల్లో మూడు నాలుగు సచివాలయాలున్నా, అందులో అన్ని పోస్టులూ ఉన్నాయి. కొన్ని సచివాలయాల్లో కొన్ని పోస్టుల్లో నియామకం జరగలేదు. అగ్రికల్చర్ అసిస్టెంట్, హార్టీకల్చర్ అసిస్టెంట్లలో ఒక్కరు మాత్రమే ఉంటారు. ఈ పోస్టులన్నీ ఏదో ఒక ప్రభుత్వ శాఖకు సంబంధించినవే. ప్రభుత్వ శాఖల సిబ్బంది ఉండగా, ప్రత్యేకం ఇక్కడ వారి అవసరం ఉండదు. ఉదాహరణకు ఇంజినీరింగ్ అసిస్టెంట్. గ్రామాల్లో నిత్యం కొత్త నిర్మాణాలు జరిగే అవకాశాలు లేదు. కట్టడాల అనుమతికి పంచాయతీ అనుమతి అవసరం.దీంతో అక్రమ కట్టడాల గురించి సెక్రటరీకి అవగాహన ఉంటుంది. ప్రస్తుతం సచివాలయాలకు బదులు పంచాయతీ కార్యాలయాలను కొనసాగిస్తూ, గతంలో ఉన్న పంచాయతీ కార్యదర్శి, వీఆర్వోతో పాటు డిజిటల్ అసిస్టెంట్, మరొకరిని కొనసాగిస్తే సరిపోతుంది. మిగిలిన ఉద్యోగులను సంబంధిత శాఖలకు పంపించేయాలి. మహిళా పోలీసుల నియామకం పోలీసు శాఖ నిబంధనల మేరకు జరగలేదన్న ఆరోపణల నేపథ్యంలో వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆ శాఖకు పంపించాలి. ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి గతంలో ఉన్న 'మీ%-%సేవ'కు గ్రామ సచివాలయాలకు తేడా కనిపించడం లేదు. మీ సేవలో అవసరమైన సర్టిఫికెట్లతో సంబంధిత కార్యాలయానికి పంపించాలి. సచివాలయంలోనూ అదే పరిస్థితి. క్యాస్ట్, ఇన్కం సర్టిఫికెట్లను ఎమ్మార్వో కాకుండా, పంచాయతీ స్థాయిలో వీఆర్వో ఇచ్చే అవకాశం కల్పించాలి. అప్పుడు ప్రజలకు సత్వర సేవలందుతాయి. సచివాలయ భవనాలను ప్రజావసరాల కోసం వినియోగించాలి. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను సింగిల్ అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ (ఒకే అధికారి నియంత్రణ)లో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు ఇటీవల గ్రామ వార్డు సచివాలయాల శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామిని కలిసి విజ్ఞప్తి చేసారు.

**వలంటీర్లు అవసరమా?**

వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన వలంటీర్ల నియామకంపై పలు విమర్శలు ఉన్నాయి. వారిని మానవ అక్రమ రవాణాదారులుగా పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు ఎన్నికల ముందు వారి ద్వారా పింఛన్లు పంపిణీ చేయకూడదని విపక్షాలు ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసాయి. ఆ ఫిర్యాదు నేపథ్యంలోనే వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ నిలిపివేశారు. ఎన్నికల ముందు పలువురు వలంటీర్లు వైసీపీ ప్రభుత్వానికి అనుకూలంగా రాజీనామా చేసారు. స్థానిక వైసీపీ నాయకుల ఒత్తిళ్లతోనే వారు రాజీనామా చేశారన్న విమర్శలు నాడు వచ్చాయి. ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీరు చొప్పున రాష్ట్రంలో సమారు 2.50 లక్షల మందిని ప్రభుత్వం నియమించింది. వైసీపీ ప్రభుత్వం వస్తుందని వారిని తిరిగి నియమిస్తారని కొన్ని చోట్ల, తామే తొలగిస్తామని మరికొన్ని చోట్ల, బెదిరింపులతో రాజీనామాలు చేసిన వాలంటీర్లు టీడీపీ ప్రభుత్వం ఏర్పడడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వైసీపీ నేతల ఒత్తిళ్లతో రాజీనామా చేశామని తమను కొనసాగించాలని కోరుతూ టీడీపీ నేతలు, ఎమ్మెల్యేలు, మంత్రుల చుట్టూ వలంటీర్లు తిరుగుతున్నారు. ఎవరు బలవంతం వల్ల రాజీనామా చేశారో, వారిపై ఫిర్యాదు చేసి వచ్చి కలిస్తే ఆలోచిస్తానని శ్రీకాకుళం జిల్లాకు చెందిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేసారు. వలంటీర్ల అంశంపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని, వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు చెప్పారు. వలంటీర్లను వ్యవస్థను కొనసాగిస్తామని, వారి వేతనం రూ.10 వేలకు పెంచుతానని టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల ముందు ప్రకటించారు. వాలంటీర్ల నియామకాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసారు. న్యాయస్థానానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సమాధానాన్ని బట్టి వలంటీర్లను బాబు ప్రభుత్వం కొనసాగిస్తుందా లేదా అన్నది స్పష్టమవుతుంది. ఎన్నిలక ముందు సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేసినట్లు, జుల్కె 1న టీడీపీ నాయకులతో కలిసి సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు అందజేసారు. పలు చోట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా పింఛన్లను పంపిణీ చేసారు. వృద్ధులు, బయట తిరగలేని వికలాంగులకు తప్ప ఇతరులకు ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేయాల్సిన అవసరం లేదు. ఈ నేపథ్యంలో కేవలం పింఛన్ల పంపిణీకి వలంటీర్లు అవసరం లేదు. సచివాలయ సిబ్బంది సరిపోతారు.

**ఎండీయూ కొనసాగింపు?**

జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన విధానాల్లో మరో కీలకమైనది ఎండీయూ వాహనాల ద్వారా ఇళ్లవద్దకు రేషన్ పంపిణీ. గతంలో రేషన్ డీలర్ల వద్ద లబ్ధిదారులు బియ్యం, ఇతర సరుకులు కొనుగోలు చేసేవారు. ఎండీయూ వ్యవస్థను కొనసాగిస్తారా రద్దు చేస్తారా అనే అనుమానాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని మార్పులతో కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు సరుకులు అందించేందుకు రాష్ట్రంలో రూ.539 కోట్లతో 9 వేలకు పైగా వాహనాలను ప్రభుత్వం కొనుగోలు చేసింది. 60 శాతం రాయితీపై వీటిని నిరుద్యోగ యువతకు అందజేసారు. ఈ వాహనాలకు బీమా సొమ్ము ప్రభుత్వం చెల్లిస్తామని చెప్పి మొండి చేయి చూపుతోందని గతంలో ఆ సంఘ నాయకులు ఆరోపించారు. ఎండీయూ ఆపరేటర్లకు, డీలర్లకు మధ్య విభేదాలున్నాయి. ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ కూడా వాలంటీర్ల ఆధ్వర్యంలో జరుగుతుంది. ఎండీయూ వ్యవస్థపై పలు అనుమానాలు రేకెత్తుతున్న నేపథ్యంలో ఇటీవల గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని ఎండీయూ ఆపరేటర్ల సంఘ నాయకులు కలిశారు. గిరిజన ప్రాంతాల్లో రేషన్ దుకాణాల్లోనే సరుకుల పంపిణీ ఉంటుందని, మరో 960 రేషన్ షాపులను పునరుద్ధరిస్తామని మంత్రి సంధ్యారాణి చెప్పారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా వలంటీర్ల విషయంలో చెప్పినట్టు కాకుండా, సానుకూలంగా స్పందిస్తున్నారు. దీంతో ఎండీయూ వ్యవస్థ కొన్ని మార్పులతో కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.రైతుబజారు, మీ సేవ కేంద్రాలతో ప్రజలకు మెరుగైన సేవలందించి మార్పు తీసుకు వచ్చిన టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గత ప్రభుత్వంలో అమలు చేసిన కీలకమైన వాటిని సమీక్షించి, అవసరమైన మార్పులు చేసి తనదైన శైలిలో కొనసాగిస్తారని ఆశిద్దాం!



# దేశానికే ఆదర్శ సంక్షేమ పధకం ఎన్టీఆర్ భరోసా!

● రాష్ట్ర వ్యాప్తంగా 65,18,496 లక్షల మందికి సామాజిక పించన్లు ● వృద్ధుడికి పెద్దకొడుకుగా,వితంతువుకి తోబుట్టువుగా ఉంటానని బాబు హామీ ● అధికారంలోకి వచ్చిన 20 రోజుల లోపే పెన్షన్లు పంపిణీకి శ్రీకారం ● ప్రతిసారీ తెలుగుదేశం ప్రభుత్వంలో పెన్షన్ పెంపు ● బయోమెట్రిక్ విధానం,ఐరిస్ యంత్రాల సహాయంతో ఫించన్ల పంపిణీ

నీరుకొండ ప్రసాద్
9849625610

అభాగ్యులకు ఆర్థికదన్ను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే సియం చంద్రాబు మహోన్నత ఆశయం. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా ప్రతి పేద కుటుంబం సురక్షితమైన, గౌరవప్రదమైన జీవితం గడుపుతూ వారికి భవిష్యత్ పై భరోసా కల్పించడమే ఈ పథకం లక్ష్యం.దేశంలో ఇంత పెద్దమొత్తంలో,ఇంత పెద్ద సంఖ్యలో సామాజిక భద్రత ఫించన్లు రాష్ట్ర వ్యాప్తంగా 65,18,496 లక్షల మందికి అందించి ఆదుకునేందుకు సిద్ధపడింది ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం ప్రభుత్వం ఒక్కటే. ఇటువంటి సామాజిక భద్రత పథకం తీసుకు వచ్చి బడుగుల జీవితాలకు ఎంతో స్వాంతన కలిగించడం చరిత్రాత్మకం. దేశంలో ఏ రాష్ట్రంలో ఇన్ని రకాల ఫించన్లు ఇస్తున్నట్లు ఎవరికీ తెలియదు. పేదరికాన్ని తగ్గించడానికి ఇది ఎంతో దోహదపడనుంది. రాష్ట్రంలో ప్రతి వృద్ధుడికి పెద్దకొడుకుగా,ప్రతి వితంతువుకి తోబుట్టువుగాఉంటానని హామీ ఇచ్చిన సిఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం మాట నిలిపుకొన్నారు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా ప్రతినెలా 1-2వ తేదీ లోనే అర్హులైన వారందరి ఇంటికి పింఛను పంపిణి పంపించ సున్నారు. భారతదేశంలోనే అతిపెద్ద సామాజిక భద్రతా పథకంగా నిలవనున్నది ఎన్టీఆర్ భరోసా పథకం.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా రూ.3 వేలుగా ఉన్న పింఛన్ను రూ.4 వేలుకు పెంచ డంతో పాటు దానిని ఏప్రిల్ నుంచే అమలు చేస్తామని చెప్పారు.పింఛన్ల పెంపు మొత్తం రూ.3 వేల నుంచి రూ.4లకు పెంచి, పెంచిన పింఛన్లను జుల్కె 1 నుంచి ఇంటి వద్దే అందజేయాలని నిర్ణయించడం అభినందనీయం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత మూడు నెలలకు కలిపి జులై 1వ తేదీనే ఒక్కొక్క పింఛను దారుకు రూ.7వేల పింఛను అందించారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా ఒక్కసామాజిక పింఛన్ల కోసమే ప్రతి ఏటా రూ.34,000 వేల కోట్లకు పైగా ఖర్చు చేయనున్నారు. ఏడాదికి రూ.34,000 కోట్లు,ఐదేళ్లకు దాదాపు అంటే రూ. లక్షా 70 వేల కోట్లకు పైగా కేవలం ఫించన్ల కే రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడానికి సిద్ధపడటం నిజంగా సాహసోపేతమే.

దేశంలోనే ఇంత పెద్ద ఎత్తున ఫించన్లకు ఖర్చు చేస్తున్న మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర,కర్నాటక,తమిళనాడు రాష్ట్రాల కన్నా మన రాష్ట్ర ప్రభుత్వం ఫించన్ల కోసం పెద్దఎత్తున ఖర్చు చేస్తున్నది. ఈ ఫించన్ల పంపిణీ ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా అమలు చేసింది ప్రభుత్వం. అర్హులందరికి ఈ పథకం ఫలాలు అందాలన్న దృఢ నిశ్చయంతో నగదును దళారులు స్వాహా చేయకుండా ఉండేందుకు ఆధార్ ను అనుసంధానం చేయించారు. అవకతవకలకు అవకాశం లేకుండా బయోమెట్రిక్ విధానం,ఐరిస్ యంత్రాల సహాయంతో ఫించన్ల పంపిణీ చెయ్యనున్నారు. పేద వర్గాల వారికి ఆర్థిక భరోసా ఏర్పడి వారి చీకటి అధ్యాయానికి ముగింపు పలకనుంది ఎన్టీఆర్ భరోసా పథకం. ఇది ఆదర్శమైనదే కాకుండా అపూర్వమైనది కూడా.జీవన వ్యయం పెరిగిన పరిస్థితుల్లో వృద్ధ తల్లిదండ్రులను వారి పిల్లలు నేడు బాధ్యతగా కాకుండా భారంగా పరిగణిస్తూ వారిని ఇళ్ల నుండి గెంటివేస్తున్న సందర్భాలు మనకు ఎన్నో తారస పడుతున్నాయి. అందుకే వృద్దులను ఉద్దరించడానికి ఉద్భవించిన మహానాయకుడు సిఎం చంద్రబాబునాయుడు. అనేకమంది వృద్దులు నేడు ఎక్కువగా బిపి,షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతుంటారు. అలాంటి వారందరిని ఎన్టీఆర్ భరోసా పథకం ఎంతో ఆదుకుంటుంది. వచ్చిన ఫెన్షన్ ద్వారా మందులు కొనుగోలు చేసుకొని కొందరు ఆయా జబ్బుల నుంచి ఉపశమనం పొందుతున్నారు. ఫలితంగా తమ ఆయుష్షుని పెంచుకునేందుకు అవకాశం ఏర్పడిందని వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే గ్రామీణ ప్రాంతాలకు చెందిన వృద్దులు,వితంతువులు,వికలాంగులు ఈ పథకం ద్వారా పెద్దఎత్తున లబ్ధి పొందుతున్నారు.

గతంలోఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలోఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణి ప్రారంభంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించడం మొదటిసారి. పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించింది రాష్ట్ర ప్రభుత్వం. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టి అధికారంలోకి వచ్చిన 20 రోజుల లోపే పెన్షన్లు పంపిణీకి శ్రీకారం చుట్టడం అభినంద నీయం. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, కళాకారులు, డప్పు కళాకారులు, ట్రాన్స్జెండర్లు వంటి వారికి ఇకపై ప్రతినెలా రూ.4 వేలు పెన్షన్ ఇవ్వనున్నారు. దివ్యాంగులకు రూ.3 వేల నుంచి ఒకేసారి రూ.6 వేలకు, తీవ్ర అనారోగ్యంతో ఉండే వారికి రూ.5 వేల నుంచి రూ.15 వేలకు పెంచారు. ఈ విభాగంలో పెన్షన్ పొందే వారు 24,318 మంది ఉన్నట్లు సమాచారం. పింఛన్ల పెంపువల్ల ప్రభుత్వంపై నెలకు రూ.819 కోట్లు అదనపు భారం పడనుంది. ఒక్క రోజులో రూ.4408 కోట్లు పంపిణీ చేయ్యడం చంద్రబాబు పట్టుదలకు నిదర్శనం. గడచిన మూడు నెలలకు కలిపి పెంచిన ఎరియల్స్ ఇవ్వడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.1,650 కోట్లు అదనపు భారం పడనుంది. గత ప్రభుత్వంలో పింఛన్ల పంపిణీకి నెలకు రూ.1,939 కోట్లు ఖర్చయ్యేది. సియం చంద్రబాబు పేదలకోసం ఒక్క పింఛన్ల కోసమే ప్రతి ఏటా రూ.34 వేల కోట్లకు పైగా ఖర్చు చేయనున్నారు.మూడు నెలల ఎరియల్స్ తో కలిపి ఒకేసారి రూ.7 వేలు పెన్షన్ ఇస్తుండటంతో అవ్వా,తాతల ఆనందానికి అవధులు లేవు. ఒకప్పుడు ఎన్టీఆర్ వృద్దులు,వితంతువులకు పెన్షన్ కి శ్రీకారం చుట్టి రూ 30 తో ప్రారంభమైన సామాజిక పెన్షన్ ఇప్పుడు ఏకంగా రూ.4 వేలకు పెరిగింది. పెన్షన్ పెంపు విషయంలో ప్రతిసారీ తెలుగుదేశం ప్రభుత్వమే ముందుకు వచ్చింది. మొదట్లో ఎన్టీఆర్ రూ.30 తో పెన్షన్ ప్రారంభించారు. తర్వాత చంద్రబాబు దానిని రూ 75 కి పెంచారు.తర్వాత వైఎస్ పింఛను రూ.200 చేశారు.2014 ఎన్నికల ముందు చంద్రబాబు చేసిన 2,800కి.మీల సుదీర్ఘ పాదయాత్రలో అన్ని వర్గాల వారు పడుతున్న బాధలు స్వయంగా చూసి తాను అధికారంలోకి వస్తే అభాగ్యులైన వారందరికి రూ.200 నుంచి రూ.1,000కి పెంచుతామని వికలాంగులకు రూ.500నుండి రూ.1500కి పెంచి వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అన్నమాట ప్రకారం అధికారంలోకి రాగానే 2014లో చంద్రబాబు ఏకంగా ఐదు రెట్లు పెంచి అంటే రూ.1000 లకు పెంచారు. తర్వాత 2019 జనవరి నుండి పెన్షన్ మొత్తాన్ని డబుల్ చేసి రూ .2000 లకు పెంచారు.జగన్ ప్రభుత్వం పింఛను రూ 3000 చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక రూ 1000 పెంచడానికి ఐదేళ్లలో విడతల వారీగా రూ.3 వేలు చేసింది.కానీ ఆర్థిక ఇబ్బంది వున్నా ఖజానా ఖాళీ అయినా సియం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు ఏకంగా రూ 3000 ల నుండి పెంచిన మొత్తాన్నిఒకేసారి రూ.4000 లబ్ధిదారులకు అందించి తన చిత్తశుద్ధి నిరూపించుకొన్నారు

తాను అధికారంలోకి వస్తే అవ్వా ,తాతలకు సామాజిక పెషన్ల మొత్తాన్ని రూ 3000 లకు పెంచుతామని జగన్ రెడ్డి హామీ ఇచ్చారు .తీరా అధికారంలోకి వచ్చాక ఏటా రూ 250 పెంచుతామని మెలిక పెట్టి మాట తప్పారు. రూ.3,000 కు పెంచుతానని జగన్ హామీ ఇచ్చి మాట తప్పడం వల్ల ఒక్కో పెన్షన్ దారుడు రూ 33 వేలు నష్ట పోయారు.పింఛన్ల అర్హత వయసు ను 65 నుంచి 60 సంవత్సరాలకు తగ్గించారు.దీని వల్ల తెలుగుదేశం ప్రభుత్వం అయిదేళ్లలో కొత్తగా ఇచ్చిన పెషన్ల కంటే జగన్ ప్రభుత్వ హయాంలో పెన్షన్లు భారీగా పెరగాలి. కానీ తెలుగుదేశం హయాంలో కొత్తగా 19 లక్షలకు పైగా పెన్షన్లు మంజూరు చేయగా ,జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా పెన్షన్లు 11 లక్షలు కూడా ముంజురు చేయలేదు.పెన్షన్ల అర్హత వయసు ను అయిదేళ్లు తగ్గించినా ఆ మేరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదు.కొర్రీలతో పెన్షన్ల జాబితాల పెద్ద ఎత్తున కోత పెట్టి దాదాపు 6 లక్షల మంది పెన్షన్లు తొలగించి వారికి అవ్వా,తాతలను వంచించారు జగన్ రెడ్డి. దేశంలో ఇంత పెద్దమొత్తంలో,ఇంత పెద్ద సంఖ్యలో సామాజిక భద్రత ఫించన్లు రాష్ట్ర వ్యాప్తంగా 65,18,496 లక్షల మందికి అందించి పేదలను ఆదుకునేందుకు సిద్ధపడిన ఘనత ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం ప్రభుత్వానిదే.





డి జె మోహన రావు
9440485824

# సూడాన్ దేశాన్ని కాటేస్తున్న కరువు

● తినడానికి తిండి దొరకక చెట్ల ఆకులను తింటున్న మనుషులు ● ఆధిపత్య పోరే కరువు కోరల్లో చిక్కడానికి కారణం ● అక్కడి పిల్లల పరిస్థితి ఘోరాతి ఘోరం ● సంఘర్షణలో 15,500 మంది మరణించారన్న అంతర్జాతీయ నివేదికలు

"తినడానికి తిండి దొరకక చెట్ల ఆకులను తింటున్న మనుషులు. తన పిల్లల కడుపు నింపడానికి మురికిని వండిన ఓ తల్లి. " ఇది సినిమాలోని సన్నివేశం కాదు. సూడాన్ దేశంలో ప్రస్తుత వాస్తవ పరిస్థితికి నిదర్శనం.

ఇద్దరు వ్యక్తుల మధ్య ఆధిపత్య పోరే ఈ స్థితికి కారణం. వీరిలో ఒకరు సుడానీస్ మిలటరీ అధిపతి జనరల్ అబ్దెల్ ఫత్తా బుర్హాన్ కాగా, మరొకరు ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్కు అధిపతిగా ఉన్న మహ్మద్ హమ్దాన్ దగాల. ఈ ఆధిపత్య పోరు ఏప్రిల్ 2023లో పెద్ద ఎత్తున సంఘర్షణగా మారి సూడాన్ పౌరులు తీవ్ర కరువు కోరల్లో చిక్కడానికి కారణమయింది. ఈ సంఘర్షణలో కనీసం 15,500 మంది మరణించారని అంతర్జాతీయ నివేదికలు తెలుపుతున్నాయి. గత పద్నాలుగు నెలల నుండి జరుగుతున్న విధ్వంసకర సంఘర్షణ, పెరుగుతున్న ప్రజల స్థానభ్రంశం, నిధులలో అంతరాయంతో పాటు మానవతా సహాయం అందుబాటుపై వీరి తీవ్రమైన ఆంక్షలు మూలంగా సూడాన్లోని పంట ఉత్పత్తి ప్రాంతాలైన డార్ఫర్, కోర్డోఫాన్, ఖార్టూమ్, అల్జజీరా ప్రాంతాలలో అత్యంత ఘోరమైన కరువు తాండవిస్తుంది. వ్యాపార మార్కెట్లు, మానవతా సహాయ గిడ్డంగులను దోపిడీ చేయడం ఆహారకొరతకు మరింత దోహదం చేసింది. సంఘర్షణ మూలంగా సూడాన్లో ఆకలితో అలమటిస్తున్న వారి సంఖ్య రికార్డు స్థాయిలో పెరిగింది. ఊహా తీతమైన నిష్పత్తిలో ఆకలి సంక్షోభం ఉంది. సూడాన్ తీవ్ర స్థాయిలో ఆహార అభద్రతను ఎదుర్కొంటోంది. ప్రతిరోజూ లక్షలాది ప్రజలు తమ కుటుంబాలను పోషించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కోట్లాది ప్రజలకు తగినంత ఆహారం అందుబాటులో లేదు. వ్యవసాయోత్పత్తిపై ప్రభావం చూపుతోంది. వేలాది మంది రైతులు మరణిస్తున్నారు. ఆహార వ్యవస్థలు దిగజారాయి. ఆహార మార్కెట్లు ఖాళీగా ఉంటున్నాయి. అధిక ఆహార ధరలు, తక్కువ కొనుగోలు శక్తి మానవతా అవసరాలను పెంచుతున్నాయి. పంటలు పండించగల ప్రజల సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసింది.ఇంధన ధర పెరుగుతోంది. దక్షిణ సూడాన్లో అవసరాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజల ఆదాయాలపై ప్రభావం చూపింది. సూడాన్ "బ్రెడ్బాస్కెట్", అల్ జాజిరా రాష్ట్రానికి సంఘర్షణ విస్తరించడం వలన ఐదు లక్షల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. గత సంవత్సరంలో చాద్కు వచ్చిన ఆరు లక్షలతో కలుపుకొని చాలా మంది ప్రజలు సూడాన్ నుండి పొరుగు దేశాలకు పారిపోయారు. ఇప్పుడు సూడాన్ పొరుగు దేశాలు పెరుగుతున్న శరణార్థుల సంక్షోభం,సరిహద్దుల్లో సంఘర్షణల ప్రమాదం రెండింటినీ ఎదుర్కొంటున్నారు.

సూడాన్ సంఘర్షణకు ముందే దీర్ఘకాలిక రాజకీయ అస్థిరత, ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా 1.58 కోట్ల మందికి మానవతా సహాయం అవసరమైంది. సంఘర్షణ చెలరేగడానికి ముందే విపరీతమైన వాతావరణ విపత్తులు, సామాజిక, రాజకీయ అశాంతి, పేదరికం, ఆకలి, పెరుగుతున్న ఆహార ధరల కారణంగా సూడాన్ మానవతా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ సంఘర్షణ ఈ పరిస్థితులను మరింత తీవ్రతరం చేసింది. దాదాపు వీరి సంఖ్య సూడాన్ జనాభాలో (2.50 కోట్ల ) సగానికి పైగా ఉన్నారు. ఏప్రిల్ 2023 నుండి జరిగిన క్రూరమైన సంఘర్షణ కోట్ల మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి పారిపోయేలా చేసింది. జూన్ 2024 నాటికి స్థానభ్రంశం చెందిన వారి సంఖ్య దాదాపు 1.2 కోట్లకు చేరుకుంది. ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ (ఐపిసి) గణాంకాల ప్రకారం సూడాన్లో 1.64 కోట్ల మంది పిల్లలు తీవ్ర ఆహార కొరతను ఎదుర్కుంటున్నారు. వీరి సంఖ్య గత ఆరు నెలల్లో రెట్టింపు అయింది. దాదాపు 75% మంది పిల్లలు ఇప్పుడు రోజువారీ ఆకలితో అలమటిస్తున్నారు. పిల్లలలో పోషకాహార లోపం ఎక్కువగా ఉంది. సుమారు 25 శాతం మంది ఎత్తుకు తగిన బరువు లేరు. సేవ్ ది చిల్డ్రన్ సంస్థ అంచనా ప్రకారం ఇది డిసెంబర్లో 83.36 లక్షల నుండి 1.635 కోట్ల మంది పిల్లలకు పెరిగింది. తగినంత ఆహారం లేకపోవడం పోషకాహార లోపానికి దారితీస్తుంది. ఇది పిల్లల ఆరోగ్యం అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రభావాలను చూపించడమే కాకుండా కొన్ని పరిస్థితుల్లో చావుకు కూడా కారణం కావచ్చు.

సూడాన్ దేశవ్యాప్తంగా గ్రేటర్ డార్ఫర్, సౌత్ నార్త్ కోర్డోఫాన్, బ్లూ నైల్, అల్జజీరా, ఖార్టూమ్లతో సహా పది ప్రాంతాలలో 7.55 లక్షల ప్రజలు ఐదవ దశ విపత్తు పరిస్థితులలో ఉన్నారని ఐపిసి చెప్తుంది. ఈ పద్నాలుగు ప్రాంతాలలో నివాసితులు, యుద్ధ భాదితులు, శరణార్థులను కరువు ప్రమాదం బెదిరిస్తుంది. వీరిలో 3.55 లక్షల మంది పిల్లలు ఉంటారని సేవ్ ది చిల్డ్రన్ అంచనా వేసింది. డిసెంబరు 2023లో విడుదల చేసిన మునుపటి ఐపిసి నివేదికతో పోల్చితే తాజా నివేదికలు ఆహారభద్రత పరిస్థితి పూర్తిగా వేగంగా క్షీణించడాన్ని సూచిస్తున్నాయి. అక్టోబర్ 2023 నుండి ఫిబ్రవరి 2024 తో పోల్చితే ఐపిసి మూడవ దశ వ్యక్తులు జూన్ నుండి సెప్టెంబర్ 2024లో 1.77 కోట్ల నుండి 2.56 కోట్లకు పెరగనున్నారు. ఐపిసి నాల్గవ దశ (ఎమర్జెన్సీ)లో వ్యక్తుల సంఖ్య 49 లక్షల నుండి 85 లక్షలకు, ఐపిసి ఐదవ దశ (విపత్తు)లో సున్నా నుండి 7.55 లక్షలకు జనాభా పెరుగుదల ఉంది. 2004లో ఐపిసి ప్రారంభమైనప్పటి నుండి సూడాన్లో ఐపిసి దశ ఐదో పరిస్థితి నిర్ధారించబడటం ఇదే మొదటిసారి. 1.8 కోట్ల ప్రజలు ( 37 శాతం ) తీవ్రమైన ఆహార అభద్రతను ఎదుర్కొంటున్నారు.

ప్రతి సంవత్సరం ప్రపంచలో ఏయే దేశాలలో మానవతా సంక్షోభాలు ఎక్కువగా ఎదుర్కొనే అవకాశాల్ని విశ్లేషించే అంతర్జాతీయ రెస్క్యూ కమిటీ యొక్క ఎమర్జెన్సీ వాచ్ లిస్టులో సూడాన్ మొదటి స్థానంలో ఉంది. సూడాన్లో పెరుగుతున్న సంఘర్షణ, సామూహిక స్థానభ్రంశం, ఆర్థిక సంక్షోభం, ఆరోగ్య సంరక్షణ సేవల పతనం కారణంగా సూడాన్ అగ్రస్థానంలో నిలవడానికి కారణాలుగా ఉన్నాయి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## కెసిఆర్‌కు హైకోర్టు తీర్పు చెంప పెట్టులాంటిది

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కు విద్యుత్ డిస్కం ల విషయంలో హైకోర్టుకు వెళ్లగా ఆయన పిటిషన్ కొట్టివేత ఆయనకు చెంప పెట్టి లాంటిదని ఎమ్మెల్సీ షబ్బీర్ అలీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ భిక్నూర్ ఎంపీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అందరూ సీఎంల కంటే ఎక్కువ కెసిఆర్ కు హైకోర్టు మొట్టికాయలు వేసిందని, నీట్ పరీక్ష లీక్ పై దున్నపోతుపై వర్షం పడ్డట్టు మోదీ కేంద్ర ప్రభుత్వం వైఖరి ఉందన్నారు. 24 లక్షల మంది విద్యార్థులు రోడ్డున పడ్డ నిర్లక్ష్య వైఖరిలో మోడీ ప్రభుత్వం పార్లమెంటులో రాహుల్ గాంధీ చారిత్రాత్మక ప్రసంగం అని చెప్పారు. పాదయాత్రతో రాహుల్ దేశ ప్రజల కష్టాలు ప్రత్యక్షంగా చూశారు. వారి సమస్యలపై చలించి రాటుదేలి వారికోసం పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం నియంత మోదిపై పోరాడుతున్నారన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఎన్నికలు దగ్గర పడడంతో నాణ్యత లేని నిర్మాణాలతో కాళేశ్వరం అయోధ్య రామాలయం నిర్మాణము కాళేశ్వరం కుంగుతుంది రామాలయం ఊరుస్తుందన్నారు. ఆగమేగాలతో వేల కోట్లతో నిర్మించిన మోడీ కేసీఆర్ రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రసంగంతో దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు. హింస విద్వేషాలతో బిజెపి రాజకీయాలు దేశ ప్రజలను విభజిస్తున్నారు. ఒకేసారి కాదు ఏడాది పాటు 49 ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలను చేర్చుకున్న టిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపుల విషయాన్ని వక్రీకరిస్తున్న కేటీఆర్ నువ్వు వారు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో గుర్తుపెట్టుకోవాలన్నారు. అతి త్వరలో కేసీఆర్ దుకాణం బంద్ అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను కాకుండా ప్రజలకు అవసరపడే సమస్యలన్నీ నెరవేరుస్తుందన్నారు.



# విపక్షాలపై మోడీ గరంగరం

- హిందుత్వాన్ని కించపరుస్తున్న విపక్ష నేతలు
- వికసిత్ భారత్ లక్ష్యాల గురించి వివరించిన ప్రధాని
- పేపర్ లీకేజీ నిందితులను వదిలిపెట్టం
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడిన మోడీ
- ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే క్లీన్ స్వీప్ చేసిందని తెలుసుకోండి
- పదేళ్లలో భారత్ ఖ్యాతి ఎంతో పెరిగిందన్న మోడీ
- మణిపూర్ అంశంపై మాట్లాడాలని విపక్షాలు డిమాండ్



ఢిల్లీ: 18వ లోక్‌సభ ఏర్పడిన తర్వాత పార్లమెంట్ తొలి సమావేశాలు కొనసాగుతున్నాయి. పార్లమెంటు ఉభయ సభల్లో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించారు. అయితే సభలో మోడీ ప్రసంగానికి విపక్షాలు అడ్డుతగిలాయి. విపక్షాల తీరుపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యులను వెల్లోకి పంపడం మంచి పద్ధతి కాదని అన్నారు. మణిపూర్ అంశంపై మాట్లాడాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రపతి ప్రసంగంలో వికసిత్ భారత్ లక్ష్యాల గురించి మోడీ వివరించారు. లోక్‌సభ ఎన్నికల్లో దేశ ప్రజలంతా పరిపక్వతతో తీర్పునిచ్చారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. వరుసగా మూడోసారి తాము అధికారంలోకి రావడంతో కొందరు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని కాంగ్రెస్కు పరోక్షంగా చురకలంటించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మంగళవారం లోక్‌సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా విపక్షాలపై విరుచుకుపడ్డారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాల కు మళ్లీ ఘోర ఓటమి తప్పలేదని.. వారి బాధను అర్థం చేసుకోగలనని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలోనే కూర్చోవాలని ప్రజలు మరోసారి తీర్పునిచ్చారు. వరుసగా మూడు సార్లు ఆ పార్టీ 100 మార్క్ దాటలేదు. ఇన్నిసార్లు ఓడినా వారిలో ఎలాంటి మార్పు రాలేదు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో ప్రతిపక్ష నేతలకు అర్థం కావట్లేదు. 99 సీట్లు వచ్చాయని కాంగ్రెస్ నేతలు మిఠాయిలు పంచుకుంటున్నారు. కాంగ్రెస్కు వందకు 99 సీట్లు రాలేదు. 543లో 99 వచ్చాయి. వారి స్ట్రైక్ రేట్ 26శాతం మాత్రమే. ప్రజా తీర్పును వారు ఇకనైనా గౌరవించాలి మోదీ దుయ్యబట్టారు. విపక్షాల తీరుపై ప్రధాని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్ని అబద్దాలు చెప్పినా వారికి పరాజయం తప్పలేదన్నారు. ప్రజలు మా పాలన ట్రాక్ రికార్డ్ చూశారు.. పదేళ్లలో 25 కోట్ల మంది పేదలు పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు. పదేళ్లలో భారత్ ఖ్యాతి ఎంతో పెరిగిందని మోడీ అన్నారు. అయితే విపక్షాల నిరసనల మధ్యే ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని కొనసాగించారు. నేషన్ ఫస్ట్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నామన్నారు. అవినీతి ఏ మాత్రం సహించకుండా పరిపాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు. వికసిత్ భారత్ కోసం ప్రజల ఆశీర్వాదం కోరామని, దేశ ప్రజలు మాపై భరోసా ఉంచారన్నారు. మోడీ ప్రసంగంలో ఏపీ ప్రస్తావన తీసుకువచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రజలు తమకు పట్టం కట్టారని, ఆంధ్రప్రదేశ్లో ఎన్డీయే క్లీన్ స్వీప్ చేసిందని మోడీ గుర్తు చేశారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో ప్రజల ప్రేమను పొందామని అన్నారు. లోక్‌సభలో నిరంతర గందరగోళం మధ్య ప్రధాని మోదీ తన ప్రసంగం కొనసాగించారు. 2014కి ముందు చాలా ఎన్నో కుంభ కోణాలు జరిగాయని, 2014 నాటికి దేశంలో నిరాశా నిస్పృహలు వ్యాపించాయి. గతంలో వార్తాపత్రికల్లో మోసాల వార్తలు వచ్చేవి. గతంలో ఒక్క రూపాయిలో 85 పైసల కుంభకోణం జరిగిందన్నారు. ఈ విషయాలనుప్రజలు బహిరంగంగా ఆమోదించారని, పనులు పూర్తి చేసేందుకు సిఫారసు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. 2014కు ముందు దేశంలో తరచూ ఉగ్రదాడులు జరిగేవని, దేశంలోని ప్రతి మూలను లక్ష్యంగా చేసుకున్నారన్నారు. అలాంటిది నేడు ఉగ్రవాదాన్ని అరికట్టగలిగామన్నారు. నీట్ యూజీ పేపర్ లీక్ అంశం అంశంపై పార్లమెంట్లో ప్రధాని మోదీ స్పందించారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మంగళవారం ఆయన మాట్లాడారు. ఆ క్రమంలో పేపర్ లీకేజీ అంశంపై విచారం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీకి కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్ట బోమని విద్యార్థులకు హామీనిచ్చారు. నీట్ అక్రమాలపై విచారణ జరపాలని విద్యాశాఖ కోరడంతో సీబీఐ రంగంలోకి దిగింది. నీట్ పరీక్షకు సంబంధించి బీహార్ సహా రాజస్థాన్, గుజరాత్లో సీబీఐ అధికారులు కేసు నమోదు చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. జార్ఖండ్ హజారిబాగ్ ఓయాసిస్ స్కూల్లో అక్రమాలకు పాల్పడ్డారని గుర్తించారు. తప్పు చేసిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ను అరెస్ట్ చేశారు. గుజరాత్ గోధారా స్కూల్కు చెందిన ఓనర్ జే జలరాం, జర్నలిస్ట్ను అదుపులోకి తీసుకున్నారు. పరీక్షలో సాయం చేస్తామని జలరాం స్కూల్ ఓనర్ అభ్యర్థుల నుంచి రూ.10 లక్షలు డిమాండ్ చేశారని సీబీఐ అధికారులు వివరించారు. నీట్ పరీక్షలో తన కుమారుడు పాస్ అయ్యేందుకు ప్రయాగ్ రాజ్ నైనికి చెందిన డాక్టర్ రూ.4 లక్షలు ఇచ్చారని సీబీఐ అధికారులు గుర్తించారు. కుమారుడితో సహా వైద్యుడు పరారీలో ఉన్నారు.

# మోడీ వాస్తవాలు అంగీకరించరు



- ఆపదాన్ని ఆయన తొలగించారు
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై
- కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ... రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల్లో కొన్నింటిని తొలగించారన్న వార్తలపై కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. మోదీ ప్రపంచంలో వాస్తవాన్ని తొలగించగలరని.. వాస్తవానికి నిజాన్ని తొలగించలేరన్నారు. మోదీ ప్రపంచంలో సత్యాన్ని నిర్మూలించగలరు.. వారికి ఉన్న సంఖ్యాబలంతో అలా చేయగలరని.. వాస్తవానికి నిజం అనేది ఎప్పటికీ అలాగే ఉంటుందని.. దానిని ఎవరూ వాస్తవిక ప్రపంచంలో తొలగించలేరన్నారు. తాను చెప్పాల్సిందే సభలో చెప్పానని.. అది ఎవరు అవునన్నా.. కాదన్నా వాస్తవమన్నారు. వారు కోరుకుంటే సభ రికార్డుల్లో తన వ్యాఖ్లయను తొలగించవచ్చని.. అయితే సత్యం ఎప్పటికీ అలాగే నిలబడి ఉంటుందన్నారు. వాస్తవం ఎప్పటికీ వాస్తవంగానే ఉంటుందన్నారు.

మోదీ ప్రపంచంలో వారు కోరుకున్నది చేసుకోవచ్చని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాహుల్ గాంధీ సోమవారం లోక్‌సభలో మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు. పలు మతాలకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. మైనార్టీల పట్ల బీజేపీ అన్యాయంగా వ్యవహరిస్తోందని.. హింసకు పాల్పడుతోందని ఆరోపించారు.

దీంతో రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ స్పీకర్కు బీజేపీ ఎంపీలు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన తర్వాత రాహుల్ ప్రసంగంలో కొన్ని వ్యాఖ్యలు తొలగించాలని ఆయన లోక్‌సభ సెక్రటరీకి ఆదేశాలు జారీచేశారు.

దీంతో స్పీకర్ ఆదేశాలతో రాహుల్ ప్రసంగంలో అభ్యంతరకర వ్యాఖ్యలను తొలగించినట్లు లోక్‌సభ సచివాలయం తెలిపింది. పారిశ్రామికవేత్తలు అదానీ, అంబానీ, అగ్నివీర్ పథకంపై కాంగ్రెస్ ఎంపీ చేసిన వ్యాఖ్యలలోని కొన్ని భాగాలను తొలగించినట్లు తెలుస్తోంది.

## సమాజాన్ని పీడిస్తున్న మాదక ద్రవ్యాలు..

# సైబర్ నేరాలు నివారించాలి

- ఇటీవల హత్యలు, ఇతర నేరాల వెనుక గంజాయి ప్రభావం
- సైబర్ క్రైమ్, డ్రగ్స్ నివారణలో సమర్థంగా పని చేసిన వారికి ప్రమోషన్లు
- ఈ సమస్యలపై అవగాహనకు చిత్ర పరిశ్రమ ముందుకు రావాలి
- సామాజిక బాధ్యత చాటుకున్న చిరంజీవి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సైబర్ సెక్యూరిటీ, టీజీ న్యాబ్‌కు వాహనాల కేటాయింపు





తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రస్తుతం సమాజాన్ని పట్టి పీడిస్తున్న అతి పెద్ద సమస్యలు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఒకప్పుడు హత్య, అత్యాచారాలు పెద్ద నేరాలుగా ఉండేవని, హత్యతో ఒకరే చనిపోతారని, కానీ మాదక ద్రవ్యాల (డ్రగ్స్) ప్రభావంతో ఒక తరం పనికిరాకుండాపోతుందన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు 14 కార్లు, 54 ద్విచక్ర వాహనాలు, తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరోకు (టీజీ న్యాబ్) 27 కార్లు, 59 ద్విచక్ర వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. కమాండ్ కంట్రోల్ సెంటర్లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ వాహనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 60 ఏళ్ల పోరాటం, వందలాది మంది విద్యార్థులు, ఉద్యమకారుల బలిదానాలతో తెలంగాణ ఏర్పడిందన్నారు. తెలంగాణ సమాజం తొలి నుంచి పోరాట పటిమ కల్గిన సమాజమని, సామాజిక అసమానతలపై పోరాడే తత్వం ఇక్కడ ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఉద్యమాలకు చిరునామా అయిన తెలంగాణలో డ్రగ్స్ మాట వినిపించకూడదని ముఖ్యమంత్రి పోలీసు అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ పదేళ్ల నిర్లక్ష్యంతో గంజాయి వినియోగం గల్లీగల్లీలో పెరిగిపోయిందని ముఖ్యమంత్రి విమర్శించారు. కళాశాలలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ గంజాయి అమ్మకాలు సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత వర్గాల వారే కాకుండా పేదలు, మధ్యతరగతి వారు సైతం గంజాయికి బానిసలు అవుతున్నారని, ఇటీవల హత్యలు, చిన్న పిల్లలపై దాడులకు కారణమైన వారిని పరిశీలిస్తే వారిలో అత్యధికులు గంజాయికి బానిసలైనవారిననే తేలిందన్నారు. డ్రగ్స్, సైబర్ నేరాల సంఖ్య పెరగడంతో వాటిని ఎదుర్కోవడానికి అవసరమైన నిధులు, అధికారులను పోలీసు శాఖకు కేటాయించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆధునిక కాలంలో అందివచ్చిన సాంకేతికతను, నైపుణ్యాలను నేరగాళ్లు వినియోగించుకుంటున్నారని, వారిని ఎదుర్కోవాలంటే అంతకుమించిన నైపుణ్యాలు, సాంకేతికతను పోలీసులు అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. సైబర్ మోసాలు, డ్రగ్స్ బారిన కేవలం అమాయకులు, పేదలే కాకుండా ఉన్నత విద్యావంతులు, వృత్తి నిపుణులు, సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు సైతం పడుతున్నారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ యువకులు డ్రగ్స్కు బానిసలు కాదని, సమస్యలపై పోరాటం చేసే సమర్థులుగా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. సైబర్ మోసాలు, నేరాల బారిన పడిన వారికి సహాయం అందించేందుకు 1930 పేరుతో 24 గంటలు పని చేసే కాల్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. కొద్ది కాలంలోనే సైబర్ సెక్యూరిటీ బ్యూరో రూ.31 కోట్లను నేరగాళ్ల నుంచి రాబట్టి బాధితులకు అందజేసిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. అందులో భాగస్వాములైన సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. గతంలో ఉగ్రవాదం, తీవ్రవాదంపై పోరాటం చేసిన వారికి, ఆ నేరాలు అరికట్టిన వారికి ప్రమోషన్లు ఇచ్చేవారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ప్రస్తుతం సైబర్ నేరాలు, డ్రగ్స్ సరఫరాను అరికట్టడంలో సమర్థంగా పని చేసిన పోలీసు సిబ్బందికి ప్రమోషన్లు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాగళ్లను పట్టుకున్న వారిని, సైబర్ నేరాలు అడ్డకున్నవారికి, డ్రగ్స్ సరఫరాను అడ్డుకున్న వారిని, డ్రగ్స్ సరఫరా చేసే వారిని పట్టుకున్న వారికి ప్రమోషన్లు కల్పించే విధివిధానాలు తయారు చేయాలని డీజీపీ రవిగుప్తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దానిపై శాసనసభలో చర్చించి సంబంధిత చట్టం చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణలో డ్రగ్స్ మాట వినపడితేనే వెన్నులో వణుకు పుట్టాలే చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అనే మాట వినిపిస్తుంటుందని, ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులతో ఉండాలని, నేరగాళ్లతో కాదని ముఖ్యమంత్రి అన్నారు. బాధితులకు నమ్మకం కలిగించేలా ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలని, అలాకాకుండా ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో నేరగాళ్లతోనూ ఫ్రెండ్లీగా ఉంటే పోలీసు శాఖపై ఉన్న విశ్వాసం సన్నగిల్లుతుందని, ఈ రెండింటి మధ్య తేడాలను గుర్తించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**సినిమాల ప్రదర్శనకు ముందు... :** డ్రగ్స్తో కలిగే నష్టాలపై ఇటీవల ప్రముఖ నటుడు చిరంజీవి ఓ వీడియో తీసి పంపారని, ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. చిరంజీవిని ఇతర నటులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి సినిమా ప్రదర్శనకు ముందు ఆ సినిమాలో నటించే తారాగణంతో సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్పలితాలపై అవగాహన కల్పించే ఒకటిన్నర రెండ నిమిషాలు నిడివి గల్గిగన వీడియోలను తీసి ఉచితంగా ప్రదర్శించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినిమా థియేటర్లలోనూ ఈ రెండు రకాల వీడియోలను ఉచితంగా ప్రదర్శించాలని థియేటర్ యజమానులకు ముఖ్యమంత్రి సూచించారు. సినిమా అనేది రూ.వందల కోట్ల పెట్టుబడితో చేసే వ్యాపారమని, వారి వ్యాపారాన్ని తాము కాదనమని, కానీ అదంతా ప్రజల నుంచే వచ్చేదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. సినిమా విడుదలకు ముందు డ్రగ్స్, సైబర్ నేరాల అవగాహన వీడియోలు ప్రదర్శిస్తేనే సినిమా టికెట్ ధరల పెంపు, ఇతర అనుమతులు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. సమాజాన్ని కాపాడాల్సిన సామాజిక బాధ్యత సినీ పరిశ్రమపై ఉందన్నారు. మీడియా సైతం రాజకీయ వివాదాలపై కాకుండా సామాజిక సమస్యలపైనా దృష్టిసారించాలని ముఖ్యమంత్రి హితవు పలికారు. డ్రగ్స్, సైబర్ నేరాలపై టీవీలు, పత్రికల్లో అప్పుడప్పుడు ఉచితంగా ప్రకటనలు వేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మీడియా సామాజిక బాధ్యతగా ఈ అంశాన్ని పరిగణించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ రవి గుప్తా, టీజీ న్యాబ్ డీజీ సందీప్ శాండిల్య, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, హైదరాబాద్, సైబారాబాద్, రాచకొండ కమిషనర్లు శ్రీనివాసరెడ్డి, అవినాష్ మహంతి, తరుణ్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమంలో తొక్కిసలాట

- 100 మందికి పైగా మృతి పలువురికి గాయాలు
- ఉత్తర్రపదేశ్ హత్రాస్ రతీభాన్‌పూర్‌లో ఘటన
- చర్యలు తీసుకోవాలంటూ సిఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలు



లఖ్నవూ, జులై 02: ఉత్తర్రపదేశ్లో దారుణం చోటు చేసుకుంది. హత్రాస్లోని రతీభాన్పూర్లో మంగళవారం నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో భారీ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏకంగా 100 మందికి పైగా భక్తులు మరణించారు. అలాగే గాయడిన వారి సంఖ్య అంతకంతకు పెరుగుతుంది. అయితే గాయపడిన వారిలో మహిళలు, చిన్నారులు సైతం ఉన్నారు. క్షతగాత్రులను ఎటాహ్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. రతీభాన్పూర్లో పరమశివుడికి సంబంధించి ముగింపు ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ ముగింపు ఉత్సవాలకు ఆ యా పరిసర గ్రామాల నుంచి భారీగా భక్తులు పోటెత్తారు. ఆ క్రమంలో ఈ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనపై ఎటాహ్ జిల్లా ఎస్పీ రాజేశ్ కుమార్ సింగ్ స్పందించారు. హత్రాస్ జిల్లాలోని రతీభాన్పూర్ గ్రామంలో శివుడి ఉత్సవాలు జరిగాయి. వీటికి భారీగా భక్తులు పోటెత్తారు. ఆ క్రమంలో తొక్కిసలాట జరిగిందన్నారు. ఈ ఘటనలో 100 మందికి పైగా భక్తులు మృతి చెందారని తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మృతదేహాలను ఎటాహ్ ఆసుపత్రికి తరలించామని.. వాటిని గుర్తించే పనిలో ఉన్నామని చెప్పారు. అలాగే క్షతగాత్రులను ఎటాహ్ ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నారని వివరించారు. మరోవైపు ఈ తొక్కిసలాట దుర్ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆరా తీశారు. సంఘటన స్థలానికి చేరుకుని.. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. ఈ దుర్ఘటనలో గాయపడిన వారు త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సీఎం యోగి సూచించారు.

## సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్..

## 11 మంది మావోయిస్టులు మృతి



రాయ్‌పూర్ : ఛత్తీస్గఢ్-మహారాష్ట్ర సరిహద్దులోని నారాయణపూర్లో సైనికులు మరియు నక్సలైట్ల మధ్య భారీ ఎన్కౌంటర్ జరిగింది. 4 జిల్లాల నుండి 1400 మందికి పైగా సైనికులు అబుజ్మద్లోకి ప్రవేశించారు. కూంబింగ్ నిర్వహిస్తున్న జవాన్లకు నక్సలైట్లు ఎదురుపడ్డారు. ఈ క్రమంలో వారి మధ్య ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల్లో 11 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఎన్కౌంటర్ ఇంకా కొనసాగుతున్నట్లు సమాచారం.

## తెలంగాణలో 213 మంది ఖైదీల విడుదలకు జీవో జారీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఒక్కొక్కరు రూ.50 వేల పూచీకత్తును సమర్పించాలని ఉత్తర్వులు విడుదలైన వారు ప్రతి మూడు నెలలకోసారి జిల్లా ప్రొబేషన్ అధికారి ఎదుట హాజరు కావాలని ఆదేశం విడుదలవుతున్న వారిలో 205 మంది జీవిత ఖైదు అనుభవిస్తున్నవారే తెలంగాణలో 213 మంది ఖైదీలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జీవో జారీ చేసింది. ఒక్కొక్కరు రూ.50 వేల పూచీకత్తును సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. విడుదలైన వారు ప్రతి మూడు నెలలకు ఓసారి జిల్లా ప్రొబేషన్ అధికారి ఎదుట హాజరు కావాలని అందులో ఆదేశించింది. విడుదలవుతున్న 213 మంది ఖైదీలలో 205 మంది జీవిత ఖైదు అనుభవిస్తున్నవారు ఉన్నారు. ఇదిలా ఉండగా, విడుదల కానున్న ఖైదీలకు ఉపాధి కల్పించాలని గవర్నర్ ఆదేశించినట్లుగా తెలుస్తోంది. వీరికి జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న పెట్రోల్ బంకులు వంటి చోట్ల ఉపాధి కల్పిస్తారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జైళ్ల నుంచి విడుదల కావాల్సిన ఖైదీలను చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించనున్నారు. వారితో జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్ర బుధవారం మాట్లాడుతారు. వారి అభిప్రాయాలను తెలుసుకుంటారు. ప్రతి ఏటా స్వాతంత్ర దినోత్సవం, గాంధీ జయంతి లాంటి సందర్భాలలో సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేస్తుంటారు.

## అందుకే వైసీపీ ఓడిపోయింది: సీపీఐ నారాయణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాజకీయాల్లో స్పష్టమైన వైఖరి అవసరమని, అది లేకపోవడం వల్లే ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయిందని సీపీఐ నారాయణ అన్నారు. బీజేపీతో ఉంటే ఉన్నామని, లేకపోతే లేమని జగన్ స్పష్టంగా చెప్పలేకపోయారన్నారు. ఆయన న్యూట్రల్ స్టాండ్ తీసుకోవడంతో తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. అసెంబ్లీలో సీట్ల సంఖ్యను బట్టి ప్రతిపక్ష హోదా ఉంటుందని, అంతే తప్ప ఓట్ల శాతం ఆధారంగా కాదని తెలిపారు. కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే ఇస్తే సరిపోదని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకపోవడం వల్లే వైసీపీ 11 స్థానాలకు పరిమితమైందని నారాయణ వ్యాఖ్యానించారు. ఇక న్యూట్రల్ స్టాండ్ వల్ల జగన్ మాత్రమే కాదని కేసీఆర్, నవీన్ పట్నాయక్ కూడా తీవ్రంగా నష్టపోయారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీతో కలిసి వెళ్లాలనే చంద్రబాబు, పవన్ కల్యాణ్ నిర్ణయం వాళ్ల వరకూ కరెక్టేనని నారాయణ అన్నారు. కాగా, టీడీపీ కూటమిలో పవన్ డైనమిక్ పాత్ర పోషించారన్నారు. ఆయనకు ఉన్న సినిమా చర్మిష్మా ఎన్నికల్లో ప్లస్ అయిందన్నారు. అందుకే పోటీ చేసిన అన్నిచోట్ల జనసేన గెలిచిందని తెలిపారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై సమీక్ష నిర్వహించామని చెప్పిన ఆయన.. జగన్ హయాంలో ప్రజాస్వామ్యం దెబ్బతిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపుతున్న రుషికొండ భవనాల నిర్మాణంపై కూడా నారాయణ స్పందించారు.

## ఏపీ తెలంగాణ సీఎంల కీలక సమావేశానికి ఏర్పాట్లు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఈ నెల 6న ముఖ్యమంత్రుల సమావేశం అజెండాను సిద్ధం చేస్తుంది తెలంగాణ ప్రభుత్వం. ఈ అంశంపై మంత్రులు, ఉన్నతాధికారులతో తెలంగాణ సీఎం చర్చిస్తున్నట్టు తెలుస్తుంది. ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఈ నెల 6న హైదరాబాద్లో జరగనుంది. చంద్రబాబు, రేవంత్ రెడ్డి సమావేశానికి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. సమావేశంలో చర్చించాల్సిన అజెండాను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఈ నెల ఆరో తేదీన జరిగే సమావేశానికి ఏర్పాట్లు చేయాలని అధికార యంత్రాంగాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలుస్తోంది. మంత్రులు, ఉన్నతాధికారులతో ఈ విషయమై సీఎం చర్చించనున్నారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయింది. అయినప్పటికీ పలు అంశాలు ఇప్పటికీ పెండింగ్లో ఉన్నాయి. పునర్విభజన చట్టంలోని తొమ్మిదో షెడ్యూల్లో ఉన్న ఆర్టీసీ, రాష్ట్ర ఆర్థిక సంఘం తదితర 23 కార్పొరేషన్ల ఆస్తులపై ఏపీ, తెలంగాణ మధ్య ఏకాభిప్రాయం కుదరవలసి ఉంది. పదో షెడ్యూల్లోని తెలుగు అకాడమీ, అంబేడ్కర్, తెలుగు యూనివర్సిటీ వంటి 30 సంస్థల ఆస్తులు, సేవలపై కూడా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. రాజ్ భవన్, హైకోర్టు, లోకాయుక్త, కార్మిక సంక్షేమ నిధి, వాణిజ్య పన్నులు, విద్యుత్ సంస్థల బకాయిలపై వివాదాలు కొనసాగుతున్నాయి. వివిధ అంశాలపై కేంద్ర హోంశాఖ ఇరు రాష్ట్రాలతో పలుమార్లు ఉమ్మడి సమావేశం నిర్వహించింది. అయినప్పటికీ పరిష్కారం కాలేదు.



# కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల పక్షపాత ధోరణితో ఉంది

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల పక్షపాత ధోరణిగా వ్యవహరిస్తుందని మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఆరోపించారు. నిరాహార దీక్ష చేస్తున్న మోతిలాల్ ను పరామర్శించిన అనంతరం తెలంగాణ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలు అమలు చేయాలని నిరాహారదీక్ష చేశారు. ఆయనకు ఇవాళ నేను సంఘీభావం తెలిపాను. ఆయన చేసిన దీక్ష వల్ల ప్రభుత్వం పై ఒత్తిడి వచ్చింది దీనితో అతన్ని ఎవరిని కూడా కలవకుండా మోతిలాల్ ను ఇబ్బంది పెట్టారు. ఆయన ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఇవాళ దీక్ష విరమించారు. ఆయనకు తండ్రి లేడు కానీ నిరుద్యోగ యువత కోసం ఆయన పోరాటం యువతకు స్ఫూర్తి అని అన్నారు.

ఆయన కిడ్నీలు ఇతర అవయవాలు దెబ్బతిన్నాయి. అందుకే దీక్ష విరమించారు.

అయినప్పటికీ మళ్ళీ పోరాటం చేస్తా అంటున్నాడు. కేసీఆర్ మా గిరిజన బిడ్డలకు పోడు భూములు ఇవ్వడం, గురుకులలాలు ఏర్పాటు చేయడం, ఎస్టీ ఎంటర్ ప్రూనర్ స్కిం పెట్టడం వంటివి చేశారు. ఇవన్నీ పథకాలతో మా సమాజంలో వెలుగులు నిండాయి దీనితో మా గురిజన బిడ్డలను కేసీఆర్ కు దూరం చేసే ప్రయత్నం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారు. మొదటగా మోతిలాల్ కాంగ్రెస్ ప్రభుత్వం మోసాన్ని గ్రహించి పోరాటం చేశాడు అందుకు నేను మనస్ఫూర్తిగా అభినందించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన జాబ్ క్యాలెండర్ ను ప్రకటించాలి.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలి లేదంటే తిరుగుబాటు కు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. చిన్న కుటుంబం లో వుట్టిన మోతిలాల్ మీ మోసాలను గ్రహించి పోరాటం చేశాడు. రానున్న రోజుల్లో ప్రజలు అందరూ తిరుగుబాటు చేస్తే పోలీసులు సరిపోరు.. రానున్న రోజుల్లో ప్రభుత్వం మెడలు వంచేందుకు పోరాటాలు చేస్తారు వారికి మా పార్టీ అండగా ఉంటుందన్నారు.

# బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది

● మరో 15 ఏళ్లు అధికారంలో ఉంటుంది ● కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పిచ్చి పనులు చేయడం వారి అలవాటు
● ప్రజలచే చీ కొట్టించుకుంటారు ● కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి అన్ని సమస్యలు సృష్టించింది
● బిఆర్ఎస్ పాలనలో స్వర్ణ యుగం ● మాజీ సీఎం కేసీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీ ఈ సారి మళ్ళీ అధికారంలోకి వచ్చి మరో 15 ఏళ్ళు అధికారంలో ఉంటుందని బి.ఆర్.ఎస్ అధినేత , తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు . కాంగ్రెస్ పార్టీకి ఒక లక్షణం ఉందని, ఒకసారి అధికారంలోకి వస్తే పిచ్చి పిచ్చి పనులన్నీ చేసి ప్రజల చేత ఛీ అనిపించుకునేలా వాళ్ళు ప్రవర్తిస్తారని పేర్కొన్నారు. గతంలో ఎన్ టి ఆర్ పాలన తర్వాత మళ్ళీ అలాగే జరిగిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ జడ్పీ చైర్మన్లతో మంగళవారం ఎర్రవెల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో జడ్పీ చైర్మన్లు అందరూ రాష్ట్రం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని , విజయవంతంగా పదవీ కాలాన్ని పూర్తి చేసినందుకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు . భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు . ప్రజా జీవితంలో ఒకసారి నిలిచిన తర్వాత అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేసేటోళ్లే నిజమైన రాజకీయ నాయకులని అన్నారు . పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో అన్నీ సవ్యంగా నడిచాయని పేర్కొంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంటు , తాగు నీటి ఇబ్బందులతో పాటు శాంతి భద్రతల సమస్య తలెత్తి మతకల్లోలాలు కూడా చెలరేగడం బాధ కలిగిస్తున్నదని అన్నారు. అప్పుడు ఉన్న అధికారులే ఇప్పుడు ఉన్నప్పుడు శాంతి భద్రతల సమస్య ఎందుకు వస్తున్నదో ఆలోచించాలన్నారు . గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని పదేళ్లలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందని పేర్కొన్నారు . పార్టీ నాయకులను సృష్టిస్తుంది కాని నాయకులు పార్టీని సృష్టించరని , మంచి యువనాయకత్వాన్ని తయారు చేస్తామని పేర్కొన్నారు . అత్యున్నత పదవులు అనుభవించి పార్టీని వీడుతున్న వారిని నాలుగు రోజులు పదవులు లేకపోతే ఉండలేరా? అని ప్రజలే అసహించు కుంటున్నారని అన్నారు . రాజకీయాల్లో ఉన్న వాళ్లకు సౌజన్యం , గాంభీర్యం ఉండాలని అలా కాకుండా కొందరు కేసీఆర్ ఆనవాళ్లను చెడిపేస్తామంటున్నారని కేసీఆర్ తెలంగాణ తెచ్చిందు కాబట్టి మరి దాన్నే చెడిపేస్తరా అని ప్రశ్నించారు .తాము అధికారంలోకి వచ్చినంక గతంలో వై ఎస్ అమలు చేసిన ఆరోగ్యశ్రీ , ఫీజు రీ అంబర్స్ మెంట్ పథకాలను పేర్లు మార్చకుండా ఇంకా బాగా అమలు చేశామని గుర్తు చేశారు . తెలంగాణ వచ్చే నాటికి చెట్టుకొకడు వుట్టకొకడు అయ్యిండనే బాధతో వ్యవసాయాన్ని స్థిరీకరణ చెయ్యాలని రైతుబంధు పథకాన్ని అద్భుతంగా రైతులందరికీ అందించామన్నారు . ఇప్పుడు ఉన్న ప్రభుత్వం రకరకాల కారణాలతో అసలు ఆ పథకానికే ఎగనామం పెట్టె ప్రయత్నం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఏడాది పొడవునా పంటలను సాగు చేస్తూనే ఉంటారని సాగు లెక్కలు ఇతరత్రా కారణాలు చూవుతూ రైతుబంధు ను అమలు చేస్తే అవినీతి మొదలైతదని అన్నారు . మళ్ళీ బి ఆర్ ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని కొంచెం సమన్వయంతో ఓపిక పట్టాలని అన్నారు . మరో రెండేళ్లలో నియోజకవర్గాల వునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందని తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్య 160 వరకు పెరగొచ్చని అన్నారు . మహిళలకు కూడా ఎక్కువ అవకాశాలు వస్తాయన్నారు . తెలంగాణ వునర్నిర్మాణం ఇంకా జరగాల్సి ఉన్నదని ఈ సారి బి ఆర్ ఎస్ తరవున ఎవరికి బీ ఫామ్ దక్కితే వాళ్లదే విజయమన్నారు . స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కొంచెం కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయన్నారు . పార్టీ అన్ని స్థాయిల్లోని కమిటీల ఏర్పాటు ప్రక్రియను త్వరలో పూర్తి చేస్తామన్నారు . సోషల్ మీడియాను కూడా పటిష్టంగా తయారు చేస్తామన్నారు . బంగ్లాదేశ్ లో షీష్మ అనే ఒక ప్రొఫెసర్ పేద మహిళల కోసం 71 వేల పొదువు సంఘాలను ఏర్పాటు చేసి వారిని ఆదుకున్న విధానం గురించి , జీరో పొల్యూషన్ నగరాల్లో అక్కడి మేయర్లు

ప్రజల్లో మమేకమైన విధానం గురించి కేసీఆర్ వివరించారు. జడ్పీ చైర్మన్ల ఆత్మీయ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి , మాజీ మంత్రి , ఎమ్మెల్యే జి.జగదీష్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు ఆశన్నగారి జీవన్ రెడ్డి , బాల్క సుమన్ , గండ్ర వెంకట రమణారెడ్డి , పైళ్ల శేఖర్ రెడ్డి , చిరుమర్తి లింగయ్య , బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గ్యాదరి బాలమల్లు , మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల స్వీకరణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) దరఖాస్తులను ఇక నుంచి ఆన్ లైన్ లో స్వీకరించనున్నారు. సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందు కోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో వెబ్ సైట్ ను రూపొందించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ వెబ్ సైట్ ను మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పెట్టిన నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు. ఇక ముందు ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులను ఈ వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. సీఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలు తీసుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ సిఫార్సు లేఖ ను జత చేసి అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. అప్లికేషన్ లో సంబంధింత దరఖాస్తు దారుల బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పనిసరిగా ఇవ్వాలి. అప్లోడ్ చేసిన తర్వాత సీఎంఆర్ఎఫ్ కు సంబంధించిన ఒక కోడ్ ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందజేయాల్సి ఉంటుంది. ఆన్ లైన్ ద్వారా అప్లికేషన్ ను సంబంధిత ఉన్నతాధికారులు పంపిస్తారు.

# సీఎంల సమావేశంతో సమస్య పరిష్కారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఇరువురు సీఎంలు కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం జగన్, కేసీఆర్ రాష్ట్రాల ప్రయోజనాల కోసం ఏనాడూ చర్చించలేదని విమర్శ బీఆర్ఎస్ హయాంలో విభజన హామీలు జటిలమయ్యాయని ఆగ్రహం

ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ నెల 6న హైదరాబాద్లో సమావేశం కానున్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఏపీ సీఎం చంద్రబాబు నిన్న లేఖ రాశారు. ఇద్దరు ముఖ్యమంత్రులు సమావేశం కానుండటంపై తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం స్పందించారు.. ఇరువురు సీఎంలు కూర్చొని మాట్లాడుకుంటే రాష్ట్రాల సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో జగన్, కేసీఆర్లు తమ తమ రాజకీయ అవసరాల కోసం మాట్లాడుకున్నారు తప్ప... రాష్ట్రాల ప్రయోజనాల కోసం ఏనాడూ చర్చించలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో విభజన హామీలు జటిలమయ్యాయన్నారు. జల వివాదాలు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల విషయంలో ఉన్న సమస్యలు కూడా త్వరగా పరిష్కారమవ్వాలని ఆకాంక్షించారు.

# రాహుల్ గాంధీ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి

● కాంగ్రెస్ పార్టీ హిందువులను కించపరుస్తుంది ● అయోధ్య గురించి కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు
● కాంగ్రెస్ ప్రభుత్వం హయాలో కాశ్మీర్‌లో ఎన్నో ఆలయాలు కూలగొట్టారు ● మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ నేత లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని బిజెపి నేతలు ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి మాట్లాడారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.ప్రకాష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్వీ సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు మాట్లాడుతూ పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకుడి పదవి రాజ్యాంగబద్ధమైనది. ప్రజలు పార్లమెంటు సభ్యుల నుంచి వాస్తవాలను కోరుకుంటారు. పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నవుడు సహేతుకమైన విమర్శలతో నిర్మాణాత్మకమైన పాత్ర పోషించాలన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంటులో మాట్లాడిన మాటలు దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని, హిందువులను కించపర్చేవిధంగా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు చెప్పారు. హిందువులు హింసను ప్రోత్సహిస్తారంటూ విషం కక్కారు. హిందువులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న అభిప్రాయాన్ని వెల్లగక్కారు. భారతదేశ సంస్కృతి గురించి, అయోధ్య గురించి ఇష్టానుసారంగా మాట్లాడారు. 2004లో నాటి హోంమంత్రి సుశీల్ కుమార్ షిండే లాంటి వారు కొన్ని అంశాలపై ఆవేశంగా మాట్లాడి తప్పులను ఒప్పుకొని క్షమాపణ చెప్పాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక పార్టీ. అబద్ధాలకు తల్లిలాంటిది. ఇందిరాగాంధీ మరణం తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేకమంది సిక్కులను ఊచకోత కోశారు. అనేక దేవాలయాలపై దాడులు జరిగాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కశ్మీర్ లో అనేక దేవాలయాలను కూలగొట్టారు. ఆర్టికల్ 370 ద్వారా హిందూ దళితులకు రిజర్వేషన్ల దక్కకుండా చేసిందని, అసలు రాహుల్ గాంధీ హిందువేనా అని ప్రశ్నించారు. హిందువులు హింసకు పాల్పడుతారంటూ హిందూ సమాజాన్ని కించపర్చిన రాహుల్ గాంధీ ప్రపంచంలోని హిందువులందరికీ క్షమాపణ చెప్పాలి. గత ఎన్నికల్లోనూ బిజెపి రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుశ్చర్యలను సహించేది లేదు. ప్రజాస్వామ్యాన్ని పరిహాస్యం చేసేలా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింవులకు పాల్పడ్డాయి. బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఆధ్యాత్మిక రాజధాని తిరుమల. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆయన ఎస్టేట్ గా మారిపోయిందని, 81 మందితో ధర్మకర్తల మండలి నియమించారు. అందులో చాలామందిపై నేరచరిత్ర కలిగినవారు. కేసుల్లో మునిగినవారేనన్నారు. దేశంలో ఏ ఆలయం నుంచి పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధుల బదలాయింపు జరగదు. టీటీడీ చైర్మన్ గా వ్యవహరించిన కరుణాకర్ రెడ్డి టీటీడీ ఇంజినీరింగ్ వర్క్స్ లో కమీషన్ తీసుకున్నారని గతంలో అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు. జగన్ ప్రభుత్వంలో తిరుమల దేవస్థానం నుంచి నిధులను మున్సిపల్ కార్పొరేషన్ కు బదలాయించే ప్రయత్నం చేశారు. దీనిపై బిజెపి అనేకసార్లు ప్రశ్నించిందన్నారు.

గత ఐదేళ్ల కాలంలో నిధుల మళ్లింవు, అవినీతి నిగ్గుతేల్చేందుకు ఏపీ స్టేట్ విజిలిన్స్ విచారణ జరువుతోందన్నారు. వేంకటేశ్వర స్వామివారి ఖజనా జోలికొచ్చి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన గత వైసీపీ ప్రభుత్వానికి ఇటీవలి ఎన్నికల్లో గుణపాఠం తప్పలేదన్నారు.

# ఈడీ విచారణకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: టిఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని వీటి అధికారులు మంగళవారం విచారించారు. బషీర్బాగ్లోని ఈడీ కార్యాలయంలో ఇవాళ మహిపాల్రెడ్డిని విచారణ జరిపారు. స్టేట్మెంట్ రికార్డ్ అనంతరం ఇటీవల మహిపాల్రెడ్డి ఇంట్లో ఈడీ అధికారుల సోదాలు నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మంగళవారం ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణకు హాజరయ్యారు. బషీర్బాగ్లోని ఈడీ కార్యాలయంలో ఇవాళ మహిపాల్‌రెడ్డిని ఈడీ అధికారులు విచారించారు. స్టేట్మెంట్ రికార్డ్ అనంతరం ఈడీ ఆఫీస్ నుంచి ఆయన వెళ్లిపోయారు. ఇక ఇటీవల మహి పాల్రెడ్డి, ఆయన సోదరుడు గూడెం మహిపాల్‌రెడ్డి, వారి బంధువుల ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం రెండు రోజుల పాటు ఈ తనిఖీలు కొనసాగాయి. కాగా, ఈ సోదాల్లో మైనింగ్ శాఖకు కట్టాల్సిన సీనరేజ్ సొమ్ము రూ. 342 కోట్లు ఎగ్గొట్టారని లెక్కలు తేల్చారు. మైనింగ్ తవ్వకాల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఈడీ ఆయనపై కేసు నమోదు చేసింది. ఆ సొమ్మును ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలని నోటీసులను సైతం జారీ చేశారు. లీజులో లేని భూమిలో అక్రమ మైనింగ్ పాల్పడినందుకు గూడెం మధుసూదనరెడ్డిపై రెవెన్యూ, మైనింగ్ శాఖలు వేర్వేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసులు నమోదు చేశారు.

# కాంగ్రెస్ పాలనలో పల్లె కన్నీరు పెడుతుంది

● కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పాలన పడకేసింది ● గ్రామాల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి
● పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వరా ● సర్పంచులు సమస్యల పరిష్కారానికి గవర్నర్ కలిసే పరిస్థితి
● ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా ● మాజీ మంత్రి హరీష్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ ఏడు నెలల పాలనలో గ్రామాలు, పట్టణాల్లో పాలన పడకేసిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే టి హరీష్ రావు అన్నారు. మంగళవారం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ముఖ్యమని కేసీఆర్ పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలు చేపట్టారని, పారిశుధ్యం పడకేసింది. పట్టించుకోవాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదన్నారు. ఏడు నెలల్లో నయా పైసా కూడా పల్లె, పట్టణాలకు విడుదల చేయలేదు. మేము ప్రతి నెలా నిధులు విడుదల చేశాం అని అన్నారు. బి ఆర్ ఎస్ పాలనలో పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. సర్పంచుల కాలం ముగిసింది. జిల్లా పరిషత్ కాలం ముగుస్తున్నది. ఎన్నికలు నిర్వహించలేదు. నాడు 87 ట్రాక్టర్లు మాత్రమే ఉంటే, నేడు 12,769 పంచాయతీల్లో ట్రాక్టర్లు. దీనదాయల్, సంసద్ ఆదర్శ యోజన అవార్డులు తెలంగాణకు వచ్చాయి. కాంగ్రెస్ పాలనలో పల్లెలు కన్నీరు పెడుతున్నాయి. అస్తవ్యస్తం అవుతున్నాయి. ట్రాక్టర్లు మూలన పడ్డాయి. పెట్రోల్ కూడా పోయించే పరిస్థితి లేక అధికారులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్ టాక్స్ లేదు, బీమా లేదు అని ట్రాక్టర్లు సీజ్ చేస్తున్నరు. పారిశుధ్య కార్మికులు 7 నెలలు జీతాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంట్ బిల్లులు కట్టడం లేదు. ట్రాక్టర్ ఇన్స్టాల్మెంట్ కట్టడం లేదు. గ్రామ పాలన అస్తవ్యస్తం అయ్యింది. పంచాయతీల్లో డబ్బులు లేక చెత్త ఎక్కడిక్కడ పేరుకు పొయ్యింది.

స్పెషల్ డ్రైవ్ కాదు, ఉన్న చెత్త ఎత్తుకోవడం లేదు. ప్రజా పాలనలో పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వరా? జీతాలు లేకుండా వాళ్లు ఎలా బతుకుతారు? ఎందుకు సమీక్షలు చేయడం లేదు. సమయం ఉండటం లేదా. చివరకు గవర్నర్ ను కలిసి సర్పంచులు వినతి ఇచ్చే పరిస్థితి వచ్చింది. వానాకాలం వచ్చింది. పంచాయతీల్లో డబ్బులు లేక ట్రాక్టర్ డీజిల్ పైసలు లేవు, ఫాగింగ్ లేదు, విద్యుత్ నిర్వహణ లేదు. మేము ప్రతి నెలా రూ. 275 కోట్లు, ఏటా రూ. 3330 కోట్లు పల్లెల్లో అభివృద్ధి కోసం ఇచ్చాం.

పట్టణాలకు ఏటా 1700 కోట్లు ఇచ్చే వాళ్ళం. మీరు ఏడు నెలల్లో ఎందుకు ఏడు పైసలు ఇవ్వలేదు. స్థానిక సంస్థలను ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారు మలేరియా, డెంగీ వైరల్ జ్వరాలు ప్రభలితే బాధ్యత ఎవరిది. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి నిధులకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశాం. పల్లె, పట్టణ ప్రగతి కోసం 20 వేల కోట్లు ఖర్చు చేశాము. ఎంత దారుణం అంటే ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు కూడా జీతం రాలేదు.

రిటైర్మెంట్ శాలువాలు కప్పుకొని జీతాలు రాలేదు అని అంటున్నారు. తక్షణం పారిశుద్ధ్య కార్మికులకు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ లకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజా పాలన, ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా? అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడి అని పోస్ట్ పెట్టి కృషి చేస్తే నిర్వీర్యం చేస్తున్నారు.

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, చేసిన పనులకు గాను సర్పంచులకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి.. పారిశుద్ధ్యం పెంపొందించాలని, మీకు ఏదైనా కష్టం ఉంటే అధికారులకు చెప్పండి. వారు వినకుంటే మాకు చెప్పండి. మీ తరువున పోరాటం చేస్తం. అండగా ఉంటామన్నారు. చావుకు కారణమైన వారిపై కేసులు నమోదు చేయకుండా, వీడియో తీసిన వారి మీద కేసులు పెడతారట అని అన్నారు. ఆ రైతు నేరుగా మీ పేరు చెప్పారు రేవంత్ రెడ్డి గారు. ఆ రైతు తరువున రేవంత్ రెడ్డి కి చెబుతున్నామన్నారు. అరెస్టు చేసి కేసులు పెట్టి, ఆయన భూమి ఆయనకు అప్పగించాలని డిమాండ్ చేశారు.. ప్రభాకర్ కుటుంబానికి 25 లక్షల ఎక్సగ్రెసియా, కుటుబంలో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. వాస్తవాలు తెలిసేలా, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకునేలా ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సమస్యల మీద లేఖ రాశారు సంతోషమని స్పష్టం చేశారు. రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్ళలో 7 మండలాలు, లోయర్ సీలేరు ఏపీలో కలిపారు. కెసిఆర్ నాడు తీవ్రంగా స్పందించి, నిరసన తెలిపారని గుర్తు చేశారు. బిల్లు పెట్టింది బిజెపి, మద్దతు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. మీ సహచరుడు మీదనే ఎన్డీయే ప్రభుత్వం ఆధారపడింది. చంద్రబాబు మీద ఒత్తిడి చేసి 7 మండలాలు, లోయర్ సీలేరు మనకు వచ్చేలా చేయాలి. ఆ తర్వాత విభజన హామీల గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

## మహాత్మాగాంధీ యూనివర్సిటీ విద్యార్థులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రెండవ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ పరీక్షా సమయంలో డీఎస్సీ గ్రూప్ 2 సెట్ నెట్ పరీక్షలు ఉండడంతో వాయిదా వేయాలని అనేక మార్లు రిజిస్టర్ ని విన్నవించుకున్న పట్టించుకోకపోవడంతో యూనివర్సిటీ విద్యార్థులందరూ కలిసి అద్దంకి జాతీయ రహదారిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు పట్ల వివక్షత చూపిస్తుందని ఇన్చార్జి వైస్ ఛాన్స్ లర్ నవీన్ మిట్టల్ నల్గొండ జిల్లా మంత్రి తక్షణమే ప్రభుత్వం యూనివర్సిటీలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని యూనివర్సిటీ విద్యార్థులు తెలిపారు.

# ప్రభుత్వ వెబ్‌సైట్‌లలో ముఖ్యమైన కంటెంట్ అదృశ్యం

## సీఎస్‌కు కేటీఆర్ ఫిర్యాదు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తక్షణమే జోక్యం చేసుకోవాలంటూ శాంతికుమారికి విజ్ఞప్తికి ఎమ్మెల్యే టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమైన సమాచారం కనిపించకుండా చేశారని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా సమాచారం కనిపించకుండా చేశారని అనుమానం కేసీఆర్ పాలనకు సంబంధించిన వేల ఫొటోలు, వీడియోలు, సమాచారాన్ని తొలగించాలని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వ వెబ్ సైట్లతో పాటు పలు సోషల్ మీడియా హ్యాండిల్స్లో ముఖ్యమైన సమాచారం కనిపించడం లేదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు. తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. 2023 డిసెంబర్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వ వెబ్సైట్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్లోని ముఖ్యమైన సమాచారాన్ని కనిపించకుండా చేశారని పేర్కొన్నారు. కొన్ని ముఖ్యమైన వెబ్సైట్లను పూర్తిగా తొలగించారన్నారు. ప్రభుత్వ ఏర్పాటు ప్రారంభంలో మెయింటెనెన్స్ ఇష్యూ పేరిట ఆ ప్రముఖ సైట్లను ప్రజలకు దూరంగా ఉంచినట్లు తెలిపారు. కానీ ఉద్దేశపూర్వకంగానే చేసినట్లుగా కనిపిస్తోందన్నారు. ఈ వెబ్సైట్ల నుంచి ముఖ్యమైన సమాచారం అదృశ్యం కావడం, కొన్ని వెబ్సైట్లు మాయం కావడం వెనుక పాలకుల హస్తం ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. 2014 జూన్ నుంచి 2023 డిసెంబర్ వరకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించారని... కేసీఆర్ పరిపాలనకు సంబంధించిన వేల ఫొటోలు, వీడియోలు, ముఖ్యమైన సమాచారాన్ని వెబ్సైట్లతో పాటు సోషల్ మీడియా ఖాతాల్లో నుంచి తొలగించారని తెలిపారు. ముఖ్యమైన కంటెంట్ను ఆర్కైవ్స్లో భద్రపరచాలని కానీ ఇలా తొలగించడం సరికాదన్నారు. ఈ విలువైన ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడాన్ని భవిష్యత్తు తరాలు క్షమించవన్నారు. కాబట్టి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తక్షణమే స్పందించి, ఈ విలువైన సమాచారాన్ని కాపాడే బాధ్యత తీసుకోవాలన్నారు. ఏయే వెబ్సైట్లు, సోషల్ మీడియా ఖాతాలు తొలగించారనే వివరాలను త్వరలోనే మీకు పంపిస్తానని తెలిపారు. ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

## స్పందించని సీఎం ప్రభుత్వం..

# దీక్ష విరమించిన మోతీలాల్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మోతీలాల్ దీక్ష ప్రారంభించారు. 9 రోజులు అయినా ప్రభుత్వం స్పందించలేదు. ఆరోగ్యం విషమిస్తుండడంతో దీక్ష విరమణ చేస్తూ ప్రత్యక్ష పోరాటాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగుల సమస్య పరిష్కారం కోసం నిరాహార దీక్ష చేపట్టిన ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత మోతీలాల్ నాయక్ దీక్ష విరమించారు. గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాలు పెంచడంతోపాటు గ్రూప్1లో 1:100 రేషియోలో భర్తీ మోతీలాల్ డిమాండ్ చేశారు. తొమ్మిది రోజులుగా గాంధీ ఆసుపత్రిలో దీక్ష చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం, ఆరోగ్యం క్షీణించడం, కిడ్నీలు, కాలేయం దెబ్బతినే అవకాశం ఉండడంతో దీక్ష విరమించినట్టు మోతీలాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించినా నిరుద్యోగుల సమస్య మాత్రం పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాడతామని, రేపటి నుంచి పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని తెలిపారు.

# నీటి అలలపై ఆడే ఆట

# సెయిలింగ్



## గాలి గమనంతో పోటీ పడే ఆట ఆరంభం

## హుస్సేన్ సాగర్ వేదికగా.. 38వ హైదరాబాద్ సెయిలింగ్ వీక్

**గాలి గమనంతో పోటీ పడుతూ.. నీటి అలలపై ఆడే ఆట సెయిలింగ్. హుస్సేన్ సాగర్ వేదికగా.. 38వ హైదరాబాద్ సెయిలింగ్ వీక్ జరుగుతోంది. ఈ పోటీలు పర్యాటకులను నగరవాసులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే చాలు.. హుస్సేన్ సాగర్ లో జరిగే సైలింగ్ పోటీలంటే సిటిజనులకు.. ఎంతో క్రేజ్. సీతాకోక చిలుకల్లా హుస్సేన్ సాగర్ లో చక్కర్లు కొడుతున్న సెయిలింగ్ బోట్లను చూసి తన రోజువారీ శ్రమల్ని మర్చిపోయి ఉత్సాహంగా ఫీలవుతుంటారు నగర వాసులు.**



హుస్సేన్ సాగర్లో "హైదరాబాద్ సెయిలింగ్ వీక్" పోటీలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం నుంచి ఈనెల 7వ తేదీ వరకు హుస్సేన్ సాగర్లో సందడి వాతావరణం నెలకొంది ."సెయిలింగ్ క్రీడలలో రారాజు, ఇది మీరు వర్సెస్ ప్రకృతి. సెయిలింగ్ అనేది ధ్యానం లాంటిది. మరే ఇతర క్రీడ కూడా సవాలుగా మరియు పోటీగా ఉండదు. ఒక అథ్లెట్ తన పరుగును నియంత్రించగలడు మరియు కార్ రేసర్ కారు వేగాన్ని నియంత్రించగలడు, కానీ ఇక్కడ, మీరు గాలిని నియంత్రించలేరు. ఇది మీ సహనం, నైపుణ్యం మరియు శిక్షణకు పూర్తి పరీక్ష. మొ ఛాంపియన్షిప్ చాలా ముఖ్యమైనది, ఇది ర్యాంకింగ్ ఈవెంట్గా ఉంటుంది, అంటే నావికుల పనితీరు ర్యాంక్ చేయబడుతుంది, దాని ఆధారంగా జాతీయ జట్టుకు ఎంపిక చేయబడుతుంది. రేసులు జూలై 01 నుండి ప్రారంభమై జూలై 08 వరకు కొనసాగుతాయి. ముగింపు వేడుక మరియు బహుమతి పంపిణీ జూలై 07 న జరుగుతుంది.

ఇప్పటికే నీటి అలలపై తెరచాప పడవలతో క్రీడాకారులు ఔరా అనిపిస్తున్నారు. ఏడో తేదీ వరకు సందర్శకులకు ఈ పోటీలు కనువిందు చేయనున్నాయి. ఈ మెగా ఈవెంట్ను ఈఎమ్ఈ సెయిలింగ్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ జె.ఎస్.సిధాన ప్రారంభించారు



లేజర్ స్టాండర్డ్, లేజర్ రేడియల్, లేజర్ 4.7 మూడు విభాగాలుగా జరిగే పోటీల్లో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి మొత్తం 100 మందికి పైగా సెయిలర్లు పోటీ పడే అవకాశముంది.



### సర్వత్రా ఆసక్తి

సెయిలింగ్ బోట్లకు సంబంధించి హైదరాబాద్, సికింద్రాబాద్ వాసులు అందరూ ఎదురుచూసే ఇటువంటి గొప్ప ఈవెంట్ను ప్లాన్ చేసినందుకు సెయిలింగ్ అసోసియేషన్ను అభినందిస్తు న్నారు. ఈ క్రీడల్లో పాల్గొనడానికి రాష్ట్ర యువతను ప్రోత్సహించిన తెలంగాణ స్పోర్ట్ అసోసియేషన్ను కూడా అభినందిస్తున్న ట్లు పేర్కొన్నారు. సెయిలింగ్ నావికులు వివిధ జాతీయ, అంతర్జాతీయ ఫోరంలలో దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి, భవిష్యత్తులో దేశానికి అవార్డులు తీసుకురావడానికి ఇలాంటి రెగ ట్టా క్రీడలు మార్గం సుగమం చేస్తాయని పేర్కొన్నారు. వివిధ 11 క్లబ్ల నుండి అన్ని రాష్ట్రాల నుండి మొత్తం 89 మంది పాల్గొనేవారు తమ పేర్లను నమోదు చేసుకున్నారని, వారిలో 11 మంది మహిళలు కాగా 17 మంది తెలంగాణ నుండి పాల్గొంటున్నా రు. వారం పాటు అలరించే ఈ ఈవెంట్ 9న ముగియనుంది



## వివిధ విభాగాలలో పోటీ

లేజర్, లేజర్ స్టాండర్డ్, లేజర్ రేడియర్, లేజర్ 4.7 విభాగాల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు చెబుతున్నారు నిర్వాహకులు. నిర్ణీత సమయంలో గాలి గమనాన్ని వాడుకుంటూ.. ఆటను పూర్తి చేసిన వారిని విజేతలుగా నిర్ణయిస్తారు. ఈ పోటీల్లో మెన్స్- విమెన్స్- చిల్డ్రన్- విభాగాలున్నాయి ఆప్టిమిస్ట్, లేసర్, ఒమెగా, పికో, లేసర్ స్టాండర్డ్ వంటి ఐదు రకాల ఒలంపిక్ కెటగిరీల్లో పోటీలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పోటీల్లో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన 100మందికి పైగా క్రీడాకారులు బరిలోకి దిగారు. ఈ సెయిలింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన ప్లేయర్లు.. ఒలంపిక్స్కు వెళ్లే అవకాశం ఉండడంతో పెద్దఎత్తున క్రీడాకారులు పోటీ పడుతున్నారు. హైదరాబాద్ నడిబొట్టున హుస్సేన్ సాగర్లో వందలాది పడవలు తెరచాపలతో కనువిందు చేస్తుండడంతో పోటీలు చూసేందుకు జనం బారులు తీరుతున్నారు.







## సూర్యకుమార్ పట్టింది క్లియర్ క్యాచ్...




టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లో భారత స్టార్ ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ పట్టిన క్యాచ్పై దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్లో దక్షిణాఫ్రికా విజయానికి ఆఖరి ఓవర్లో 16 పరుగులు చేయాల్సిన పరిస్థితుల్లో సూర్యకుమార్ స్టన్నింగ్ క్యాచ్తో మ్యాచ్ను మలుపు తిప్పాడు. హార్దిక్ పాండ్యా వేసిన ఆఖరి ఓవర్లో ఫుల్టాస్గా వేసిన తొలి బంతిని డేవిడ్ మిల్లర్ లాంగాఫ్ దిశగా భారీ షాట్ కొట్టాడు.దాదాపు సిక్సర్గా దూసుకెళ్లిన ఈ బంతిని సూర్య బౌండరీ లైన్పై చాకచక్యంగా అందుకున్నాడు. ముందుగా సిక్సర్ను అడ్డుకొన్న సూర్య, తర్వాత సమన్వయం కోల్పోవడంతో బంతి గాల్లోకి విసిరేశాడు. ఆ తర్వాత బౌండరీ రోప్ దాటి, మళ్లీ మైదానంలోకి వచ్చి బంతిని అందుకున్నాడు. ఈ క్యాచ్ మ్యాచ్ను మలుపు తిప్పింది. అయితే, ఈ క్యాచ్ అందుకునే క్రమంలో సూర్య బౌండరీ లైన్ తాకాడనేది కొందరి వాదన. బౌండరీ రోప్ కదలడం వీడియోలో కనిపిస్తుందని పలువురు సోషల్ మీడియా వేదికగా కామెంట్ చేశారు. అంతేకాకుండా ఉద్దేశపూర్వంగా బౌండరీ లైన్ జరిపారని, తెల్లని లైన్ ఇందుకు నిదర్శనమని చెప్పుకొచ్చారు. అయితే, ఈ ఆరోపణల్లో నిజం లేదు. ఎందుకంటే భారత్ బ్యాటింగ్ చేసిన సమయంలో కూడా బౌండరీ వద్ద ఆ వైట్ లైన్ ఉంది.

మైదానంలో పిచ్ మారినప్పుడు అందుకు తగ్గట్లు బౌండరీ లైన్ను అడ్జస్ట్ చేయడం జరుగుతుందట. గత మ్యాచ్లో బౌండరీ లైన్ ముందుకు ఉంది. అయితే, ఫైనల్లో పిచ్ మారడంతో బౌండరీ లైన్ను అడ్జస్ట్ చేయడంతో వైట్ లైన్ మార్క్ కనిపించింది. అలాగే సూర్య క్యాచ్ పట్టిన సమయంలో కూడా రోప్ను తాకలేదు. దాంతో సూర్య పట్టింది క్లియర్ క్యాచ్ అని స్పష్టమవుతోంది. ఇదే విషయాన్ని మ్యాచ్ సమయంలో కామెంటరీ బాక్సులో ఉన్న రజనీస్ గుప్తా అనే వ్యక్తి కూడా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు.

### జింబాబ్వే పర్యటన నుంచి ఆ ముగ్గురిని తప్పించిన బీసీసీఐ...

# కేకేఆర్ పేసర్‌కు లక్కీ ఛాన్స్!

జింబాబ్వే పర్యటనకు ఎంపిక చేసిన భారత జట్టులో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ పర్యటనలోని ఐదు టీ20ల సిరీస్ కోసం భారత సెలెక్షన్ కమిటీ 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ఇప్పటికే ప్రకటించింది. శుభ్మన్ గిల్ను సారథిగా ఎంపిక చేసింది.

టీ20 ప్రపంచకప్ ఆడిన సీనియర్ ఆటగాళ్లందరినీ ఈ పర్యటనకు దూరంగా ఉంచిన సెలెక్షన్ కమిటీ.. ఆ టోర్నీలో బెంచ్కు పరిమితమైన యశస్వి జైస్వాల్, శివమ్ దూబే, సంజూ శాంసన్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్లను మాత్రం ఎంపిక చేసింది.

ఇప్పటికే శుభ్మన్ గిల్ సారథ్యంలోని కుర్రాళ్లతో కూడిన జట్టు మంగళవారమే జింబాబ్వేకు చేరుకుంది. అయితే భారీ తుఫాను కారణంగా ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు బార్బోడస్లోనే చిక్కుకుపోయింది. రోహిత్ సారథ్యంలోని ప్రపంచకప్ టీమ్ ఇంకా టీమిండియా రాలేదు. దాంతో ఈ జట్టులోనే ఉన్న శివమ్ దూబే, సంజూ శాంసన్, యశస్వి జైస్వాల్లను జింబాబ్వే పర్యటన నుంచి తప్పిస్తున్న బీసీసీఐ తెలిపింది.

వీరి స్థానాల్లో తొలి రెండు టీ20లకు కేకేఆర్ యువ పేసర్ హర్షిత్ రాణా, సాయి సుదర్శన్, జితేశ్ శర్మలను ఎంపిక చేసింది. తొలి రెండు టీ20లు ముగిసిన అనంతరం శివమ్ దూబే, సంజూ శాంసన్, యశస్వి జైస్వాల్ టీమిండియాతో కలుస్తారని స్పష్టం చేసింది. ఈ మేరకు మంగళవారం బీసీసీఐ ఓ ప్రకటనను విడుదల చేసింది.

టీ20 ప్రపంచకప్ రిజర్వ్ ప్లేయర్లుగా ఎంపికైన రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్లను మాత్రం తొలి రెండు టీ20లకు ఎంపిక చేశారు. ఈ ఇద్దరూ ప్రస్తుతం భారత జట్టుతో ఉన్నారా? లేక స్వదేశం వచ్చేసారా? అనేదానిపై క్లారిటీ లేదు. జూలై 6న తొలి టీ20, జూలై 7న రెండో టీ20 జరగనుండగా.. జూలై 10, 13, 14న చివరి మూడు టీ20లు జరగనున్నాయి.

జింబాబ్వేతో తొలి రెండు టీ 20లకు భారత జట్టు: శుభ్మన్ గిల్(కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, ఆవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్, ముఖేష్ కుమార్, తుషార్ దేశ్పాండే, సాయి సుదర్శన్, జితేశ్ శర్మ(కీపర్), హర్షిత్ రాణా

# మరిచిపోలేని విజయం..

### ఫేర్‌వెల్ స్పీచ్‌లో రాహుల్ ద్రవిడ్ భావోద్వేగం



టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్ 2024తో హెడ్ కోచ్గా అతని పదవి కాలం ముగియడంతో డ్రెస్సింగ్ రూమ్లో జట్టు విజయాన్ని, ఆటగాళ్లను ఉద్దేశించి చివరిసారిగా మాట్లాడాడు. ఈ సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలిపిన రాహుల్ ద్రవిడ్.. ఎమోషనల్ స్పీచ్తో టీమిండియాకు గుడ్బై చెప్పాడు. ఈ వీడియోను బీసీసీఐ తాజాగా విడుదల చేయగా వైరల్ అయ్యింది.బార్బోడస్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్లో టీమిండియా 7 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించి విశ్వవిజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ గెలుపుతో 11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు టీమిండియా తెరదించింది. చివరగా ధోనీ సారథ్యంలో 2013 ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన టీమిండియా.. మళ్లీ ఇన్నాళ్లు ఐసీసీ టైటిల్ ముద్దాడింది. ప్లేయర్గా ప్రపంచకప్ సాధించలేని రాహుల్ ద్రవిడ్ కోచ్గా ఆ ముచ్చట తీర్చుకున్నాడు. 2021 టీ20 ప్రపంచకప్ పరాజయం అనంతరం రాహుల్ ద్రవిడ్.. టీమిండియా హెడ్ కోచ్గా బాధ్యతలు చేపట్టాడు. అతని పర్యవేక్షణలో టీమిండియా టీ20 ప్రపంచకప్ 2022 సెమీస్లో, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ 2023 ఫైనల్లో, వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో ఓటమిపాలైంది. ఈ టీ20 ప్రపంచకప్ ముందే టీమిండియా హెడ్ కోచ్ పదవికి రాహుల్ ద్రవిడ్ గుడ్బై చెప్పాడు. ఓడినా.. గెలిచినా ఇదే నా చివరి టోర్నీ అని చెప్పాడు. మొత్తానికి ఈ టోర్నీలో టీమిండియా అసాధారణ ప్రదర్శనతో విజేతగా నిలిచింది. టీమిండియా ఆటగాళ్లు సైతం రాహుల్ ద్రవిడ్కు ప్రపంచకప్ టైటిల్తో వీడ్కోలు పలికారు. డ్రెస్సింగ్ రూమ్లో రాహుల్ ద్రవిడ్ ఆఖరి సరిగా మాట్లాడాడు.'నిజం చెప్పాలంటే ఏం మాట్లాడాలో నాకు తెలియడం లేదు. మన జీవిత కాలంలో ఈ క్షణాలు ఎప్పటికీ గుర్తుండి పోతాయి. ఇంత గొప్ప విజయం అందించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు. ఎన్నో త్యాగాలు చేసి మీరంతా ఇంత దూరం వచ్చారు. మనందరి కష్టానికి తగ్గ ఫలితం వచ్చింది. ఏ ఆటగాడైనా తాను చేసిన పరుగులు, సెంచరీలు గుర్తు పెట్టుకోడు. కానీ ఇలాంటి విజయాలు జీవితాంతం గుర్తుంటాయి.జట్టు ప్రయాణంలో ఒడిదొడుకులు ఎదురైనా.. పోరాడిన విధానం అద్భుతం. మన విజయం పట్ల యావత్ భారత్ గర్విస్తోంది. జట్టులోని ప్రతీ ఒక్కరికి థ్యాంక్స్. కెప్టెన్ రోహిత్ శర్మకు ప్రత్యేక ధన్యవాదాలు. కోచ్గా కొనసాగాలని ఒప్పించినందుకు కృతజ్ఞతలు. ఈ ప్రయాణంలో మన మధ్య ఎన్నో చర్చలు జరిగాయి. కొన్నిటికీ ఏకీభవిస్తే.. మరికొన్నింటికి విభేదించావు.'అని రాహుల్ ద్రవిడ్ చెప్పుకొచ్చాడు.

# ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నా.. ఈ బాధను వర్ణించలేను



టీ20 ప్రపంచకప్ 2024 ముగిసి రెండు రోజులు అవుతున్నా తమ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నానని సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ అన్నాడు. గత శనివారం జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్లో సౌతాఫ్రికా 7 పరుగుల తేడాతో టీమిండియా చేతిలో ఓడిన విషయం తెలిసిందే.

ఆఖరి ఓవర్లో సఫారీ విజయానికి 16 పరుగులు అవసరమవ్వగా.. డేవిడ్ మిల్లర్ తొలి బంతికే ఔటయ్యాడు. భారీ సిక్సర్ కొట్టే క్రమంలో సూర్యకుమార్ యాదవ్ సెన్సేషనల్ క్యాచ్కు వెనుదిరిగాడు.

డేవిడ్ మిల్లర్ నాటౌట్గా నిలిచినా.. ఆ బంతి సిక్సర్గా వెళ్లినా.. ఈ మ్యాచ్లో సౌతాఫ్రికా సునాయసంగా విజయం సాధించేది. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత తొలిసారి ఫైనల్ చేరిన సఫారీ టీమ్.. తృటిలో టైటిల్ను చేజార్చుకుంది.

ఈ పరాజయం అనంతరం డేవిడ్ మిల్లర్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ఓటమిని తట్టుకోలేక కన్నీటి పర్యంతమయ్యాడు. తన సతీమణి భుజాలపై తలపెట్టి ఏడ్చాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలు వీడియోలు వైరల్ అయ్యాయి. తన వల్లే సౌతాఫ్రికా ఓడిందనే బాధ అతన్ని బాగా వెంటాడుతోంది. తాజాగా తమ పరాజయంపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన డేవిడ్ మిల్లర్.. ఈ బాధను వర్ణించలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు.

'నేను తీవ్ర నిరాశకు గురయ్యాను. ఫైనల్ ముగిసి రెండు రోజులు గడిచినా.. ఈ ఓటమిని జీర్ణించుకోవడం చాలా కష్టంగా ఉంది. ఈ బాధను వర్ణించలేకపోతున్నాను. ఈ టోర్నీలో మా జట్టు కనబర్చిన పోరాటం పట్ల గర్వంగా ఉంది.

ఈ నెలలో ఎన్నో ఒడి దొడుకులు మధ్య మా జట్టు ప్రయాణం అద్భుతంగా సాగింది. మేం ఎంతో బాధను భరించాం. కానీ ఈ జట్టు అద్భుతంగా పుంజుకుంటుందనే నమ్మకం నాకుంది.'అని డేవిడ్ మిల్లర్ తన ఇన్స్టాగ్రామ్ పోస్ట్లో పేర్కొన్నాడు.

ఈ టోర్నీలో సౌతాఫ్రికా అద్భుత ప్రదర్శన కనబర్చింది. ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరింది. గతంలో ఏడు సార్లు సెమీఫైనల్లో ఓడిన సౌతాఫ్రికా.. ఈసారి సంచలన ప్రదర్శనతో ఫైనల్కు అర్హత సాధించింది. కానీ ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది.

ఈ ఓటమితో 35 ఏళ్ల డేవిడ్ మిల్లర్ టీ20 ఫార్మాట్ నుంచి తప్పుకుంటాడనే ప్రచారం జోరుగా సాగుతోంది.

ఇప్పటికైతే డేవిడ్ మిల్లర్ తన రిటైర్మెంట్ గురించి ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

### గుండెపోటుతో

## 17 ఏళ్ల బ్యాడ్మింటన్ ప్లేయర్ మృతి!



ఆసియా జూనియర్ ఛాంపియన్షిప్ బ్యాడ్మింటన్ టోర్నీలో విషాదం చోటు చేసుకుంది. ఇండోనేషియా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో చైనా షట్లర్ జాంగ్ జిజీ(17) మ్యాచ్ ఆడుతూనే గుండెపోటుకు గురై మరణించాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ మ్యాచ్లో జపాన్ ప్లేయర్ కజుమా కవానోతో జాంగ్ జిజీ పోటీ పడ్డాడు.మ్యాచ్ జరుగుతుండగానే ఒక్కసారిగా గుండెపోటుకు గురైన అతను కోర్టులోనే కుప్పకూలాడు. అయితే జాంగ్ జిజీ గుండెపోటును మ్యాచ్ రిఫరీ పసిగట్టలేకపోయాడు. దాంతో ఫిజియోలు ఆలస్యంగా వచ్చిన అతన్ని పరిశీలించారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడాన్ని గమనించి టోర్నీ నిర్వాహకుల సాయంతో ఆసుపత్రికి తరలించారు. కానీ జాంగ్ జీజీ అప్పటికే మృతి చెందాడని వైద్యులు ప్రకటించారు.

జాంగ్ జిజీ గతేడాదే చైనా జూనియర్ జట్టులో చేరాడని అతడి సహచరులు మీడియాకు తెలిపారు. 17 ఏళ్ల జాంగ్ జిజీ ఆకస్మికిక మరణంతో చైనా బ్యాడ్మింటన్ అభిమానులు విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది.

17 ఏళ్ల వయసులోనే జిజీ గుండెపోటుతో మరణించడం విచారకరమని భారత బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు ట్విటర్ వేదికగా సంతాపం ప్రకటించింది. ప్రతిభావంతమైన ప్లేయర్ ను కోల్పోయామంటూ ఆసియా, ఇండోనేసియా బ్యాడ్మింటన్ అసోసియేషన్స్ ఓ ప్రకటనలో విచారం వ్యక్తం చేసాయి.

### కోహ్లీ జిడ్డు బ్యాటింగ్ వల్లే

# టీమిండియా గెలిచింది



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై పాకిస్థాన్ వెటరన్ క్రికెటర్ అహ్మద్ షెహ్జాద్ ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లీ తమ తరం దిగ్గజమని కొనియాడాడు. టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. సౌతాఫ్రికాతో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో సమష్టిగా రాణించిన టీమిండియా 7 పరుగుల తేడాతో గెలుపొందింది.

ఈ విజయంతో 11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత టీమిండియా ఐసీసీ టైటిల్ను అందుకుంది. ఫైనల్లో టాప్-3 బ్యాటర్లు విఫలమైన వేళ విరాట్ కోహ్లీ అసాధారణ ఇన్నింగ్స్ ఆడాడు. ఆచితూచి బ్యాటింగ్ చేసిన కోహ్లీ 76 పరుగులతో జట్టుకు భారీ స్కోర్ అందించాడు. ఈ టోర్నీలో టీమిండియా విజేతగా నిలవడంపై స్పందించిన షెహ్జాద్ అహ్మద్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

కోహ్లీనే గెలిపించాడు..

విరాట్ కోహ్లీ అసాధారణ బ్యాటింగ్తోనే టీమిండియా విజేతగా నిలిచిందని చెప్పాడు. కోహ్లీనే 76 పరుగులు చేయకపోతే టీమిండియాకు ఘోర పరాజయం ఎదురయ్యేదని అభిప్రాయపడ్డాడు. క్లిష్టపరిస్థితుల్లో తన అనుభవాన్ని ఉపయోగించి మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడాడని కొనియాడాడు.

కోహ్లీ ఓ దిగ్గజమని, అతనితో ఎవరూ పోటీ పడలేరని చెప్పాడు. ఎవరూ కూడా బాబర్ ఆజామ్ను కోహ్లీతో పోల్చవద్దని, అతని కాలి గోటికి కూడా బాబర్ సరిపోడని ఘాటుగా వ్యాఖ్యానించాడు.

ఈ జనరేషన్ దిగ్గజం..

'మా జనరేషన్లో విరాట్ కోహ్లీ ఓ దిగ్గజం. మైదానంలో అడుగుపెట్టిన ప్రతీసారి అతను ఒకే ఉత్సాహంతో బ్యాటింగ్ చేస్తాడు. తన ఆఖరి టీ20 మ్యాచ్లోనూ కోహ్లీ అదే జోరు కొనసాగించాడు. లాంగాన్, లాంగాఫ్లో ఫీల్డింగ్ చేసిన కోహ్లీ.. వికెట్ పడిన ప్రతీసారి సంబరాలు చేసుకున్నాడు. టీ20 ప్రపంచకప్ 2024 టోర్నీ మొత్తం అతను పరుగులు చేయలేదు.

కానీ దేవుడి రాసిన రాతనో ఏమో కానీ కీలక ఫైనల్లో మాత్రం సత్తా చాటాడు. మిగతా బ్యాటర్లంతా విఫలమైనా వేళ సూపర్ బ్యాటింగ్తో రాణించాడు. విరాట్ కోహ్లీ ఆసాధారణ ఇన్నింగ్స్ ఆడకపోయి ఉంటే టీమిండియా ప్రపంచకప్ గెలిచేది కాదు. టీ20 క్రికెట్లో అతను గొప్ప వారసత్వాన్ని మిగిల్చాడు.

కోహ్లీతో ఎవరూ సరితూగరు..

అతని స్థానాన్ని భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్న భారత క్రికెట్కు గుడ్ లక్. కోహ్లీతో మరే ఆటగాడిని పోల్చవద్దు. బాబర్ ఆజామ్ అతని కాలి గోటికి కూడా సరిపోడు.'అని అహ్మద్ షెహ్జాద్ మీడియా ప్రతినిధులతో అన్నాడు.

# నితీష్ కుమార్ రెడ్డికి జాక్‌పాట్.. కోట్లలో ఆదాయం!




టీమిండియా యువ క్రికెటర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డికి జాక్పాట్ లభించింది. ఐపీఎల్ 2024 సీజన్లో సన్రైజర్స్ హైదరాబాద్ తరఫున సంచలన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ ఆంధ్ర కుర్రాడు.. ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డును కూడా సొంతం చేసుకున్నాడు. ఈ ప్రదర్శనతోనే జింబాబ్వే పర్యటనకు వెళ్లే భారత జట్టులోనూ చోటు దక్కించుకున్నాడు. కానీ దురదృష్టవశాత్తు గాయం కారణంగా చివరి నిమిషంలో జట్టు నుంచి తప్పుకున్నాడు.

టీమిండియాకు ఆడే అవకాశాన్ని చేజార్చుకున్న నితీష్ కుమార్ రెడ్డికి అదిరిపోయే ఆఫర్ లభించింది. ప్రముఖ స్పోర్ట్స్ బ్రాండ్ కంపెనీ 'పుమా' నితీష్ కుమార్ రెడ్డిని తమ ప్రచారాకర్తగా నియమించుకుంది. ఐపీఎల్ 2024లో సత్తా చాటిన నితీష్ కుమార్ రెడ్డితో పాటు రియాన్ పరాగ్లను తరం బ్రాండ్ అంబాసిడర్లుగా ఎంపిక చేసింది.

ఇప్పటికే విరాట్ కోహ్లీ, మహమ్మద్ షమీ పుమా ఉత్పత్తులకు ప్రచారం కల్పిస్తుండగా.. తాజాగా రియాన్ పరాగ్, నితీష్ కుమార్ రెడ్డిలు వారి సరసన చేరారు. బ్రాండ్ అంబాసిడర్గా వ్యవహరించినందుకు నితీష్ కుమార్ రెడ్డి, రియాన్ పరాగ్లకు భారీ మొత్తంలో పుమా కంపెనీ డబ్బులు ఇవ్వనుంది. కుర్రాళ్ల కెరీర్కు ఈ డబ్బు ఎంతగానో ఉపయోగపడనుంది.

గువహతికి చెందిన 22 ఏళ్ల రియాన్ పరాగ్.. ఐపీఎల్లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అద్భుత ప్రదర్శన కనబర్చాడు.

అత్యధిక పరుగులు చేసిన అనామక ప్లేయర్గా గుర్తింపు పొందాడు. భారత అండర్ 19 జట్టు తరఫున కూడా అద్భుత ప్రదర్శన కనబర్చాడు. 21 ఏళ్ల ఆంధ్రప్రదేశ్ ఆల్రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి.. ఐపీఎల్లో అద్భుత ప్రదర్శన కనబర్చి ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డ్ అందుకున్నాడు.

ఐపీఎల్ 2024 సీజన్లో మొత్తం 13 మ్యాచ్లు ఆడిన నితీష్ కుమార్ రెడ్డి 33.67 సగటుతో 303 పరుగులు చేశాడు. 142.92 స్ట్రైక్రేట్తో రెండు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. రాజస్థాన్ రాయల్స్తో జరిగిన లీగ్ మ్యాచ్లో కీలక బ్యాటర్లంతా విఫలమైన వేళ నితీష్ కుమార్ రెడ్డి(76 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. బౌలింగ్లోనూ 3 వికెట్లు తీసాడు.

పుమా ప్రచారకర్తల జాబితాలో ఇప్పటికే విరాట్ కోహ్లీ, మహమ్మద్ షమీ, కరీనా కపూర్, హర్మన్ప్రీత్ కౌర్, మేరీ కోమ్, అవని లఖేరా, జనరేషన్ సెన్సేషన్ ఇబ్రహీమ్ అలీ ఖాన్, శనన్య కపూర్లు ఉండగా.. తాజాగా నితీష్ కుమార్ రెడ్డి, రియాన్ పరాగ్ చేరారు. వీళ్లు పుమాకు సంబంధించిన స్పోర్ట్స్ ఉత్పత్తులను ప్రచారం చేయనున్నారు.

పుమా ప్రచారకర్తగా ఎంపికవ్వడంపై నితీష్ కుమార్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశాడు.

'పుమాతో ఒప్పందాన్ని గొప్ప మైలురాయిగా భావిస్తున్నాను. మైదానం లోపలా, బయటా స్పోర్ట్స్ బ్రాండ్కు ప్రచారకర్తగా వ్యవహరించేందుకు ఆసక్తిగా ఉన్నాను. అదే అభిరుచి, నిబద్ధదతో అథ్లెట్ల కలలను సాకారం చేసేందుకు పుమాతో కలిసి కృషి చేస్తాం'అని చెప్పుకొచ్చాడు.

# ఉత్కంఠ పోరులో విజయం..

## క్వార్టర్స్ చేరిన ఫ్రాన్స్!



యురో కప్ ఫుట్బాల్ టోర్నీలో ఫ్రాన్స్ క్వార్టర్స్ చేరింది. సోమవారం అర్ధరాత్రి ఉత్కంఠగా సాగిన మ్యాచ్లో ఫ్రాన్స్ 1-0తో బెల్జియంపై గెలుపొందింది. బెల్జియం డిఫెండర్ జాన్ వెర్టోంఘెన్ చేసిన ఘోర తప్పిదం ఫ్రాన్స్కు కలిసొచ్చింది. మరో 5 నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా జాన వెర్టోంఘెన్ సెల్ఫ్ గోల్ చేశాడు. ఫ్రాన్స్ ప్లేయర్ రాండల్ కోలో మువానిని తప్పించే ప్రయత్నంలో జాన్ వెర్టోంఘన్ బంతిని తమ గోల్ పోస్ట్లోకి పంపించాడు. దాంతో ఫ్రాన్స్ 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత బెల్జియం ప్రయత్నించినా లాభం లేకుండా పోయింది. ఆటను 3 నిమిషాలను పొడిగించినా ఫలితం మారలేదు. క్వార్టర్ ఫైనల్లో ఫ్రాన్స్.. పోర్చుగల్ వర్సెస్ స్లోవేనియా మధ్య జరిగే మ్యాచ్ విజేతతో తలపడనుంది.

క్వార్టర్స్లో ఇంగ్లండ్, స్పెయిన్

ఇంగ్లండ్, స్పెయిన్లు కూడా క్వార్టర్స్లోకి అడుగుపెట్టాయి. ఆఖరి నిమిషాల్లో గోల్స్ సాధించిన ఇంగ్లండ్ తృటిలో ఓటమి నుంచి గట్టెక్కింది. సోమవారం జరిగిన మ్యాచ్లో ఇంగ్లండ్ 2-1 తేడాతో స్లోవేకియాపై విజయం సాధించింది. బెల్లింగ్ హమ్(90+5వ నిమిషం), హ్యారీ కేన్(91వ నిమిషం) గోల్స్ సాధించి ఇంగ్లండ్కు విజయాన్ని అందించారు.

స్లోవేకియా తరఫున షురాంజ్(25వ నిమిషం) ఏకైక గోల్ నమోదు చేశాడు. నిర్ణీత సమయంలో ఇంగ్లండ్ 0-1తో వెనుకంజలో నిలిచింది. స్టాపేజ్ సమయంలో బెల్లింగ్హమ్ తలతో అద్భుతంగా గోల్ చేసి ఇంగ్లండ్ను రేసులో నిలబెట్టాడు.

గోల్స్ సమం కావడంతో ఫలితం తేల్చేందుకు అదనపు సమయాన్ని కేటాయించగా... స్టార్ ఆటగాడు హ్యారీ కేన్ గోల్ చేసి జట్టు విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

మరో ప్రిక్వార్టర్స్ మ్యాచ్లో స్పెయిన్ 4-1తో జార్జియాను ఓడించింది. రోడ్ర(39వ నిమిషయం), ఫాబియన్(51వ నిమిషం), విలియమ్స్(75వ నిమిషం), ఒల్మో(83వ నిమిషం) స్పెయిన్ తరఫున చెరో గోల్ నమోదు చేశారు.

# దమ్ముంటే ఇప్పుడు ఎగతాళి చేయండి..

### రోహిత్ ఫ్యాన్స్‌కు అంబటి రాయుడు సవాల్!



టీమిండియా స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యాపై మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసల జల్లు కురిపించాడు. టీమిండియా టీ20 ప్రపంచకప్ 2024 విజయంలో అతనిది కీలక పాత్రని కొనియాడాడు. టీ20 ప్రపంచకప్ 2024 ముందు ఎదురైన క్లిష్ట పరిస్థితులను హార్దిక్ పాండ్యా మానసిక స్థైర్యంతో అధిగమించాడని ప్రశంసించాడు.

టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్లో టీమిండియా 7 పరుగుల తేడాతో విజయం సాధించి 11 ఏళ్ల తర్వాత ఐసీసీ టైటిల్ను ముద్దాడింది. ఈ మ్యాచ్లో చివరి ఓవర్ వేసిన హార్దిక్ పాండ్యా డేంజరస్ డేవిడ్ మిల్లర్ను ఔట్ చేసి భారత విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

అంతకుముందు హెన్రీచ్ క్లాసెన్ను కూడా పెవిలియన్ చేర్చిన హార్దిక్ పాండ్యా భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్ 2024 సీజన్ సందర్భంగా హార్దిక్ పాండ్యా తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. రోహిత్ శర్మను తప్పించి ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలను హార్దిక్ పాండ్యాకు ఇవ్వడాన్ని ఆ జట్టు అభిమానులు సహించలేకపోయారు. ప్రతీ మ్యాచ్ సందర్భంగా అతన్ని ఎగతాళి చేశారు.

దాంతో ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమైంది. ఈ విమర్శలు, ట్రోల్స్కు ఏ మాత్రం బెదరని హార్దిక్ పాండ్యా మరింత కసిగా కష్టపడి అద్భుత ప్రదర్శన కనబర్చాడు. టీ20 ప్రపంచకప్లో అటు బంతితో ఇటు బ్యాట్తో సత్తా చాటాడు.ఈ క్రమంలోనే హార్దిక్ పాండ్యాను ఎగతాళి చేసిన వారికి అంబటి రాయుడు సవాల్ విసిరాడు. దమ్ముంటే ఇప్పుడు ఎగతాళి చేయాలని కోరాడు.

'ఇది హార్దిక్ పాండ్యా గొప్పతనం. అతని మానసిక స్థైర్యానికి నిదర్శనం. అందుకే అతన్ని ఎగతాళి చేసిన వారిని ఇప్పుడు చేయాలని సవాల్ విసురుతున్నాను. హార్దిక్ పాండ్యా ఓ అద్భుతమైన ఆటగాడు. అతనితో కలిసి నేను ఆడాను. అతను గొప్ప వ్యక్తి. అందుకే ఈ కష్టాలు, ట్రోలింగ్ను తట్టుకొని నిలబడ్డాడు. కొద్ది నెలల క్రితం అతను ఎంతటి మానసిక క్షోభ అనుభవించాడో మనందరికి తెలుసు. అతని కమ్ బ్యాక్ మాత్రం అసాధారణం. ఇప్పుడు అతను వరల్డ్ ఛాంపియన్.

అతను సుదీర్ఘ కాలంగా టీమిండియాకు మ్యాచ్ విన్నర్. మరోసారి తన సత్తా చూపించాడు. క్లాసెన్ వంటి కీలక వికెట్ తీసి మ్యాచ్ను టీమిండియావైపు మలుపు తిప్పాడు. చివరి ఓవర్లోనూ అద్భుతంగా బౌలింగ్ చేసి ప్రపంచకప్ను అందించాడు.'అని అంబటి రాయుడు చెప్పుకొచ్చాడు.

# ఇండస్ట్రీకి రేవంత్ కండీషన్స్



● సినిమా పరిశ్రమకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా కీలక సూచనలు

- సైబర్ క్రైమ్ - డ్రగ్స్ పై సినిమాల్లో అవగాహన కల్పించాలి
- వందల కోట్ల బడ్జెట్ సినిమా అయినా సైబర్ క్రైమ్
- డ్రగ్స్ పై సినిమాకు ముందు డిస్ క్లెయిమర్స్ ప్రదర్శించాలి

ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి డ్రగ్స్ మీద పోరాటం చేస్తూ వస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సినిమా పరిశ్రమకు తాజాగా కీలక సూచనలు చేశారు. తాజాగా రాష్ట్రంలో జరిగిన పోలీస్ శాఖ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో నూతన వాహన శ్రేణి ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన సభలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. సినిమా పరిశ్రమకు సీఎం రేవంత్ రెడ్డి కొన్ని కండిషన్స్ పెడుతున్నట్లు ప్రకటించారు. సైబర్ క్రైమ్, డ్రగ్స్ పై సినిమాల్లో అవగాహన కల్పించాలన్న ఆయన వందల కోట్ల బడ్జెట్ సినిమా అయినా సైబర్ క్రైమ్ , డ్రగ్స్ పై సినిమాకు ముందు డిస్ క్లెయిమర్స్ ప్రదర్శించాలని ఆయన పేర్కొన్నారు. సినిమా టికెట్లు పెంచాలని ప్రభుత్వం దగ్గరకు వస్తున్నారు, కానీ వీటి పై అవగాహన కల్పించడం లేదు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు..
అంతేకాదు ఇకమీదట ఎవరైతే టికెట్ రేట్లు పెంచాలని కోరుతూ ప్రభుత్వం వద్దకు వస్తారో వారి నుంచి ఆ సినిమాలో నటించిన స్టార్ల చేత డ్రగ్స్ అవగాహన వీడియో చేయించి రిలీజ్ చేయించాలని అప్పుడే రేటు పెంచుకునే అవకాశం కల్పించేలా ఒక ప్రీ కండిషన్ పెడుతున్నట్టు ఆయన ప్రకటించారు. డ్రగ్స్, సైబర్ నేరాలు పై సినిమాకు ముందు కానీ సినిమా తరువాత అయిన 3 నిమిషాలు వీడియోతో అవగాహన కల్పించాలని రేవంత్ రెడ్డి పేర్కొ న్నారు. అలా కల్పించకపోతే వారి సినిమాలకు టికెట్లు పెంచే ప్రసక్తి లేదన్న రేవంత్ రెడ్డి అలాంటి నిర్మాతలకు , డైరెక్టర్‌లకు, తారాగణంకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు ఉండవన్నారు. ఇక ప్రభుత్వం తీసు కుని ఈ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాల విషయంలో సినిమా థియేటర్లు యాజమాన్యాలు కూడా సహకరించాలి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. డ్రగ్స్, సైబర్ నేరాలు పై థియేటర్లులో ప్రసారం చేయక పోతే మీ థియేటర్ల అనుమతి విషయంలో కూడా పునరాలోచించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## వరుణ్ సందేశ్ "విరాజి" టైటిల్ అనౌన్స్‌మెంట్



ఇటీవల "నింద" మూవీతో మంచి సక్సెస్ అందుకున్న హీరో వరుణ్ సందేశ్ తన కొత్త సినిమా "విరాజి" తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రాన్ని మహా మూవీస్ తో కలిసి ఎమ్ 3 మీడియా బ్యానర్ పై మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మిస్తున్నారు. విరాజి చిత్రంతో ఆద్యంత్ హర్ష దర్శకుడిగా పరిచయమవుతున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 2న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు సిద్ధమవుతోంది. విరాజి సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ - విరాజి కథ చెప్పేందుకు హర్ష నా దగ్గరకు వచ్చాడు. ఫస్టాఫ్ వింటున్నప్పుడు పది నిమిషాల తర్వాత కథ ఇలా ఉంటుందేమో అని రెండు మూడు చోట్ల గెస్ చేశాను. సెకండాఫ్ కు వచ్చేసరికి గూస్ బంప్స్ వచ్చాయి. కథ చాలా బాగుందని హర్ష కు చెప్పాను. ఈ సినిమా తప్పకుండా చేయాలని ఫిక్స్ అయ్యా. మా డైరెక్టర్ హర్ష కు ఇది మొదటి సినిమా కానీ ఆయన చేయబోయే చాలా సినిమాలకు ఇది మొదటి సినిమా. హర్షకు లాంగ్ కెరీర్ ఉంటుంది. ఈ నెల 10వ తేదీన విరాజి ఫస్ట్ లుక్ రిలీజ్ చేస్తాం. మీరు చూడగానే సర్ ప్రైజ్ అవుతారు. ఈ క్యారెక్టర్ కోసం రెడీ అయ్యేందుకు గంట సమయం పట్టేది. నేను విరాజి మూవీ రిలీజ్ కోసం ఎగ్జైటెడ్‌గా వెయిట్ చేస్తున్నాను. మా ప్రొడ్యూసర్ మహేంద్ర నాకు బ్రదర్ లాంటి వారు. ఈ మూవీని ప్రేక్షకుల దగ్గరకు బాగా రీచ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. విరాజి సినిమాకు పనిచేసిన వారంతా ప్యాషన్‌తో వర్క్ చేశారు. మా సినిమాకు మీరంతా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా అన్నారు.

## హర్రర్ సస్పెన్స్ థ్రిల్లర్ నిన్ను వదలను

లియుబా పామ్, కుష్బూ జైన్ ముఖ్య పాత్రల్లో యు వీ టి హాలీవుడ్ స్టూడియో (యూఎస్ఏ) మరియు శ్రేయ ప్రొడక్షన్స్ బ్యానర్ సంయుక్తంగా అశోక్ కుల్లర్ నిర్మాతగా దేవేంద్ర నెగి సహ నిర్మాతగా షిరాజ్ మెహది దర్శకత్వంలో వస్తున్న సినిమా నిన్ను వదలను. గంగాధర్, వైజాగ్ షరీఫ్, వైజాగ్ రవితేజ, అజయ్, అనంత్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తు న్నారు. గోవా హైదరా బాద్ ప్రాంతాల్లో జరిగే ఈ సినిమా హర్రర్ మరియు సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఉండబో తుంది. లియుబా పామ్ రష్యాలో పుట్టి పెరిగారు. ఆమె ఒక సింగర్ మరియు ప్రొడ్యూసర్ కూడా. రష్యాలో సేవ్ ద చిల్డ్రన్ అని ఒక డాక్యుమెంటరీ ఫిలింకి నిర్మాతగా మరియు లవ్ ఓవర్ ఈవిల్ అనే టీవీ సిరీస్‌కి రైటర్ మరియు నిర్మాతగా వ్యవహారించారు. ఇప్పుడు స్ట్రైట్ తెలు గులో నిన్ను వదలను అనే హర్రర్ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాతో మన ముందుకు వస్తున్నారు.



## 'భారతీయుడు 2' లిరికల్ సాంగ్



*"పాలపుంతల్లో వాలి- జంట మేఘాల్లో తేలి*
*భూమితో పని లేకుండా- గడిపేద్దామా!*
*వెన్నెల మాటలు కొన్ని- చుక్కల ముద్దులు కొన్ని*
*దేవుడి నవ్వులు కొన్ని కలిపేద్దామా!.."*

అంటూ చిన్నది కొంటెగా పాడితే మగవాడు మామూ లుగా ఉండ గలడా! అసలు తన అంద చందాల గురించి ఇంత అం దంగా వన్నెంచి చిన్నది ఎవరు.. ఎవరితో ఆడి పాడుతుందనే విష యాలు తెలియాలంటే 'ఇండి యన్ 2' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబి నేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభా స్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జూలై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. ఈ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి, సీడెడ్ హక్కు లను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకు న్నాయి. చిత్ర యూనిట్ ప్రమోషనల్ ప్లానింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుం టోంది. ఇప్పటికే విడు దలైన పాటలు, ఇండి యన్2 ఇంట్రో గ్లింప్స్, ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు నెక్స్ట్ రేంజ్‌కు చేరుకున్నాయి. 28 ఏళ్ల ముందు భారతీయుడు చిత్రంతో బాక్సాఫీస్ సెన్సేషన్ క్రియేట్ చేసిన కమల్ హాసన్, శంకర్ కాంబోలో వస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ఈ సినిమాను ఎప్పుడె ప్పుడు చూద్దామా అని అందరిలోనూ ఆసక్తి పెరిగిపోతుంది. ఈ తరుణంలో మేకర్స్ సోమవారం ఈ సినిమా నుంచి 'క్యాలెండర్' సాంగ్‌ను విడుదల చేశారు.

## 'డార్లింగ్' రాహి రే సాంగ్ లాంచ్



ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. విడుదలకు ముందే సినిమా స్ట్రాంగ్ బజ్‌ని క్రియేట్ చేసింది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రోమోలతో పాజిటివ్ ఇంప్రెషన్ కలిగించింది. ఫ్రస్ట్రేటెడ్ యాంథమ్‌గా ప్రమోట్ చేసిన ఫస్ట్ సింగిల్ సూపర్ హిట్ అయింది. ఈ రోజు, మేకర్స్ సెకండ్ సింగిల్-రాహి రే సాంగ్ ని లాంచ్ చేశారు. ఫస్ట్ సింగిల్ ఫ్రస్ట్రేటెడ్ యాంథమ్ ఐతే, రాహి రే ఎంజాయ్ బుల్ మెలోడీ. ఇది సోలో అడ్వెంచర్‌కి సౌండ్‌ట్రాక్. సాంగ్ నభా నటేష్‌ను సోలో ట్రిప్‌లో ప్రజెంట్ చేస్తోంది. ఆమె ఇండియాలోని వివిధ ప్రదేశాలను ఎక్స్ ప్లోర్ చేస్తూ, బెస్ట్ మెమోరీస్ ని ఎక్స్ పీరియన్స్ చేస్తుంది. ఈ జర్నీని సినిమాటోగ్రాఫర్ నరేష్ రామదురై అందంగా చిత్రీకరించారు. వివేక్ సాగర్ కంపోజ్ చేసిన ఈ పాటలో నభా నటేష్ సూపర్ కూల్‌గా కనిపించింది. కాసర్ల శ్యామ్ లిరిక్స్ క్యాచిగా వున్నాయి. కపిల్ కపిలన్ అద్భుతంగా పాటని ఆలపించారు. ఫస్ట్ సాంగ్ లానే రాహీ రే కూడా ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది.

## జూలై 5న 'కుబేర'



నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిల్మ్ మేకర్ శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ సోషల్ డ్రామా 'కుబేర' మోస్ట్ ఎవెయిటింగ్ పాన్-ఇండియన్ చిత్రాలలో ఒకటి. ఈ చిత్రం నుంచి రష్మిక మందన్న అఫీషియల్ ఫస్ట్‌లుక్ గ్లింప్స్ ఇంటర్నెట్‌లో సంచలనం క్రియేట్ చేస్తూ మాగ్నం ఓపస్ కోసం ఎక్సయిట్మెంట్ ని మరింతగా పెంచింది. అఫీషియల్ లుక్ ని 5 జూలై 2024న లాంచ్ చేస్తుండగా, మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో రష్మిక క్యారెక్టర్ పింక్ కలర్ సూట్ ధరించి, ఆమె వెనుక సూట్‌కేస్‌ని లాగుతున్నట్లు ప్రెజెంట్ చేసింది. కొత్త పోస్టర్‌ని విడుదల చేయడంతో పూర్తి లుక్‌ని చూడాలనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఇప్పటికే కుబేర నుంచి విడుదలైన సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున అక్కినేని ఫస్ట్ లుక్‌లు దేశవ్యాప్తంగా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనలు అందుకున్నాయి.

## 'జనక అయితే గనక' .. ఫస్ట్ లుక్

తెలుగు సినీ ప్రేక్షకులకు వైవిధ్యమైన సినిమాలను అందిస్తూ న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తున్న నిర్మాణ సంస్థ దిల్ రాజు ప్రొడక్షన్స్. ఈ బ్యానర్‌పై వచ్చిన బలగం ఎంత సెన్సేషనల్ సక్సెస్‌ను సొంతం చేసుకుందో అందరికీ తెలిసిందే. లవ్ మీ వంటి డిఫరెంట్ లవ్ స్టోరీ తర్వాత ఈ బ్యానర్‌పై వస్తోన్న చిత్రం 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత ఈ సినిమాను




నిర్మిస్తున్నారు. వెర్సటైల్ యాక్టర్ సుహాస్ హీరోగా నటిస్తోన్న ఫ్యామిలీ ఎంటర్‌టైనింగ్ కోర్టు డ్రామా ఫస్ట్ లుక్‌ను మేకర్స్ మంగళవారం విడుదల చేశారు. ఫస్ట్ లుక్‌ను గమనిస్తే.. సినిమా టైటిల్ ఉన్న పలకను పట్టుకున్న హీరో సుహాస్ దాన్ని ఓరగా ఓ కంటితో చూస్తున్నారు. ఇంకా పోస్టర్‌లో న్యాయదేవత బొమ్మ, చిన్నపిల్లలకు సంబంధించిన స్కూల్ బ్యాగ్, స్కూల్ బస్, టెడ్డీ బేర్ బొమ్మలను గమనించవచ్చు. హీరోగా వరుస విజయాలను అందుకుంటున్న సుహాస్ మరోసారి 'జనక అయితే గనక' వంటి డిఫరెంట్ మూవీతో అలరించటానికి సిద్ధమవుతున్నారు. సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు.

## హంపిలో రెగ్యులర్ షూటింగ్ 'ది ఇండియా హౌస్'



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ థియేటర్లలో నేచురల్ హైస్ ఇచ్చే పాత్ బ్రేకింగ్ చిత్రాలను నిర్మించడానికి ఫిల్మ్ ప్రొడక్షన్ లోకి అడుగుపెడుతున్నారు. 'వి మెగా పిక్చర్స్' బ్యానర్ పై రూపొందనున్న సినిమాలకు యూవీ క్రియేషన్స్ విక్రమ్ రెడ్డి ప్రొడక్షన్ పార్ట్నర్. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ ది కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2 వంటి సెన్సేషనల్ చిత్రాలను రూపొందించ డంలో పేరుగాంచిన నిర్మాణ సంస్థ, మరో సంచలనాత్మక చిత్రం ది ఢిల్లీ ఫైల్స్ నిర్మాణ భాగస్వామిగా వుంది. గతంలో కార్తికేయ 2 కోసం విజనరీ ప్రొడ్యూసర్‌గా ప్రశంసలు అందుకున్న అభిషేక్ అగర్వాల్‌తో కలిసి పని చేసిన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్, గ్లోబల్ ఫోర్స్‌గా పేరు పొంది, దేశం గర్వించేలా చేసిన రామ్ చరణ్‌తో చేతులు కలిపారు. రామ్ వంశీకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా టైటిల్ 'ది ఇండియా హౌస్'. సాయి మంజ్రేకర్ హీరోయన్ గా నటిస్తుండగా, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. తమ ప్రతిష్టాత్మక చిత్రం 'ది ఇండియా హౌస్' ప్రారంభమైనట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. 1905 బ్యాక్ డ్రాప్‌లో లవ్, రెవెల్యూషన్ థీంని ఎక్స్ ప్లోర్ చేసే ఈ పీరియడ్ డ్రామా కోర్ టీం సమ క్షంలో హంపి (కిష్కింద)లోని విరూపాక్ష దేవాలయంలో గ్రాండ్‌గా పూజా కార్యక్రమం జరిగింది.

## ఎంటర్‌టైనింగ్ 'తిరగబడరాసామీ'

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హెల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ.. ఈ సినిమాకి అందరం ప్రాణం పెట్టి చేశాం. మా అందరికి కంటే ఎక్కువ కష్టపడింది డీవోపీ జవహర్ రెడ్డి గారు. ఆయన లేకపోతే సినిమా ఇంత అద్భుతంగా వచ్చేది కాదు. ఈ సినిమాలో నన్ను పార్ట్ చేసిన నిర్మాత శివ గారికి



థాంక్ యూ. జెబి గారు గ్రేట్ మ్యూజిక్ ఇచ్చారు. మాల్వి వన్ అఫ్ ది బెస్ట్ యాక్టర్. ఈ సినిమాకి పని చేసిన అందరికీ పేరుపేరున థాంక్ యూ. డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి గారితో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్. ఆయన నాపై ఒక్కసారి కూడా కొప్పడలేదు. (నవ్వుతూ). ఇంత యాక్షన్ పార్ట్ చేయడం నాకు కొత్త. డైరెక్టర్ గారి ఎంకరేజ్మెంట్ తో ఈజీగా చేశాను. ఇందులో ఎమోషన్ , ఎంటర్ టైన్మెంట్ అద్భుతంగా వుంటుంది. ఆడియన్స్ కి ఖచ్చితంగా నచ్చుతుంది. 'తిరగబడరసామీ' త్వరలోనే థియేటర్స్ లో వస్తుంది. దయచేసి అందరూ థియేటర్స్ లో చూడండి. పైరసీని ఎంకరేజ్ చేయొద్దు' అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044